20-04-2024
శనివారం
మహబూబ్‌నగర్

సంపుటి 07, సంచిక: 139
పేజీలు: 12
వెల రూ. 5.00

Published from:
Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



లోక్‌సభ తొలిదశలో 62.37% పోలింగ్

బెంగాల్‌లో అత్యధికంగా 77 శాతం పోలింగ్

బీహార్‌లో కనిష్టంగా 46 శాతం

తూర్పు నాగాలాండ్‌లో పోలింగ్ బహిష్కరణ

స్వల్ప హింసాత్మక ఘటనలతో ప్రక్రియ ప్రశాంతం

న్యూఢిల్లీ : ప్రతిష్టాత్మకమైన 18వ లోక్‌సభ ఎన్నికల మొదటి దశ పోలింగ్ స్వల్ప హింసాత్మక ఘటనలు మినహా దాదాపు ప్రశాంతంగా పూర్తయింది. మొదటిదశలో 21 రాష్ట్రాలతోపాటు జమ్ముకశ్మీర్ (ఒకస్థానం), లక్ష్వదీప్, అండమాన్ నికోబార్ కేంద్ర పాలిత ప్రాంతాలలోని 102 లోక్‌సభ నియోజకవర్గాలలో శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయం నాటికి సుమారుగా 62.37 శాతం పోలింగ్ జరిగినట్లు భారత ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. మొదటి విడత పోలింగ్‌లో అర్హులైన ఓటర్లు 16.63 కోట్ల మంది ఉండగా, మొదటిసారి ఓటేసేవారు 35.67 శాతం మంది ఉన్నారు. కాగా ఈ తొలి దశలో 20–29 మధ్య వయస్కులైన ఓటర్లు 3.51 కోట్ల మంది ఉన్నారు. తొలి విడత పోలింగ్ కోసం ఎన్నికల సంఘం 1.87 లక్షల పోలింగ్ కేంద్రాలను, 18 లక్షలమంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసింది. అరుణాచల్ ప్రదేశ్ (60 సీట్లు), సిక్కిం (32సీటట్లు) అసెంబ్లీల కు కూడా వీటితోపాటే ఏక కాలంలో ఎన్నికలు జరిగాయి. సాయంత్రం ఐదు గంటల నాటికి పశ్చిమ బెంగాల్‌లో మూడు లోక్‌సభ స్థానాలకు అత్యధికంగా 77.57 శాతం పోలింగ్ జరిగింది. బీహార్‌లోని నాలుగు లోక్‌సభ నియోజకవర్గాలలో 75 లక్షల మంది ఓటర్లకుగాను అత్యంత కనిష్టంగా 46.32 శాతం పోలింగ్ జరిగింది. కాగా దక్షిణాదిన తమిళనాడులోని మొత్తం 39 నియోజకవర్గాలకు ఒకే విడతలో జరిగిన ప్రక్రియలో 63.20 శాతం పైగా పోలింగ్ జరిగింది. తాంబ్రమ్ సమీపలోని పోలింగ్ కేంద్రాలలో సాంకేతిక సమస్యల కారణంగా పోలింగ్ ఆలస్యంగా మొదలైంది. ముఖ్యమంత్రి స్టాలిన్, పలువురు మంత్రివర్గ సభ్యులతో పాటు ప్రముఖ నటుడు రజనీకాంత్ తదితర ప్రముఖులు మధ్యాహ్నం లోపే తమ తమ నియోజకవర్గాలలో ఓటు హక్కు ఉపయోగించుకున్నారు. తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్, అసోం వంటిచోట్ల ఇవిఎంలలో సమస్యలు తలెత్తాయి. వాటిని సరిదిద్దారు. కొత్తగా ఓటుహక్కు పొందిన యువతీ యువకులు పలుచోట్ల బారులు తీరారు. పుదుచ్చేరిలో 72.8 శాతం (ఒక స్థానం) పోలింగ్ నమోదైంది. సంఘర్షణాత్మక రాష్ట్రంగా మారిన మణిపూర్ లోని రెండు నియోజకవర్గాలలో ఆసక్తికరంగా 67.46 శాతం పోలింగ్ జరిగింది. ఇంఫాల్ తూర్పు ప్రాంతం ఖురై నియోజకవర్గంలో హింస చెలరేగి వివిప్యాట్ యంత్రాలు ధ్వంసమయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ప్రభావం గల బస్తర్ లోక్‌సభ నియోజకవర్గంలో 63.41 శాతం పోలింగ్ నమోదైంది. ఈ ప్రాంతంలో ప్రమాదవశాత్తు ఒక గ్రెనేడ్ పేలడంతో సిఆర్‌పిఎఫ్ జవాను ఒకరు మరణించారు. ఉత్తర ప్రదేశ్ లో 57.54 శాతం (8 స్థానాలు), మధ్యప్రదేశ్ లో 63.50 శాతం

తరువాయి 8లో

నేను హై టెన్షన్ వైర్‌ను నన్ను ముట్టుకోవద్దు

షెడ్డు నుంచి కారు బయటకు రాదు : కారు తూకానికి అమ్మక తప్పదు

పాలమూరులో ఏ ముఖం పెట్టుకుని బిఆర్ఎస్ ఓట్లు అడుగుతుంది?

కెసిఆర్‌పై సిఎం రేవంత్‌రెడ్డి ఫైర్

మోదీ తెలంగాణను అవమానించారని విమర్శ

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్/మహబూబాబాద్ ప్రతినిధులు

''నేను చిటికేస్తే 20 మంది కాంగ్రెస్ ఎంఎల్ఏలు టచ్‌లో ఉన్నారని కెసిఆర్ కారు కూతలు కూస్తున్నారు. మా ఎంఎల్ఏను టచ్ చేస్తే మాడి మసైపోతారు. ఇక్కడ కాపలా ఉన్నది నేను. నేను హై టెన్షన్ వైర్ లాంటివాడిని... నన్ను ముట్టుకోవద్దు. మా ఒక్క ఎంఎల్ఏను ముట్టుకున్నా మాడిమసైపోతావు'' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థి డాక్టర్ సిహెచ్. వంశీచంద్‌రెడ్డి నామినేషన్ సందర్భంగా శుక్రవారం జరిగిన భారీ ర్యాలీ అనంతరం క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. అదే విధంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ జనజాతర సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పాలమూరు సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఎంపిగా ఉన్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి పాలమూరు ప్రాజెక్టుల గురించి, పాలమూరు సమస్యలపై

తరువాయి 8లో

నేత కార్మికులకు రూ.50 కోట్లు

బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం

ప్రజాపక్షం / హైదరాబాద్

నేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత తొందరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి శుక్రవారం సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు,

తరువాయి 2లో

రూ. 7వేల కోట్లు ఏమయ్యాయ్?

కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చే నాటికే బ్యాంక్‌లో రూ. 3,960 కోట్ల లోటు

బిజెపి ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్రానికి ఇచ్చింది రూ. 3,70,235 కోట్లు మాత్రమే

''మీడియాతో ముఖాముఖి''లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్ఎస్ అధికారం నుండి దిగిపోయేముందు రాష్ట్ర ఖజానాలో రూ. 7 వేల కోట్లు పెట్టామని చెబుతున్నారని, వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చే నాటికే బ్యాంక్‌లో రూ. 3,960 కోట్ల లోటు(మైనస్) ఉన్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రానికి కేవలం రూ. 3,70,235 కోట్లు మాత్రమే ఇచ్చిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వానికి చెల్లిస్తున్న పన్నుల నుండి రాష్ట్రానికి హక్కుగా తిరిగి రావాల్సిన నిధులను మాత్రమే కేంద్రం పంపిందని, కానీ కేంద్రం నుండి రూ. 10 లక్షల కోట్లు వచ్చాయని ఒక కేంద్ర మంత్రి చెప్పడం అక్షరాల అబద్ధమని కిషన్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కేంద్ర ఇచ్చిన రూ.10 లక్షల కోట్లు, మాజీ సిఎం చెబుతున్న రూ.7వేల కోట్లు ఏమయ్యాయని, ఆ నిధులు ఎవరి జేబులోకి పోయాయే వారే చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వాస్తవ లెక్కలు, పరిస్థితులపై ఎప్పుడైనా, ఎక్కడైనా మాట్లాడేందుకు తాను సిద్ధమని భట్టి సవాల్ విసిరారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తప్పుడు ప్రచారం చేస్తూ, ప్రజలను భయందోళనకు గురిచేసే వారిపైన పోలీసు కేసులు నమోదు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టియుడబ్ల్యుజె) ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోని సురవరం ప్రతాప్ రెడ్డి హాల్‌లో మల్లు భట్టి విక్రమార్కతో ''విద్యుత్, తాగునీరు, ఆర్థికం'' అనే అంశంపై శుక్రవారం ''మీడియాతో ముఖాముఖి'' నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు అడిగిన పలు ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమాచార కమిషన్ మాజీ కమిషనర్ దిలీప్‌రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించగా, టియుడబ్ల్యుజె అధ్యక్షుడు కె.విరాహత్‌అలీ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం

తరువాయి 2లో

తలకిందులు తపస్సు చేసినా..

ప్రభుత్వానికి ఢోకా లేదు

ఎవరెన్ని కుట్రలు చేసినా, తలకిందులు తపస్సు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఐదేళ్ల వరకు ఎటువంటి ఢోకా లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఐదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందన్నారు. ప్రజల లక్ష్యాలు నెరవేర్చేలా పాలనను అందిస్తామని, రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం మోపకుండా రాష్ట్ర ఆదాయం పెంచుతామని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తామని, దీనికి సంబంధించి విధానపరమైన నిర్ణయాన్ని తీసుకుంటామని రైతులకు భట్టి భరోసానిచ్చారు.

బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో

రిజర్వేషన్లు కల్పించాలి

చట్ట సభలల్లో 50 శాతం కోటా ఇవ్వాలి

సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా

ప్రజాపక్షం/హైదరాబాద్

చట్ట సభల్లో బిసిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా డిమాండ్ చేశారు. బిసి ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలని తెలిపారు. '86 బిసి కుల సంఘాలు, మరో 22 బిసి సంఘాలు,18 బిసి ఉద్యోగ సంఘాలు' సంయుక్తంగా హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక సెంటిమెంట్లతో ఇంకా ప్రజలను తప్పుదారి పట్టించి, మభ్య పెడుతామనే ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. దేశంలో 56 శాతం జనాభా కలిగిన బిసిలకు ఇంతవరకు చట్టసభలల్లో రిజర్వేషన్లు కల్పించకుండా అణచిపెట్టారని విమర్శించారు. ప్రపంచంలో అణచివేత, వివక్షతకు గురైన అన్ని వర్గాలకూ అన్ని రంగాలలో తగిన వాటా ఇవ్వాలన్నారు. పీడిత కులాలను ఇంకా అణచివేయడానికి చూస్తున్నారే తప్ప వారి అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. జాతీయ బిసి సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పిస్తామని, బిసి బిల్లు పెడతామని, బిసిలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన జారీ చేయాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేకతను మార్చు కోవాలని హితువు పలికారు. బిసిలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తా మని ప్రకటించాలని, బిసిలకు జాతీయ స్థాయి లో ఫీజు

తరువాయి 2లో

రాత్రికి రాత్రే ఇరాన్‌పై

ఇజ్రాయిల్ దాడి

నష్ట సమాచారం తొక్కిపట్టిన ఇరాన్ మీడియా?

వాషింగ్టన్ : ఇజ్రాయిల్ అనుకున్నట్టుగానే రాత్రికి రాత్రే ఇరాన్‌లోని అతి పెద్ద వైమానిక స్థావరంపై దాడికి పాల్పడింది. గురువారం రాత్రి పొద్దుపోయాక శుక్రవారం తెల్లవారకముందే 'ఇస్‌ఫహాన్' ప్రాంతంలో ఉన్న అతిపెద్ద ఇరాన్ వైమానిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు చేసిందని అమెరికా అధికారులు ధృవీకరించారు. ఐతే ఇరాన్‌కు ఈ ఇస్‌ఫహాన్ ప్రాంతం సైనికంగా, రక్షణ వ్యూహ

తరువాయి 2లో

నామినేషన్ల సందడి

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో నామినేషన్ దాఖలు ప్రక్రియ ఊపందుకుంది. వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. భారీ ర్యాలీలతో హోరెత్తించారు. కరీంనగర్ లోక్‌సభ బిజెపి అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున కుటుంబ సభ్యులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం బిజెపి అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సిపిఐ(ఎం) అభ్యర్థిగా ఎండీ జహంగీర్, బిజెపి అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీచంద్ రెడ్డి నామినేషన్ పత్రాలు

తరువాయి 2లో

కేరళలో ఎల్‌డిఎఫ్-యుడిఎఫ్ మధ్య

హోరాహోరీ

కొచ్చి : కేరళలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నెల 26న ఆ రాష్ట్రంలోని అన్ని స్థానాలకు ఓటింగ్ జరగనుంది. ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్), కాంగ్రెస్ నేతృత్వంలోని ఐక్య ప్రజాతంత్ర సంఘటన (యుడిఎఫ్)ల మధ్య పోటీ హోరాహోరిగా సాగుతుండడంతో , ఈ రాష్ట్ర ఎన్నికపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పశ్చిమ బెంగాల్ ,త్రిపురలో సైతం కూటమిగా పోటీ చేస్తున్న ఈ పార్టీలు, కేరళ రాష్ట్రంలో మాత్రం కత్తులు దూసుకుంటున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో శబరిమల సెంటిమెంట్ గాలిని అధిగమించి, ప్రధానిగా రాహుల్ వంటి నినాదాలతో పోటీ చేసిన యుడిఎఫ్ మంచి ఫలితాలను సాధించింది. అయినప్పటికీ 2021లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో యుడిఎఫ్ పరాజయం పాలైంది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు సిట్టింగ్ ఎంఎల్ఏలందరికీ యుడిఎఫ్ టిక్కెట్‌లు ఇచ్చింది. యుడిఎఫ్ నుండి కొట్టాయం స్థానం నుండి గెలిచిన కేరళ కాంగ్రెస్ (మణి) ఆ కూటమి నుండి వైదొలిగి 2020 లో ఎల్‌డిఎఫ్‌లో చేరింది. దీంతో రాష్ట్రంలోని మొత్తం 20 స్థానాలలో యుడిఎఫ్‌కు ప్రస్తుతం 18 సీట్లు ఉన్నాయి. ఇండియా కూటమిలో తమ భాగస్వాములుగా ఉన్న యుడిఎఫ్ పక్షాలను ఎల్‌డిఎఫ్ ఎంత మాత్రం ఆషామాషీగా తీసుకోవడం లేదు. అన్ని స్థానాలలో గట్టి వాళ్ళనే బరిలోకి దింపింది. స్వయంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వాయనాడ్‌లో సైతం బలమైన అభ్యర్థిగా మహిళా సమాఖ్య జాతీయ నాయకురాలు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అన్నీ రాజాను పోటీలో నిలిపింది. కాంగ్రెస్ మృధు హిందూత్వ (సాఫ్ట్ హిందూత్వ)ను అవలంభిస్తోందని వామపక్షాలు విమర్శల బాణాలను సంధిస్తున్నాయి. మునుపెన్నడూ లేని రీతిలో వరుసగా రెండవ సారి రాష్ట్రంలో అధికారంలో వచ్చిన ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉంటే, దాని ద్వారా లబ్ది పొందేందుకు మాత్రమే యుడిఎఫ్ ఎక్కువగా దృష్టి సారించింది. అలాగే అవినీతి ఆరోపణలు చేస్తోంది. వీటిని వామపక్షం బలంగా తిప్పికొడుతోంది. కేంద్ర ఏజెన్సీలైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయ పన్ను విభాగాలు రాజకీయ ప్రేరిత ఆరోపణల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నాయని, కేరళలో ఖాతా తెరిచేందుకు

తరువాయి 2లో

ట్రంప్‌పై చరిత్రాత్మక విచారణకు రంగం సిద్ధం

వాషింగ్టన్ : అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అక్రమాలను,తప్పుడు చర్యలను సమర్థించుకోవటం కోసం ధనాన్ని ఎరగా, లంచాలుగా వెదజల్లిన (హష్ మనీ) కేసులో విచారణకు దాదాపు రంగం సిద్ధమైంది. గడచిన 3 రోజులుగా జరిగిన సన్నాహాల్లో 12మంది జ్యూరీ సభ్యుల ఎంపిక పూర్తయింది. ఈ విధంగా దేశంలో క్రిమినల్ చర్యలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కుని విచారణ ఎదుర్కొంటున్న మొట్టమొదటి దేశ నాయకుడు మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాత్రమే. ఆయనపై అనేక రకాల ఆరోపణలు ఉన్నాయి. అయితే ''నాపై విచారణ చేయటం అంటే అది అమెరికాపై దాడి చేయటమే'' అని ట్రంప్ నోరు పారేసుకుంటున్నారు. అవినీతి, అక్రమాలకు ఎవరు పాల్పడినా చట్టం ముందు అందరూ సమానులే అనే నీతిని ట్రంప్ విస్మరించి అమెరికా సారథ్యం మొత్తాన్ని తన నేరాలకు అడ్డుతెరగా పెట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

ఇజ్రాయెల్ వ్యతిరేక ప్రదర్శన చేశారని

28 మంది గూగుల్ ఉద్యోగులకు ఉద్వాసన

న్యూయార్క్ : ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేసిన 28 మంది గూగుల్ ఉద్యోగులను ఆ సంస్థ యాజమాన్యం ఉద్యోగాల నుండి తొలగించింది. న్యూయార్క్, సున్నివేల్, కాలిఫోర్నియా తదితర ప్రాంతాలలో గూగుల్ ఉద్యోగులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా శుక్రవారంనాడు నిరసన ప్రదర్శనలు చేశారు. సున్నివేల్, కాలిఫోర్నియాలలో పోలీసులు గూగుల్ ఉద్యోగులను అరెస్టు చేశారు. కాగా గూగుల్‌కు, అమెజాన్‌కు ఇజ్రాయెల్ నుండి 1.2 బిలియన్ డాలర్లు విలువైన నింబస్ ప్రాజెక్టు పనులు దక్కాయి. ఈ ప్రాజెక్టును వదులుకోవాలని, గాజా ప్రజలకు న్యాయం జరగాలని కోరుతూ గూగుల్ ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు జరిపారు. ఒకవైపు కంపెనీ ఇజ్రాయెల్ వర్కులు చేస్తుంటే నిరసన ప్రదర్శనలు చేయడాన్ని గూగుల్ యాజమాన్యం తీవ్రంగా తప్పుపట్టింది. పనివేళల్లో పనులు చేయకుండా రోడ్లమీదకు వెళ్ళి నిరసన ప్రదర్శనలు చేయడంవల్ల సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లిందనని ఆగ్రహించి 28 మంది ఉద్యోగులను ఉద్యోగాల నుండి యాజమాన్యం తొలగించింది ఈ విధమైన నిరసనలు ఏ మాత్రం సమ్మతింపరానివని స్పష్టం చేసింది.

క్యూబా సోషలిస్టు విప్లవ 63వ వార్షికోత్సవ వేడుకలు

హవానా : క్యూబాలో సోషలిస్టు విప్లవ 63వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. క్యూబా దేశవ్యాప్తంగా ఘనంగా ఈ వేడుకలు నిర్వహించింది. 1961 ఏప్రిల్ 16వ తేదీన ఆనాడు జరిగిన ఈ తొలి కార్యక్రమంలో క్యూబా విప్లవయోధుడు ఫైడల్ కాస్ట్రో పాల్గొన్నారు. ప్రస్తుత క్యూబా అధ్యక్షుడు మిగ్యేల్ దయాజ్ కానెల్ నాయకత్వంలో గడచిన మంగళవారంనాడు ఈ 63వ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. 63 ఏళ్ళ క్రితం ఇదే రోజు ఫైడల్ కాస్ట్రో 23–12 వీధులు కలిసే కూడలిలో కమాండర్ ఇన్ చీఫ్ హోదాలో ఫైడల్ కాస్ట్రో చరిత్రాత్మక ప్రసంగం చేశారు. అంతకుముందురోజు 15వ తేదీన అమెరికా క్యూబా ఓడరేవులపై దాడులు చేసింది. క్యూబాలో అనేకచోట్ల అమెరికా బాంబుదాడులు చేసి అనేకమందిని బలితీసుకుంది. అలా ప్రాణత్యాగం చేసిన వారి మృతదేహాలను సగౌరవంగా ఖననం చేసిన సందర్భంగా ఫైడల్ కాస్ట్రో ''మాది సోషలిస్టు విప్లవం'' అని ప్రకటన చేశారు. సోషలిస్టు సంథాను అనుసరిస్తామని ప్రకటించారు. హవానాలోని క్రిస్టోల్ కోలన్ స్మశానవాటిక సమీపంలో వేలాదిమంది ప్రజలు గుమిగూడిన సందర్భంగా ఫైడల్ కాస్ట్రో కీలక ప్రకటన ద్వారా గొప్ప ప్రసంగం చేశారు. ''ఎంతో సగౌరవంగా వినయ విధేయతలతో మనం తెచ్చిన ఈ సామ్యవాద ప్రజాస్వామ్య విప్లవం ఇది. దానికి ఎంతో గౌరవం ఉంది. ఇది దీనుల కోసం తెచ్చిన విప్లవం. సంపూర్ణాధికారాలను సమకూర్చుకునే విప్లవం. దురహంకారాన్ని అణచివేసిన విప్లవం. మన జీవితాలను మనమే తీర్చిదిద్దుకునేందుకు సంకల్పం తీసుకున్నాం'' అని ఫైడల్ కాస్ట్రో అన్నారు. విప్లవ పోరాటంలో పాల్గొన్న సాయుధ కార్యకర్తలు ఈ సభలో ఆయుధాలను పైకెత్తి తమ కృతనిశ్చయాన్ని నినాదాలతో వ్యక్తం చేశారు. ఇది ఆనాటి స్మారక దినోత్సవాన్ని గుర్తు చేసుకుంటూ క్యూబా దేశాధ్యక్షుడు మిగ్యేల్ దయాజ్ కానెల్ ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

వరద బీభత్సం నుండి కోలుకుంటున్న దుబాయ్

వాతావరణ సమస్యవల్లే ఈ ఉపద్రవం

దుబాయ్ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని దుబాయ్ ఇతర ప్రాంతాలు చరిత్రాత్మక వరద బీభత్సం నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. గడచిన 75 సంవత్సరాలలో ఎన్నడూ లేనివిధంగా కేవలం కొద్దిగంటల్లో మాత్రమే 18 నెలల వర్షం కురిసింది. దీంతో దుబాయ్ సహా సౌదీ అరేబియాలోని అనేక ప్రాంతాలు అల్లకల్లోలం అయిపోయాయి. ఈ వరద బీభత్సం కారణంగా 21మంది మరణించారు. దుబాయ్ విమానాశ్రయం చరిత్రలో లేనివిధంగా నీటమునిగిపోయింది. విమానాల రాకపోకలు స్తంభించాయి. మూడు రోజుల తరువాత మెల్లిగా బురద మేటలు తొలగించి అంతా పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టారు. గడచిన మంగళవారం నాడు దుబాయ్‌లో భయంకరమైన వర్షాలు, ఆ ప్రభావంవల్ల వరదలు ప్రజలు భయభ్రాంతులను చేశాయి. 1949లో ఇంతటి ఉపద్రవం వచ్చింది. మళ్లీ ఇప్పుడు వచ్చింది. 24గంటలపాటు ఎడతెగకుండా కురిసిన వర్షాలతో అరేబియా సముద్రం ప్రజలను గడగడలాడించింది. బురదనంతా తొలగించి మళ్లీ సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు పెద్దసంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్నారు. వాతావరణ ప్రభావం మార్పులు కారణంగా ఇలాంటి ఉపద్రవాలు సంభవిస్తున్నాయని శాస్త్రవేత్తలు ప్రకటించారు. అదే విధంగా ఆగ్నేయ ఇరాన్‌ను కూడా ఇదే వాతావరణ సమస్య కారణంగా భారీ వర్షాలు ముంచెత్తాయి. సహాయ బృందాలు బోట్ల ద్వారా ప్రజలకు సేవలందిస్తూ వారి క్షేమాన్ని చూస్తున్నారు. ముకుల్లా ప్రాంతంలో ఇళ్లన్నీ నీటమునిగిపోయాయి. ముకుల్లా యెమన్‌లోని అతి పెద్ద నగరం. గవర్నరేట్ రాజధాని.

చైనా భాషలోకి క్యూబా రాజ్యాంగం అనువాదం

బీజింగ్ : ప్రపంచంలో మొట్టమొదటిసారి క్యూబా దేశ రాజ్యాంగాన్ని చైనా భాషలోకి అనువాదం చేస్తున్నారు. చైనా ప్రభుత్వమే ఈ నిర్ణయం తీసుకుంది. ఇలా చొరవ చేసి క్యూబా రాజ్యాంగాన్ని అనువదించిన తొలి దేశం చైనా. సోషలిస్టు రాజ్యాంగ ప్రాధాన్యత, సోషలిస్టు రాజ్యాంగ ప్రత్యేకత, దాని ఎజండా, దాని స్ఫూర్తి సంబంధిత చట్టాలు ఎలా ఉంటాయనే విషయం సోషలిస్టు విధానంలో ఒక జాతీయ ప్రభుత్వం ఎలా నడుస్తుంది అనే విషయం ప్రపంచవ్యాప్తంగా అందరికీ తెలియటం కోసమే ఇలాంటి ప్రయత్నం మెల్లిగా ప్రారంభమైంది. చైనాలో మెజారిటీ ప్రజలు మాట్లాడే భాషను 'మండారిన్' అని పిలుస్తారు. ఈ చర్య ద్వారా క్యూబాచైనా మధ్య ఉన్న ప్రత్యేక స్నేహానుబంధం మరింత గాఢంగా అల్లుకోనున్నది. సుప్రీం పీపుల్స్ ప్రొక్యురసీ పబ్లిషింగ్ హౌస్ డైరెక్టర్ ఝూ జియాన్మ్యా ఈ కార్యక్రమానికి ప్రధాన కర్త. ఈ సందర్భంగా ఆయన బీజింగ్‌లోని క్యూబా దౌత్యకార్యాలయంలో మాట్లాడుతూ చైనాలో పనిచేసిన క్యూబా దౌత్యవేత్తలనేకమంది పలువురు క్యూబా స్నేహితులు ఆ దేశ శాసనసభ్యులు, న్యాయవిభాగానికి చెందిన నిపుణులు తమ జ్ఞానాన్ని రంగరించి ఎక్కడ తప్పుడు భాష్యం లేకుండా ఖచ్చితమైన పద్ధతులలో చైనా భాషలోకి క్యూబా రాజ్యాంగం అనువదించేందుకు సహాయ సహకారాలు అందిస్తూ వచ్చారని చెప్పారు. క్యూబాలోని చైనా దౌత్యకార్యాలయంలో గతంలో రాయబారిగా పనిచేసిన ఝూంగ్ టుయో ఈ విషయంలో చాలా గొప్ప సేవలు అందించారని ప్రశంసించారు. ఝూంగ్ టుయో చైనాలాటిన్ అమెరికా స్నేహ సంఘానికి ఉపాధ్యక్షుడుగా కూడా పనిచేస్తున్నారు. ఆయన ఈ రాజ్యాంగ అనువాదాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సుమారు వందకుపైగా సలహాలిచ్చారు.

కరాచీలో మానవబాంబు దాడి యత్నం విఫలం

ఉగ్రవాది కాల్చివేత

ఐదుగురు జపనీయులు సేఫ్

కరాచీ : పాకిస్థాన్ దక్షిణ సింధ్ రాష్ట్ర రాజధాని కరాచీలో మరోసారి ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. శుక్రవారం జరిగిన ఈ దాడిలో ఐదుగురు జపాన్ జాతీయులు గాయపడకుండా తప్పించుకున్నారని పోలీసు అధికారులు చెప్పారు. ఈ దాడికి పాల్పడిన ఇద్దరు ఉగ్రవాదుల్లో ఒకరిని పోలీసులు కాల్చి చంపారు. విదేశీ జాతీయులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడి చేశారని పోలీసులు చెప్పారు. ఐదుగురు జపనీయులు ప్రయాణిస్తున్న వాహనాన్ని మానవ బాంబు లక్ష్యంగా చేసుకుంది. కరాచీ తూర్పు విభాగం డిజిపి అజ్‌ఫర్ మహేసర్ దీనిపై మాట్లాడుతూ, లంధి ప్రాంతంలో మూర్తాజా ఛోరంగీ వద్ద రోడ్డుపక్కన మానవబాంబు జపనీయుల వాహనం కోసం ముందుగానేమాటు వేశారని చెప్పారు. వాహనం కనిపించగానే మానవబాంబు దాడి చేసిందనీ, కానీ ఆ ప్రయత్నం విఫలం కావడంతో అతడివెంట ఉన్న మరో ఉగ్రవాది కాల్పులు జరిపాడని చెప్పారు. కానీ జపనీయులు తప్పించుకున్నారన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న సుజుకీ మోటార్స్‌లో వారంతా పనిచేస్తున్నారనీ చెప్పారు. ఈ ఘటనలో 45 ఏళ్ళు వయసుల సెక్యూరిటీగార్డు సహా ముగ్గురు గాయపడ్డారు. జిన్నా ఆసుపత్రిలో వారికి చికిత్స చేస్తున్నారు. విదేశీయులపై దాడులు జరుగుతున్నాయన్న సమాచారం ముందే తెలిసిన పోలీసులు ఈ వాహనం వెంట దూరంగా ఉన్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ ఉగ్రవాదిని హతమార్చారు. పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ, ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఈ దాడిని ఖండించారు.

ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు జరపడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫలితంగా ఉపాధి కూలీల బాధలు వర్ణనాతీతమని భారతీయఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. మందుటెండలలో కూలీలు పనిచేస్తూ వడదెబ్బలకు ప్రాణాలు కోల్పోతున్నపట్టించుకునేనాథుడే లేడని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో బూరుగు వెంకటమ్మ అనే గిరిజన మహిళ కూలీ పని చేస్తున్న క్రమంలో వడదెబ్బకు గురై మరణించడం అత్యంత బాధాకరమన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కూలీలు ఎండలకు తట్టుకోలేక వడదెబ్బలకు గురై, పనులకు వెళ్తూ ప్రయాణాల్లో జరుగుతున్న ప్రమాదాలవల్ల ప్రాణాలు కోల్పోతున్న పాలకులు స్పందించడం లేదంటే కూలీల ప్రాణాలకు విలువ లేదా అని ఆయన ప్రశ్నించారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలలో నీడ కోసం టెంట్లు, తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్టు మొదలైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించాల్సి ఉండగా, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఉపాధి పనిచోట్ల కనీస సదుపాయాలు కల్పించాలని, మరణించిన కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని, గ్రామాలతో పాటు పట్టణాలలో కూడా ఉపాధి పనులు కల్పించాలన్నారు. సంవత్సరంలో 200 రోజులు పనులు కల్పించి, రోజుకు కూలీ రూ.600 ఇచ్చే విధంగా రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలలో చేర్చాలని కోరారు. లేని క్రమంలో కూలీల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

ఐఇడి పేల్చిన మావోయిస్టులు

ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌ఘడ్‌లో ఎన్నికల వేళ మావోయిస్టులు ప్రతీకార చర్యకు పాల్పడ్డారు. గత నాలుగు రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం విధితమే. కాగా బస్తర్ లోక్‌సభ స్థానానికి ఎన్నిక జరుగుతున్న వేళ మావోయిస్టులు ఒక్క సారిగా ఐఇడి బాంబు పేల్చి భయానక వాతావరణాన్ని సృష్టించారు. ఈ ఘటనలో బిఎస్ఎఫ్ జవాన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ జావన్‌ను హెలీకాప్టర్ ద్వారా మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. అనుకోని ఈ ఘటనతో ఒక్కసారిగా అలజడి మొదలైంది. దీంతో ప్రమత్తమైన బలగాలు భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. ఈ మధ్య కాలంలో చోటు చేసుకున్న వరుస ఎన్‌కౌంటర్లలో సుమారు 70 మంది మావోయిస్టులు మృత్యువాత పడిన 24 గం.ల అనంతరం స్పందించిన మావోయిస్టు పార్టీ ప్రతీకారం తప్పదని హెచ్చరించింది.

కార్మికులకు రూ.50 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమ ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని బకాయిలు విడుదల చేయాలని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకుని బకాయిలను చెల్లించాలని చెప్పారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని సిఎం భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభయాన్ యూనిఫామ్‌ల తయారీకి సుమారు రూ.47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు, సైజింగ్‌కు రూ.14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపునకు సిఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

ఇజ్రాయిల్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

పరంగా ఎంతో కీలకమైనది. ఇక్కడ ఏ మేరకు నష్టం జరిగిందనే విషయాన్ని ఇరాన్ వెల్లడించలేదు. ఐతే ఇరాన్ మీడియా మాత్రం ఇస్ఫహాన్‌లో పెద్ద నష్టం జరగలేదని స్పష్టం చేసింది. జరిగిన నష్టాన్ని ఇరాన్ మీడియా చాలా తక్కువచేసి చూపిస్తున్నదన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ఇస్ఫహాన్ ప్రాంతం ఇరాన్‌కు ఎందుకు కీలకమైనదంటే అక్కడ అత్యంత ముఖ్యమైన క్షిపణులు తయారుచేసే విభాగాలు ఉన్నాయి. అణుశక్తి కేంద్రాలు కూడా అక్కడే ఉన్నాయి. తబ్రిజ్ క్షిపణి కేంద్రంలో భారీస్థాయిలో ఖండాంతర క్షిపణులు తయారవుతాయి. పర్వతాల్లో, అండర్‌గ్రౌండ్‌లో కూడా రక్షణరంగ స్థావరాలున్నాయి. ఈ ప్రాంతం 50 వేల చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉందని వెస్ట్రన్ మీడియా కథనాలు వెలువరిస్తున్నాయి. ఇప్పుడు వీటి తయారీపైనే ముఖ్యంగా ఆంక్షలు విధించేందుకు జి–7 దేశాలు, యూరోపియన్ యూనియన్ కూటమి సమాయత్తమవుతున్నాయి. ఇరాన్ వద్ద 1,950 కిలో మీటర్లు, 1700 కి.మీ, 1500 – 3,500 ప్రయాణించగల జిహెచ్ఎడిఆర్–1 క్షిపణులు, ఎమాద్ క్షిపణులు, జెరిఫో–2, జెరిఫో–3 క్షిపణులు ఉన్నాయన్నది వెస్ట్రన్ మీడియా కథనం. ఈనెల 1న సిరియా దౌత్యకార్యాలయంపై దాడిలో ఇరాన్‌కు చెందిన 13 మంది అధికారులు, కమాండర్లు, దౌత్యవేత్తలు మరణించారు. దాంతో ఈనెల 13న ఇరాన్ డ్రోన్లతో ఇజ్రాయిల్‌పై దాడి చేసింది. అందుకు ప్రతిగా శుక్రవారం తెల్లవారుజామున (ఏప్రిల్ 19) ఇజ్రాయిల్ తిరిగి దాడి చేసింది. ఐతే ఇరాన్ చాలా ముందునుండీ అప్రమత్తంగా ఉంది. ఇస్ఫహాన్‌లో విమానాల రాకపోకలు కూడా నిలిచిపోయాయి. ఈ దాడితో అమెరికాకు సంబంధం లేదని ఆ దేశ విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కాప్రీలో జరుగుతున్న జి–7 విదేశాంగమంత్రుల సమావేశం చివరిరోజు స్పష్టం చేశారు. ఈ దాడి గురించి చివరి నిమిషంలో తమకు తెలిసిందనని అన్నారు. గాజాలో కాల్పుల విరమణకు హమాస్ అతిపెద్ద ఆటంకంగా ఉందని అన్నారు. ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడి విషయంపై వ్యాఖ్యానించేందుకు బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ తిరస్కరించారు.

ఆర్థిక ఆంక్షలతో

ఒత్తిడి పెంచుతాం : బైడెన్

ఆర్థికంగా మరిన్ని ఆంక్షలు విధించి యుద్ధం విస్తరించకుండా ఇరాన్‌పై ఒత్తిడి పెంచుతామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. జి–7 దేశాల కూటమి ఈ మేర నిర్ణయం తీసుకుందని, అందుకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఇదిలా ఉండగా,రఫాలో పౌరులను రక్షిస్తూనే హమాస్‌ను సంపూర్ణంగా తుడిచిపెట్టేందుకు ఇజ్రాయిల్ ఒక పథకం వేసిందని పెంటగాన్ ప్రకటించింది. ఈ విషయంపై అమెరికా–ఇజ్రాయిల్ మధ్య దృశ్యమాధ్యమ పద్ధతిలో చర్చలు జరిగాయి. సంబంధిత పథకాన్ని అమెరికాకు ఇజ్రాయిల్ వివరించింది. గాజాలో గడచిన అక్టోబరు 7 నుండి ఇప్పటి వరకూ 33,970 మంది మరణించారు.

నామినేషన్ల సందడి

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించారు. కాగా, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం నామినేషన్‌ను దాఖలు చేయగా, ఈ కార్యక్రమంలోబిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్‌లో జరిగిన బహిరంగ సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ సింగ్ ముఖ్యఅతిథిగాహాజరై ప్రసంగిస్తూ పదేళ్ల బిజెపి ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా అవినీతి లేదని, తమది అవినీతి రహిత ప్రభుత్వమని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందని విమర్శించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఓటు వేసిన ప్రజలు తలదించుకునేలా తానేప్పుడూ ప్రవర్తించలేదని, ఏ విషయంలో కూడా తాను పొరపాటు చేయకుండా నైతిక విలువలకు కట్టుబడి ప్రజాప్రతినిధిగా పనిచేశానని తెలిపారు. మరోసారి తనను ఎంపిగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రూ. 720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను ఎయిర్ పోర్టు తరహాలో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

రూ. 7వేల కోట్లు ఏమయ్యాయ్?

(మొదటి పేజీ తరువాయి)

రైతుబంధు నిమిత్తం రూ. 7 వేల కోట్లు కేటాయించామని, ఎన్నికల కమిషన్ అనుమతినిస్తే రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పారని, తాము అధికారంలోకి వచ్చి చూస్తే లోటు బడ్జెట్‌లో ఉన్నదన్నారు. ఆ రూ 7వేల కోట్లు ఎక్కడికి పోయాయని, 'మీరే తిన్నారా?, ఎవరి ఖాతాలో పోయినట్లు?, ఎవరి దగ్గర ఉన్నయో' మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఈ నాలుగు నెలల్లో వడ్డీలు,అప్పులు కలిపి మొత్తం 26,374 కోట్లు చెల్లించామన్నారు. 65 లక్షల మంది రైతులకు 'రైతు భరోసా' నిమిత్తం రూ.5,575 కోట్లను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశామన్నారు. మిగత 5 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు నెలల్లో 93 శాతం మంది రైతులకు రైతు భరోసా డబ్బులు ఇచ్చిందన్నారు. మహిళల ఉచిత ప్రయాణం కోసం మూడు నెలల్లో రూ.1125 కోట్లను ఆర్‌టిసికి చెల్లించామని, తద్వారా ఆ సంస్థ బలోపేతంగా మారిందన్నారు. గృహజ్యోతికి రూ.200 కోట్లు, రాజీవ్ ఆర్యోగ్య శ్రీకి రూ. 189 కోట్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీకి రూ. 80 కోట్లు, ఉచిత వ్యవసాయ కరెంటుకు రూ. 3924 కోట్లు,రేషన్ బియ్యం సబ్సిడీ రూ.1147 కోట్లు రైతు బీమా ప్రిమీయంకు రూ.734 కోట్లు చెల్లించామని వివరించారు.

రాష్ట్రానికి కొత్త విద్యుత్ పాలసీ

తమ ప్రభుత్వం రానున్న రోజుల్లో పర్యావరణ హితమైన, చవకైన రెన్యువబుల్ ఎనర్జీని రాష్ట్ర ప్రజలకు అందించేలా కొత్త విద్యుత్ పాలసీని తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్తు రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి కృషి చేయలేదని విమర్శించారు. యూనిట్‌ను రూ.20 చొప్పున కొనుగోలు చేసి రాష్ట్ర ప్రజలపైన భారం మోపిందని, కానీ తమ ప్రభుత్వం పవర్ ఎక్స్ఛేంజ్ విధానంలో పీక్ హవర్స్ కోసం యూనిట్‌ను రూ.10 చొప్పున పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నదని, అవసరమైతే మరింత తక్కువ వచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేవని, నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని పునరుద్ఘాటించారు. గత నెల 8న 15,623 మెగావాట్ల పీక్ డిమాండ్ అందించామని, 2030 నాటికి 30వేల మెగావాట్ల పీక్ డిమాండ్ అందించేందుకు ప్రణాళికలు రూపొందించుకొని, తగిన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల్లో ఓట్లు పొందేందుకు నాడు ప్రాజెక్టులలో ఉన్న నీళ్లను వృధాగా వదిలి, గత పాలకులు కృత్రిమ కరువును సృష్టించారని భట్టి విక్రమార్క మండిపడ్డారు. కాళేశ్వరంలోని మేడిగడ్డ కుంగిపోవడం వల్ల గత పాలనలోనే నీళ్లను దిగువకు వదిలారన్నారు. నీటి ఎద్దడి సమస్యలను అధిగమించేందుకు అధికార యంత్రాంగంతో సమీక్షలు చేస్తూ రూ.100 కోట్లు అందుబాటులో పెట్టామన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మంచి నీటి కొరత రానివ్వబోమని భరోసానిచ్చారు. మంచి నీటి ఎద్దడిని ఎదుర్కోనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. ఎన్నికల కోడ్ తర్వాత పాదయాత్ర చేసిన ప్రాంతాల్లో పర్యటించి, వారి సమస్యలకు పరిష్కారం చూపుతామని భట్టి హామీనిచ్చారు. రైతుల ఆత్మహత్యలపై రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవన్నారు. రైతులు, ఇతరు లెవ్వరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల అమలులో జోడేడ్లుగా పాలన సాగిస్తామని, సంక్షేమానికి వెచ్చించే నిధులను దుబారాగా చేయబోమని, పైగా ప్రత్యామ్నాయ ఆదాయ వనరులను పెంచుకుంటామని భట్టి విక్రమార్క తెలిపారు.

విద్య హక్కు చట్టం సంపూర్ణంగా అమలు

విద్యా హక్కు చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తామని భట్టి తెలిపారు. తాము అధికారంలోకి రాగానే మొదటి బడ్జెట్‌లోనే ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ భవనాల నిర్మాణాలకు రూ.4వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకురావడానికి ఆలోచన చేస్తున్నామని తెలిపారు. ప్రయివేటు, కార్పోరేట్ విద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలిచ్చినట్టు చెప్పారు.

హోరాహోరీ

(మొదటి పేజీ తరువాయి)

తహతహలాడుతున్న బిజెపి ఆడుతున్న నాటకంలో కాంగ్రెస్ పావుగా మారిందని విమర్శించింది.

బిజెపి ప్రచారమంతా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోనే సాగుతోంది. ఆ పార్టీ నుండి పోటీ చేస్తున్న నలుగురు అభ్యర్థులకు గతంలో కాంగ్రెస్‌తో సంబంధాలు కలిగిన చరిత్ర ఉన్నది. ఎజువా వర్గం ఓట్లను ఆకర్షించేందుకు భారత్ ధర్మ జన సేనా (బడిజెఎస్) పార్టీతో బిజెపి పొత్తు పెట్టుకున్నది. ప్రచారం చివరల్లో క్రిస్టియన్‌ల ఓట్లు పొందేందుకు బిజెపి తీవ్ర ప్రయత్నాలు సాగిస్తోంది. అ

18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

పోలింగ్	ఏప్రిల్ 19	ఏప్రిల్ 26	మే 7	మే 13	మే 20	మే 25	జూన్ 1	ఓట్ల లెక్కింపు
సీట్లు	102	89	94	96	49	57	57	జూన్ 4

రాజకుటుంబాల రాజకీయ సంస్కృతి

రాజులు పోయినా.. రాజ్యాలు కూలినా... నాటి రాజకుటుంబాలు చాలా వరకూ ఇప్పటికీ ఆధిపత్యాన్ని చెలాయిస్తునే ఉన్నాయి. ఒడిశా రాజకీయాలను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వంశపారంపర్య రాజకీయ సంస్కృతిని ఒడిశాలో రాజకుంటుబాల నుంచే మొదలైంది. ఇంకా అదే విధానాన్ని ఆయా కుటుంబాలు కొనసాగిస్తుండగా, రాజకీయం గా పలుకుబడి ఉన్న కుటుంబాలు కూడా ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. ఒడిశాలో మూడు పార్టీలు, బిజు జనతా దళ్ (బిజెడి), భారతీయ జనతా పార్టీ (బిజెపి), కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఈ మూడు పార్టీల నుంచీ రాజకీ య నేపథ్యంలోని కుటుంబాల వారికే టికెట్లు లభించాయి. పట్నాఘర్ అసెంబ్లీ స్థానం, బోలంగీర్ లోక్‌సభ స్థానం నుండి వరుసగా బిజెపి ప్రముఖుడు కనక్ వర్ధన్ సింగ్దియో, అతని భార్య సంగీత కుమారి సింగ్దియో పోటీలో ఉండడం కుటుంబ రాజకీయాలకు నిదర్శనం. పట్నాఘర్ నామమాత్రపు మహారాజు కనక్ వర్ధన్, 1995 నుండి ఐదు వరుస విజయాలు నమోదు చేశారు. 2019లో అతను ఓడిపోగా, ఈసారి బిజెడి అభ్యర్థిగా మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. బొలంగీర్ నుండి సిట్టింగ్ బిజెపి ఎంపి సంగీత, బిజెడి అభ్యర్థి సురేంద్రతో పోటీ పడతారు. సింగ్ భోయ్ కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ మిశ్రా. ఒడియా చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక గుర్తింపు సంపాదించుకున్న ఆయన ఈ ఎన్నికలతో రాజకీయ అరంగేట్రం చేయనున్నారు. మొత్తం మీద ఒడిశాలో రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి.

పసలేని మేనిఫెస్టోతో బిజెపి కుస్తీ

పసలేని మేనిఫెస్టోతో బిజెపి ఎన్నికల గోదాలో కుస్తీకి సిద్ధమైంది. హంగూ ఆర్భాటాలే తప్ప బిజెపి మేనిఫెస్టోలో కీలక అంశాల ప్రస్తావనే లేదు. ఎలాంటి ప్రత్యేకతలు గానీ, అభిప్రాయాలుగానీ, దూరదృష్టిగానీ, లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరించాల్సిన విధానాలుగానీ లేకుండా, సాదాసీదాగా ఉన్న మేనిఫెస్టోతో ప్రజల్లోకి వెళ్లి, ఓట్లు గెల్చుకోవడం అనుకున్నంత సులభం కాదు. అందుకే, ఆ పార్టీ మరోసారి ప్రధాని నరేంద్ర మోదీపై భారం వేసింది. ఏ మాటకు ఆమాటే చెప్పుకోవాలి. ఉన్నది లేట్టు... లేనిది ఉన్నట్టు చూపడంలో మోదీని మించిన వారు లేరు. బీచ్‌లో లేదా వంతెనపై ఒంటరిగా నడవడం కావచ్చు... యుద్ధ విమానంతో సైనిక దుస్తులు వేసుకొని ఫొటోలు కావచ్చు.. ఆలయంలో పూజారి స్వరూపం కావచ్చు.. మోదీ ఏమైనా చేయగలరు. ఏదైనా చెప్పగలరు. కానీ, పదేళ్లుగా ఆయన మాటలు నమ్మిన ప్రజలు, మరోసారి నమ్ముతారా అన్నదే ప్రశ్న. బహుశా నమ్మకపోవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మరే ఇతర పార్టీ ఉన్నా.. బలమైన మేనిఫెస్టోతో, విస్పష్టమైన అవగాహనతో ముందుకు వెళుతుంది. కానీ, బిజెపి మాత్రం మోదీయే సర్వస్వంగా భావిస్తూ, వ్యక్తి పూజకు ప్రాధాన్యం ఇస్తున్నది. గత 10 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం ఏమి సాధించింది అనేది మేనిఫెస్టోలో లేదు. భవిష్యత్తు కోసం నమ్మదగ్గ బ్లూప్రింట్‌ను అందించలేదు. వాస్తవానికి, సామాజిక న్యాయం కోసం స్పష్టమైన రోడ్‌మ్యాప్ కనిపించదు. మేనిఫెస్టోల పరంగా ప్రస్తుత యుద్ధంలో కాంగ్రెస్ ఓ బలమైన అడుగు ముందుకు వేసింది. రైతులు, కార్మికులు, మహిళలు, యువకుల జీవితాలను మెరుగుపరిచేందుకు నిర్మాణాత్మకమైన 25 పాయింట్ ప్రోగ్రామ్‌తో, ఈ రేసులో బిజెపిని వెనక్కు నెట్టేసింది. పదేళ్ల తన పాలనలో ఘనమైన అభివృద్ధి జరిగిందని పదేపదే చెప్పుకునే మోదీ మాటలు బిజెపిలో మేనిఫెస్టోలో ఎందుకు కనిపించలేదు? అంటే పార్టీ మేనిఫెస్టో కంటే తాను వ్యక్తిగతంగా ఇచ్చే హామీలనే ప్రజలు నమ్ముతారన్న మితిమీరిన నమ్మకంలో మోదీ ఉన్నారా? ఏదిఏమైనా, ప్రజలను ఆకట్టుకోలేని మేనిఫెస్టో ఎందుకో ఆ పార్టీకే తెలియాలి. 'బిజెపి హామీ' లేదా 'బిజెపి గ్యారంటీ' అని కాకుండా, 'ఇది మోదీ హామీ' అని ప్రకటించుకోవడంలోనే మితిమీరిన ఆత్మవిశ్వాసం.. సర్వం తానేనన్న అహంభావం వ్యక్తమవుతున్నాయి. ప్రధాని హామీలకు తప్ప, బిజెపి హామీలకు విలువ లేనప్పుడు, పార్టీ మేనిఫెస్టో ఇంత కంటే మెరుగ్గా ఉంటుందని అనుకోవడం అత్యాశేనేమో!

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మారుస్తామన్న నినాదం వాస్తవికతకు చాలా దూరంగా ఉంది. దేశం స్వావలంబన (ఆత్మనిర్భర్)గా సాధించడానికి అనువైన పరిస్థితులు దేశంలో లేవు. 2014కి ముందు ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకుపోయిందని, ఆశ్రిత పక్షపాతంతో వ్యవహరించిందని బిజెపి పదేపదే ఆరోపణలు చేసింది. ధరలపై విమర్శలు గుప్పించింది. ద్రవ్యోల్బణ నియంత్రణ నుంచి నల్లడబ్బును అరికట్టడం వరకూ ఎన్నో హామీలు ఇచ్చింది. ఏడాదికి కోటి ఉద్యోగాల పేరుతో ఊదరగొట్టింది. కానీ, ఏ ఒక్క హామీనీ నెరవేర్చలేదు. అందుకే, మేనిఫెస్టోలో ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అత్యంత కీలక అంశాలపై ఎలాంటి వివరణ ఇవ్వలేకపోయింది. కాంగ్రెస్ మాత్రం స్పష్టమైన హామీలతో పోటీకి దిగింది. మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేసి, ప్రజలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత డాక్యుమెంట్ను సిద్ధం చేసింది. బిజెపి మార్చి 30న ఒక కమిటీని ఏర్పాటు చేసి, రెండు వారాల్లోపే మేనిఫెస్టోను విడుదల చేస్తే, కాంగ్రెస్ మాత్రం ఎంతో కసరత్తు చేసింది. ఈ రెండు పార్టీల మేనిఫెస్టోల్లో ఉన్న తేడాకు ఇంతకంటే రుజువు ఏముంటుంది? ఏదో అద్భుతాలు సాదించినట్టు ప్రకటించుకోవడం తప్ప, రాబోయే ఐదేళ్లలో ప్రజా సంక్షేమం, దేశాభివృద్ధికి ఏం చేస్తారనేది బిజెపి మేనిఫెస్టోలో అస్పష్టంగానే ఉంది.

'2020 నుండి 80+ కోట్ల మంది పౌరులు ఉచిత రేషన్లను పొందుతున్నారు, 50+ కోట్ల మంది పౌరులు బ్యాంకింగ్ వ్యవస్థలో చేరారు, నేరుగా రూ.34 లక్షల కోట్లు ప్రజల ఖాతాలకు బదిలీ అయింది, 34+ కోట్ల మంది పౌరులు ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య బీమాను పొందుతున్నారు, 4+కోట్ల కుటుంబాలకు ఇప్పుడు పక్కా గృహాలు ఉన్నాయి, 14+ కోట్ల కుటుంబాలకు శుద్ధమైన నల్లా నీరు అందుబాటులో ఉంది' వంటి గొప్పలు తప్ప మోదీ కొత్తగా చెప్తున్నది ఏమీ లేదు. ఒక వ్యక్తి చుట్టూ ప్రదక్షిణ చేస్తూ, పార్టీకి పర్యాయపదం ఆ వ్యక్తే అనే రీతిలో బిజెపి వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపణీయం. ఒక విస్తృతమైన పార్టీని ఒక మనిషికి ఆపాదిస్తున్న నేపథ్యంలో, ఎన్నికల్లో పోటీ చేస్తున్నది బిజెపియా లేక మోదీ సొంత పార్టీయా అన్న అనుమానం తలెత్తక మానదు.

సొంతిల్లు,కారు లేని 'మహారాజు'!

రాజుల కాలానికి చెల్లుచీటి పడినప్పటికీ, దేశంలోని రాచరిక కుటుంబాలు ఇప్పటికీ అంతులేని ఐశ్వర్యంలో తులతూగుతున్నాయి. అయితే, ఒకప్పుడు ప్రపంచంలోనే మైసూరు మహారాజులు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మిగతా సంస్థానాల మాదిరిగానే మైసూరు కూడా భారతదేశంలో విలీనమైంది. మహారాజా జయచామర వడియార్ మైసూర్ చివరి రాజు. ఆ తర్వాత రాచరికం పోయింది. రాజభరణాలను నాటి ప్రధాని ఇందిరాగాంధీ 1971లో, 26వ రాజ్యాంగ సవరణ ద్వారా రద్దుచేశారు. కాగా, జయచామర వంశానికి చెందిన యదువీర్ కృష్ణదత్త చామరాజ వడియార్ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో మైసూరుకొడగు లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అందులో ఆశ్చర్యం ఏమీ లేకపోయినప్పటికీ, తన అఫిడవిట్‌లో సొంత ఇల్లుగానీ, కారుగానీ లేవని పేర్కోవడం మాత్రం చిత్రమే. అయితే, తన ఆస్తుల విలువను రూ.4.99 కోట్లు గా చూపారు. తన భార్య త్రిషిక కుమారీ వడియార్‌కు రూ.1.04కోట్లు, తన సంతానం పేరిట రూ.3.64 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని వివరించారు. అయితే వీరి ముగ్గురిపై ఎటువంటి స్థిరాస్తులు లేవని పేర్కొన్నారు. బంగారు, వెండి నగల రూపం లో మొత్తం ఆస్తుల్లో రూ.3.39 కోట్ల విలువైన ఆభరణాలు తన పేరుపై ఉన్నట్టు యదువీర్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. భార్యకు రూ.1.02కోట్ల విలువైన ఆభరణాలు, తన సంతానానికి రూ.24.50లక్షల విలువైన ఆభరణాలు ఉన్న ట్టు వెల్లడించారు. 2013లో శ్రీకంఠదత్త నరసింహరాజ వడియార్ కన్నుమూసిన రెండేళ్లకు యదువీర్

కృష్ణదత్త చామరాజ వడియార్ మైసూరు 27వ రాజుగా పట్టాభిషిక్తులయ్యారు. అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీలో ఇంగ్లిష్ లిటరేచర్, ఎకనామిక్స్‌లో డిగ్రీ పూర్తిచేశారు. 2016లో దుంగార్పుర్ యువరాణి త్రిషికను వివాహం చేసుకున్నారు. కాగా, ఎన్నో రకాలుగా పేరుప్రఖ్యాతులు ఆర్జించిన మైసూరుకు రాజకీయంగానూ ఎంతో ప్రాధాన్యత ఉంది. కర్ణాటకలోని విఐపి సెగ్మెంట్లలో మైసూర్ ఒకటి. మైసూర్ రాజవంశీకులతో పాటు హేమాహేమీ నేతలు ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించారు. 1952లో ఏర్పడిన ఈ లోక్‌సభ స్థానం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. మైసూర్ నుంచి హస్తం పార్టీ 12 సార్లు, బిజెపి 4 సార్లు, కెఎంపిపి ఒకసారి చొప్పున విజయం సాధించాయి. ఈ లోక్‌సభ స్థానం పరిధిలో మడికెరి, విరాజ్‌పేట, పేరియపట్న, హుణసూరు, చాముండేశ్వరి, కృష్ణరాజ, చామరాజ, నరసింహరాజ అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో మైసూరు పరిధి లోని 8 శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 5, జనతాదళ్ 2, బిజెపి ఒకటి చొప్పున స్థానాలు గెల్చుకున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ప్రతాప్ సింహా 6,88,974 ఓట్లు సంపాదించి, కాంగ్రెస్ అభ్యర్థి సిహెచ్ విజయశంకర్ (5,50,327 ఓట్లు)పై 1,38,647 మెజారిటీతో గెలిచారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఇక్కడి నుంచి వరుస విజయాలు సాధిస్తున్నప్పటికీ, గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి చేదు అనుభవం ఎదురైంది. ఈ పరిస్థితుల్లో మరోసారి మైసూరు స్థానాన్ని బిజెపి దక్కించుకుంటుందా? అన్నది అనుమానంగానే ఉంది.

సిద్దిపేటలో ప్రచారం ప్రారంభించని కాంగ్రెస్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : మెదక్ పార్లమెంట్ పరిధిలో నామినేషన్ల పర్వం ప్రారంభమైంది. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రచారంలో ముందున్నాయి. కాంగ్రెస్ ప్రచారంలో వెనుకంజలోఉంది. మెదక్ పార్లమెంట్ సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక. గజ్వేల్ నియోజకవర్గాలు. మెదక్ జిల్లాలోని మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటన్‌చెరువు ఏడు నియోజక వర్గాల్లో విస్తరించింది. మెదక్ లోకసభలో బిఆర్ఎస్ నుండి మాజీ కలెక్టర్, ఎంఎల్సి వెంకట్రామ్‌రెడ్డి, బిజెపి నుండి మాజీ ఎంఎల్ఎ రఘునందన్‌రావు, కాంగ్రెస్ నుండి నీలం మధులు పోటీ చేస్తున్నారు. మెదక్ లోకసభ పరిధిలో 7 నియోజవర్గాల్లో ఆరు నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, ఒక్క నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. మెదక్ నియోజక వర్గం ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉంది. ఇప్పటికి మెదక్ లోకసభ పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి లోకసభ ఎన్నికలకు సమాయత్తం చేశారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక కోసం బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిని గెలిపించాలని కార్యకర్తలను దిశ,దశతో నిర్దేశం చేస్తున్నారు. బిజెపి ఇచ్చిన హామీలు, తెలంగాణకు బిజెపి ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వలేదని, ప్రాజెక్టుకు జాతీయ హోదా, నవోదయ, విద్యాలయా లు ఇవ్వలేదని, తెలంగాణ అభివృద్ధికి సహకరించలేదని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఇచ్చిన హామీలను ఎండగడుతూ బిఆర్ఎస్ కు మద్దతు ఇవ్వాలని ఓటర్లను సమాయత్తం చేస్తున్నారు. బిజెపి నుండి మెదక్ లోకసభ ఎంపిగా రెండవ సారి పోటీ చేసిన మాధవనేని రఘునందన్‌రావు మోడీ చరిష్మతో ప్రజలను ఆకట్టుకునే యత్నం చేస్తున్నారు. నామినేషన్ల ప్రారంభమైన రోజున తొలి నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి లోకసభ అభ్యర్థిగా ఖరారైనప్పటి నుండి నియోజక వర్గంలోని ఏడు నియోజక వర్గాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. న్యాయవాద వృత్తితో పాటు, టివి డిబేట్‌లో తరుచుగా పాల్గొంటుడటం, అన్ని విషయాలపై అనర్గళంగా మాట్లాడే వాగ్ధాటిగా గుర్తింపు పొందారు. ఇప్పటికే శ్రీరాముడు, మోడీ, చిత్రపటాలతో కూడిన క్యాలెండర్లు విస్తృతంగా పంపిణీ చేస్తున్నారు.

ప్రచారం ప్రారంభించని కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు : మెదక్ లోకసభ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నీలం ప్రచారంలో కొంత వెనుకబడి ఉన్నారు. నామినేషన్ల పర్వం ప్రారంభమైనప్పటి నుండి సిద్దిపేట జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఇంకా ప్రచారం అంతంత మాత్రమే. సంగారెడ్డి జిల్లాలోని పటన్‌చెరువు నియోజక వర్గానికి చెందిన నీలం మధు సిద్దిపేట జిల్లాకు కొత్త.. ఇక్కడి వారికి ముదిరాజ్ బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నారు. సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలంటే ముందు గా సిద్దిపేట జిల్లాలో పట్టు సాధించాలి. ఏడు నియోజక వర్గాల్లో పరిధిలో బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య సుమారు 2.50 లక్షల ఓట్ల వ్యత్యాసం ఉంది. మెదక్ లోకసభ నియోజకవర్గంలోని మెదక్ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎంఎల్ఎ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మెదక్ లోకసభకు ఇంచార్జీగా మంత్రి కొండ సురేఖ వ్యవహరిస్తున్నారు. ఈనెల 20న కాంగ్రెస్ అభ్యర్థి నీలం భారీ జనసమీకరణతో నామినేషన్ దాఖ లు చేస్తారని ప్రచారం జరుగుతుంది. సిఎం రేవంత్‌రెడ్డి హాజరవుతున్నారని..కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మక ంగా తీసుకుంటున్నట్లు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చెందిన జిల్లా అధ్యక్షుడు తూం కుంట నర్సారెడ్డి గజ్వేల్ ఇంచార్జిగా కొనసాగుతున్నారు. సిద్దిపేట, దుబ్బాక నుండి కాంగ్రెస్ నుండి పోటీచేసి డిపాజిట్లు కోల్పోయిన పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలు ఇంచార్జిగా కొనసాగుతున్నారు. ముఖ్యంగా సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నాయకులను, కార్యకర్తలను ఇంచార్జి హరికృష్ణ కలుపుకుపోవటం లేదని ఇప్పటికే పార్టీ అధిష్టానికి ఇన్‌చార్జి పూజల హరికృష్ణపై పలువురు కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇటీవల హైదరబాద్‌లో జరిగిన తుక్కుగూడ సభకు సైతం సిద్దిపేట నియోజక వర్గం నుండి అతితక్కువ మంది సభకు హాజరైనట్లు సమాచారం. ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సిద్దిపేట పై దృష్టి సారిస్తేనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయానికి దోహదపడే అవకాశాలున్నాయిని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇప్పటికైన మెదక్ లోకసభ పరిధిలో కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించి ప్రచారానికి మరింత పదును పెట్టాలని రాజకీయ పరిశీలకులు కోరుతున్నారు.

మాజీమంత్రి చేరికతో నిర్మల్‌లో మారనున్న రాజకీయ సమీకరణలు!

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధిః లోక్‌సభ ఎన్నికల ప్రచారం దగ్గరపడ్డ కొద్దీ రాజకీయాలు వేడెక్కుతున్న వేళ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు దడ పుట్టిస్తున్నాయి. ఒకరికి ఒకరు కలుపుకొని పోకపోవడంతో పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారం అంతంత మాత్రగానే కొనసాగుతుంది. మాజీ వంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పార్టీలో చేరితే తప్ప కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం వచ్చేలా లేదు. ఇప్పటివరకు డిసిసి అధ్యక్షులు నిర్మల్‌లో ఉన్నప్పటికీ ప్రచారం మాత్రం ఎక్కడా కూడా నిర్వహించలేని పరిస్థితి. ఎక్కడ ప్రచారం చేస్తే ఏ ఖర్చులు మీద పడతాయో అన్న విధంగా అంటీ ముట్టనట్టు ఉంటున్నాడని సీనియర్ కార్యకర్తలు, నాయకులు అంటున్నారు. అదిలాబాద్ ఎంపి గెలవాలంటే క్షేత్రస్థాయిలో బలమైన కేడర్ ఉన్న వారిని పట్టించుకునే నాయకులు, లేకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ పుంజుకోవడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో క్షేత్ర స్థాయిలో బిజెపి బలం పుంజుకుంటుందని, అయోధ్య పేరుతో గ్రామాలలో ప్రచారం ఆర్ఎస్ ఎస్, హిందు వాహిని, బజరంగ్ దళ్ వంటి సంస్థ లు ప్రచారం చేయడం వల్ల నిశ్శబ్దంగా ఓటు బ్యాంకు బిజెపికే ఉంటుందని తెలుస్తుంది. ఇలాం టి పరిస్థితులలో మాజీ మంత్రి తన బల ము, బలహీనతలను వాడుకుంటే తప్ప కాంగ్రెస్ పార్టీ ఎంపి సీటు గెలవలేదని కొందరు కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రూపులు ఏర్పాటుచేసి మంత్రికి వ్యతిరేకంగా ప్రచారం చేయడం వల్ల కూడా కాంగ్రెస్‌కి మైనస్ జరుగుతుందని, అవినీతికి పాల్పడిన వారిని కాంగ్రెస్‌లో చేర్చుకొని, బలమైనవ్యక్తిని వ్యతిరేకించడం పట్ల ఏదో అవకాశం కోసం ఇలాంటి వ్యతిరేకత మొదలుపెట్టి ప్రచారమవుతోందని వెళుతుందని సీనియర్ నాయకులు అంటున్నారు.

కాంగ్రెస్ సీనియర్ల మౌనం దేనికి సంకేతం...?

అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించిన సీనియర్ నాయకులు పార్లమెంట్ ఎన్నికలలో కనిపించకపోవడం పట్ల కొన్ని విమర్శలు కూడా వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టించుకోకపోవడంతో స్థానిక డిసిసి అధ్యక్షులు పై కూడా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు కూడా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే సీనియర్లను, జూనియర్లను కలుపుకొని పోయే పరిస్థితి ఉండాలని, కొన్ని సామాజిక వర్గాలను కూడా దృష్టిలో పెట్టుకొని దూరం పెడుతున్నారని ప్రచారం కూడా ఉంది. అందుకే సీనియర్లు మాజీ మంత్రిని పార్టీలో చేర్చుకోవాలని ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలుస్తుంది. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి వ్యతిరేకంగా కొందరిని ఉసిగొల్పి ఆందోళన చేస్తున్నారు అనే ప్రచారం లేకపోలేదు.

చారి చేరినా కేడర్ లేదనే విమర్శలు..

మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలా చారి పార్టీలో చేరినా నిర్మల్ జిల్లాలో తనకు కేడర్ లేదనీ, కాంగ్రెస్ పార్టీలో చేరినా ఒరిగేదేంటని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో కేడర్ ఉన్న నాయకులను పార్టీలో చేర్చుకోవాలని, సీనియర్ నాయకులు సూచనలు పాటించకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో పార్లమెంటు ఎన్నికల తరువాత తెలుస్తుందని కొందరు సీనియర్లు వాపోతున్నారు.

మారుతున్న రాజకీయ సమీకరణలు...

కాంగ్రెస్ పార్టీలో మాజీమంత్రి చేరుతున్నాడు అన్న స్పష్టత ఇవ్వడంతో నిర్మల్ రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని తెలుస్తుంది. ఇప్పటివరకు చప్పచప్పగా ఉన్న రాజకీయం మరింత వేడి పుడుతుందని అంటున్నారు. ఇటు ప్రతిపక్షం అధికారపక్షంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఉండడం మరింత వేడి పుట్టించే మాట లు వస్తాయని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎన్ని మాటలు అన్నా డిసిసి అధ్యక్షులు ఒక్కనాడు కూడా ప్రెస్‌మీట్ పెట్టి మహేశ్వర్ రెడ్డి పై కౌంటర్ ఇవ్వలేదని ప్రచారం. మరి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత రాజకీయాలు సమీకరణాలు ఎలా మారుతాయో వేచి చూడాలి.

వినోద్‌రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీ య జనతా పార్టీ కీలక పాత్ర పోషించిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. బిజెపి మోడీ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని మంత్రి తెలిపారు. ఖమ్మం పార్లమెంటు బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం నగరంలో నిర్వహించిన రోడ్డు షోలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. సర్దార్ పటేల్ మైదానం నుంచి మయూరిసెంటర్ వరకు రోడ్డు షో నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నా, కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా కుంభకోణాలే జరిగాయని, మోడీ పదవి కాలంలో ఒక కుంభకోణం కూడా జరగలేదన్నారు. మోడీ ప్రభుత్వం చెప్పింది చేస్తుందని కశ్మీర్‌లో 370 యాక్ట్ తీసుకువచ్చి భారతదేశంలో కలిపిందని, అయోధ్యలో రామమందిరం నిర్మించిందన్నారు. ముస్లిం అయినా, క్రిస్టియన్ అయినా ఎవరైనా మహిళలను గౌరవిస్తూ త్రిబుల్ తలాక్ తెచ్చామన్నారు. యావత్ ప్రపంచం మొత్తం భారత దేశం ఏమి మాట్లాడుతుంది అని చూస్తుందన్నారు. 2014లో మోడీ ప్రభుత్వం రాక ముందు దేశ ఆర్థిక వ్యవస్థ 14వ స్థానంలో ఉందని ఇప్పుడు ఐదవ స్థానంలోకి వచ్చిందన్నారు. ఉక్రేయిన్, రష్యాల మధ్య యుద్ధం జరిగినప్పుడు అక్కడ మన విద్యార్థులను తీసుకురావడానికి రష్యా అధ్యక్షునితో చర్చలు జరిపి క్షేమంగా తీసుకువచ్చామన్నారు. ఆయుష్మాన్ భారత్ స్కీం తీసుకువచ్చి ప్రజలకు ఐదు లక్షల ఉచిత వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని తద్వారా తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. బిజెపి అభ్యర్థి వినోద్‌రావు ఎటువంటి మచ్చలేని డైనమిక్ అభ్యర్థి అని తెలిపారు. కమలం గుర్తుకు ఓటేసి వినోద్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి రాష్ట్ర నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ 'బస్సుయాత్ర' షెడ్యూల్ ఖరారు

ప్రజాపక్షం/హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 'బస్సుయాత్ర' షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 22 నుండి మే 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బస్సుయాత్రకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను బిఆర్ఎస్ కోరింది. ఈ మేరకు బస్సు యాత్రకు అనుమతి కోరుతూ బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవరెడ్డి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజును కలిసి శుక్రవారం లేఖను అందజేశారు.

బస్సు యాత్రకు పోలీసు సహకారం ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. కాగా ఈ యాత్రకు సంబంధించి బిఆర్ఎస్ ఇప్పటికే ఒక రోడ్ మ్యాప్‌ను సిద్ధంచేసుకున్నది. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగ్టాలని, అలాగే బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం

ప్రజాపక్షం
శనివారం, ఏప్రిల్ 20

మావోయిస్టులారా ! ఆలోచించండి !!

విప్లవమార్గం పట్ల అకుంఠిత విశ్వాసంతో నిష్కారణంగా ప్రాణత్యాగం చేయటం మావోయిస్టు విప్లవగ్రూపులకు చెందిన కార్యకర్తలకు కొత్త కాదు. కాని ఆరుదశాబ్దాల క్రితం అరుణ కెరటంగా ఎగిసిపడిన ఉద్యమం కాలక్రమంలో ఎన్ని చీలికలు పీలికలు అయినా, తుపాకీ గొట్టం ద్వారా విప్లవం అనే మావో సెటుంగ్ సిద్ధాంతాన్ని నమ్మి అడవులు ఆశ్రయించి పనిచేస్తున్న గ్రూపుల్లోకి ఇప్పటికీ కేడర్స్ చేరుతున్నారంటే ఈ 'భూస్వామ్య – పెట్టుబడిదారీ' పీడక వ్యవస్థలోని పీడన, అణచివేత, దోపిడీ, దౌర్జన్యాలు అందుకు కారణం. కాగా ప్రభుత్వాలు ఈ వాస్తవం తెలిసికూడా తెలియనట్లు నటిస్తూ మావోయిస్టు – నక్సలైట్ హింసను రాజ్యహింసతోనే అణచివేస్తామనే ప్రగల్భాలతో ఎన్‌కౌంటర్‌ల పేరుతో (వాటిలో నిజకన్నా బూటకంపాలే హెచ్చు). క్రూర నిర్మూలన చర్యలు చేబడుతున్నాయి. ఎన్ని ఆటుపోట్లు, ఎదురుదెబ్బలు తగిలినా ఉద్యమం సమసిపోలేదు. అందువల్ల అది వేళ్లూనుకొని ఉండటానికి కారణాలు అన్వేషించి వాటి ప్రాతిపదికలను నిర్మూలించాల్సిన ప్రభుత్వాలు హింసను హింసతోనే నిర్మూలించాలనే అవివేకమైన పట్టుదలను విడనాడటంలేదు. అలాంటి క్రమంలో మరో ఘోరకలి ఈనెల 16వ తేదీ మంగళవారంనాడు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం కాంకేర్ జిల్లా కల్పేర్ అటవీప్రాంతంలో ఎన్‌కౌంటర్‌లో 29మంది మావోయిస్టుల ప్రాణార్పణం. ఈ వార్త మానవత్వం, విప్లవోద్యమాల పట్ల అభిమానం లేదా సానుభూతి కలిగిన మనుషుల హృదయాలను కలచివేస్తుంది. ఈ సంవత్సరం జనవరి నుంచి పలు ఎన్‌కౌంటర్లలో దాదాపు 80మంది ప్రాణార్పణ చేశారని ఒక వార్త తెలుపుతోంది. ఈనెల 2న బీజాపూర్ జిల్లా పూజరాకాంకేర్ అడవుల్లో ఎన్‌కౌంటర్‌లో 13మంది మావోయిస్టులు హతులైనారు. భద్రతాదళాలను మాటువేసి చంపటమూ ఈ విప్లవకారుల కార్యక్రమమే. 2021 ఏప్రిల్‌లో 22మంది పారామిలటరీ సిపాయిలను,2023 ఏప్రిల్‌లో 10మంది జవాన్‌లను ఆ విధంగా చంపారు. సైన్యంలో సిపాయిలు పేద కుటుంబాలకు చెందినవారే, మావోయిస్టు కేడర్లూ అంతే.

లోతుగా సిద్ధాంత చర్చలు జరిపే మావోయిస్టు గ్రూపుల నాయకులకైనా విప్లవానికి స్వీయాత్మక కారణాలే సరిపోవు, వస్తుగత పరిస్థితులు కూడా ఉండాలన్న మార్క్సిజం బోధ తెలియదనుకోలేము? విప్లవం విజయవంతం కావాలంటే ముందు సాయుధ కేడర్స్ నడుస్తుంటే వేలసంఖ్యలో జనాలు వారిని అనుసరించే లాంగ్‌మార్చ్ లాంటి పరిస్థితులు ఉండాలని తెలియదా? లేదా అనేకదేశాల్లో విప్లవోద్యమాల వైఫల్యంనుండి, పొరుగుదేశం నేపాల్‌లో దశాబ్దాలపాటు సాగిన సాయుధ పోరాట అనుభవాలనుండి గుణపాఠాలు తీసుకోవలసిన పని లేదా? ఈ దారితప్పిన విప్లవోద్యమం భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఎంత చేటుచేసిందో ఒక్కసారి వెనక్కువెళ్లి ఆలోచించలేరా?

ప్రపంచ విప్లవమార్గంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సైద్ధాంతిక విభేదాలు పెరిగి పెద్దవైన 1960దశకం నుంచి ఈనాటివరకు కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్ని చీలికలు, పీలికలో కదా! ఎన్ని దేశాల్లో కమ్యూనిస్టుపార్టీలు ఎంత రక్తపాతానికి గురయ్యాయో కదా! మావో సె టుంగ్ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి చేసిన మేలుకన్నా కీడే ఎక్కువంటే మావోయిస్టులకు ఆగ్రహం రావచ్చు. కాని ఒక్కసారి నింపాదిగా భారత కమ్యూనిస్టు ఉద్యమానికి జరిగిన చేటు గూర్చి పునరాలోచించండి. 1964లో పార్టీని చీల్చిన గ్రూపు (సిపిఐఎం) నుండి సాయు పోరాట బోధనలను విశ్వసించినవారు ఆ పార్టీని వీడివెళ్లటం, ఇంతలో నక్సల్బరీ నుంచి రైతాంగ సాయుధ విప్లవ పంథా ఆకర్షణీయం కావటం, వేలాదిమంది మెరికల్లాంటి యువ కార్యకర్తలు, విద్యాధికులు రాజ్యహింసకు బలికావటం మన కళ్లెదుట చరిత్రే. విప్లవోద్యమం విప్లవ పరిస్థితితోపాటు రాజ్య సైనిక బలాన్ని కూడా అంచనా వేయాలి. అలా కాకుండా కొండను ఢీ కొడితే తలలు పగులుతాయి. ఇప్పుడు జరుగుతున్నది అదే. అందువల్ల నిషిద్ధ జాబితాలోని మావోయిస్టు గ్రూపులు, అలాగే బయటపనిచేస్తున్న అనేక కమ్యూనిస్టు గ్రూపులు తమ ఆయుధంగా చెప్పుకునే 'ఆత్మవిమర్శ' చేసుకోవాలి. కమ్యూనిస్టు ఉద్యమ పునరేకీకరణే భారత ప్రజాతంత్ర విప్లవానికి మార్గదర్శి కాగలుగుతుంది; దోపిడీకి, పీడనకు గురవుతున్న కోట్లాదిమంది బడుగు బలహీన శ్రామిక శక్తులకు ఆశాజ్యోతి కాగలుగుతుంది.

రెడ్ శాల్యూట్ టు కామ్రేడ్ లెనిన్

ఏప్రిల్ 22 లెనిన్ జన్మదినోత్సవాన్ని మనం వేడుకగా జరుపుకుంటున్నాం. మార్పు అనే దానిని మనకు పరిచయం చేసిన వ్యక్తి ఆయన. యావత్ సృష్టికి అదే చరమ స్థితి. దానికి అంతంలేదు, అది దానికదిగా పునరావృతం కాదు. పాతదానితోపాటు, అలాగే కొత్తదానితో పాటు కూడా ప్రయాణించే దశలుంటాయి, అంతే. పాతది విస్మృతిలోకి మసకబారుతూ వుంటే, కొత్తగా ఆధిపత్యంలోకి వస్తుంటుంది. అయితే సామాజిక – ఆర్థిక శక్తులు ఎప్పటివలె రూపొందుతూ ఉంటాయి. ప్రస్తుతమున్న కొత్తది ఎప్పటికీ అలాగే కొత్తగా ఉండదు, సరికొత్త శక్తులు దాని స్థానంలోకి వస్తుంటాయి.

మనదేశం అందుకు ప్రామాణిక ఉదాహరణ. సామ్రాజ్యవాద యుగంలో పెట్టుబడిదారీ విధానం అదుపు చేయబడుతుంది. అది క్షీణిస్తున్న పెట్టుబడిదారీ విధానం సహజ లక్షణం; లెనిన్ ఊహించిన వాస్తవం కూడా. అది మార్క్సిజం సిద్ధాంతాన్ని సంపద్వంత్వం చేసింది.

మనం 21వ శతాబ్దంలో ఉన్నాం. శాస్త్ర, సాంకేతిక విప్లవంలో సరికొత్త వాస్తవికతను అది ప్రతిబింబిస్తున్నది. కొత్త అన్వేషణలు, భావాలతో దాని యావత్ పునాది మార్పుకు గురవుతున్నది. అయితే అందులోని విప్లవాత్మక వస్తువు లెనిన్ వక్కాణించినట్లే ఉంది. ఆయన నిర్వచించినట్లు సామ్రాజ్యవాదం ముందుగా గుత్తపెట్టుబడిదారీ విధానం, పరాన్నభుక్కు వ్యవస్థ క్షీణిస్తూ ఉంటుంది, చావుకు దగ్గరపడుతుంటుంది కూడా. సామ్రాజ్యవాద వస్తువుతత్వం పోటీ కోల్పోవటంలో ఉంటుంది. అది కార్టల్స్, సిండికేట్‌లు, ట్రస్టులుగా వ్యక్తీకరణ పొందుతుంది. ఉత్పత్తి కేంద్రీకరణ పెట్టుబడిదారుల సంఘాలు ఏర్పడటానికి సహాయపడింది. బ్యాంకులు పారిశ్రామిక సంస్థల్లో చేరి గుత్తపెట్టుబడిదారీకరణలో భాగమైనాయి. ఇక్కడ ద్రవ్యపెట్టుబడి గుత్తపెట్టుబడిదారీ పారిశ్రామిక బ్యాంకు పెట్టుబడిగా ప్రవేశిస్తుంది. గుత్తుపెట్టుబడిదారీ పారిశ్రామిక పెట్టుబడి తన సొంత ఆర్థిక నియమాలు వినియోగించి ప్రపంచ మార్కెట్‌పై సైతం ఆధిపత్యం చేబడుతుంది. అది దానిపై పెత్తనం మాత్రమే చేయదు, దాన్ని విభజిస్తుంది కూడా. అదీ సామరస్యంగా, ప్రత్యేకించి వారి మధ్యనే చేబడుతుంది.

లెనిన్‌ను విస్మృతిలోకి నెట్టటం ఎన్నడూ సాధ్యం కాదు. ఇంతకు ముందు వస్తువుల రవాణాలాగా ఇక్కడ పెట్టుబడి ఎగుమతి వస్తుంది. ద్రవ్యపెట్టుబడి ప్రముఖ లక్షణాల్లో అదొకటి. ప్రపంచాన్ని ఆర్థికంగా, భౌగోళిక – రాజకీయంగా విభజించటంతో కూడా దానికి సంబంధం ఉంది. అది ఆసియా సహా ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం అత్యున్నత దశ.

ద్రవ్యపెట్టుబడి దురాగతాలను – విస్తృతంగా వ్యాపించిన నిరుద్యోగం, పెరుగుతున్న దారిద్ర్యం, ఆకలి, పెరుగుతున్న ఆత్మహత్యలకు దారితీస్తున్న అన్ని రకాల కడగండ్లలో నేడూ చూడవచ్చు. కార్మికులు గరిష్ట శ్రమకు కనీస వేతనాలతో కొత్తరకం బానిసలవుతున్నారు. రెండోవైపున, బాధాకరమైన అరాచకానికి బాధ్యులైనవారికి అధికారంలో ఉన్నవారు సహాయపడుతున్నారు.

ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా రాజకీయమవుతుందో చెప్పటానికి కూడా మన దేశం ఉదాహరణ. 1988లో వస్తువుల వాణిజ్య సంస్థగా ప్రారంభమైన అదానీ గ్రూపు ఇవాళ భారతదేశపు అతిపెద్ద మౌలిక వసతుల కల్పన సంస్థల కలయికగా అభివృద్ధి చెందింది. ఇవాళ రేవులు, సెజ్‌లు, రహదారులు, విమానాశ్రయాల నుండి ఇంధనం, గ్యాస్, వ్యవసాయ వస్తువ్యాపారాలు, గోదాములు ఇలా ఎన్నైనా దానికింద ఉన్నాయి.

అదానీ ఆర్థిక అదృష్టాల్లో విలక్షణమైన వృద్ధి నరేంద్రమోదీ రాజకీయ అదృష్టాల పెరుగుదలతో మాత్రమే పోల్చదగింది. వాస్తవానికి ఇద్దరూ ఒకే కాలంలో అత్యంత సన్నిహిత సహకారంతో ఎదుగుదలలోకి వచ్చారు. గుత్తపెట్టుబడిదారీ ద్రవ్యపెట్టుబడి చాకచక్యాలకు భారత్ ఉదాహరణ అవుతున్నది. అదానీవలె ముఖేశ్ అంబానీ ఇవాళ భారత్‌లో కనీవినీ ఎరుగని ఆర్థిక శక్తిని అనుభవిస్తున్నారు. వారితో సమఉజ్జీకావాలని బహుశా ఏ పారిశ్రామిక సంస్థ కోరుకోదు. అంబానీ కచ్చితంగా ధగధ్ధాయమయ పథనిర్దేశకుడు. తనకు ప్రోగు పడిన శక్తి అతనికి తెలుసు. తన ఆర్థిక 'శక్తి' వల్లనే ముఖేశ్ అంబానీ ఈనాడు మనదేశ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థపై ఎంతో అజమాయిషీ చెలాయించగలుగుతున్నాడు.

పారిస్ స్కూలు ఆఫ్ ఎకనామిక్స్ అండ్ వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్

ఏప్రిల్ 22, బోల్షివిక్ విప్లవ సారధి లెనిన్ జయంతి
(జననం :22, ఏప్రిల్ 1870 మరణం:21, జనవరి1924)

రూపొందించిన పత్రం ఇలా చెబుతోంది : "2022–23 నాటికి, అగ్రస్థానంలోని ఒక శాతం మంది ఆదాయం, సంపద వాటాలు (22.6 శాతం, 40.1శాతం) తమ అత్యున్నత చారిత్రక స్థాయిల్లో ఉంటాయి. దక్షిణాఫ్రికా, బ్రెజిల్, అమెరికాలకన్నా హెచ్చుస్థాయిలో ఉంటాయి." ఆసియాకు చెందిన ఇద్దరు అత్యంత సంపన్నులు – రిలయెన్స్ ఇండస్ట్రీస్ ముకేశ్ అంబానీ, అదానీ గ్రూపుకు చెందిన గౌతం అదానీ ఇరువురూ భారతీయులు. భారత్‌కు చెందిన 10,000మంది కుబేరుల సగటు సంపద రూ.22.6 బిలియన్‌లు. "భారతదేశ ఆధునిక బూర్జువావర్గం నాయకత్వంలోని 'బిలియనీరుల రాజ్యం' వలసవాద శక్తులు నాయకత్వం వహించిన బ్రిటీష్ రాజ్యంకన్నా మరింత అసమమైనది" అని ఆ పత్రం పేర్కొన్నది.

'భారతదేశంలో ఆదాయం, సంపద అసమానత, 2022–23: బిలియనీర్‌ల రాజ్యం ఎదుగుదల' శీర్షికతో ఇటీవల ప్రచురించబడిన మరొక పత్రం ఇలా చెప్పింది : 2014–15 మరియు 2022–23 మధ్యకాలంలో అగ్రస్థాయిలో అసమానత పెరుగుదల ముఖ్యంగా సంపద కేంద్రీకరణ విషయంలో ప్రత్యేకించి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2014లో పెద్దపెద్ద వాగ్దానాలు చేసినప్పటికీ, ఒక్కటీ నెరవేర్చలేదు. ఆయన పదేళ్ల అధికారంలో విశేషం ఏమంటే సంపన్నులు, గ్రామీణ పేదల మధ్య వ్యత్యాసం పెచ్చుపెరిగింది.

మోదీ ప్రభుత్వం నేడు విశృంఖలమైన అధికార కేంద్రీకరణకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, అదానీ – అంబానీ సామ్రాజ్యం కనీవినీ ఎరుగని రీతిలో సంపద కేంద్రీకరణకు ప్రతిరూపంగా ఉంది. ఆ విధంగా ఆవిర్భవించిన ఆశ్రిత పక్షపాతం మోదీ ప్రభుత్వాన్ని అతి సంపన్నుల ప్రభుత్వంగా, అతి సంపన్నుల చేత ప్రభుత్వంగా, అతి సంపన్నులకోసం ప్రభుత్వంగా తయారు చేసింది. భారతదేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థలపై ఈ ఉడుంపట్టును బద్దలుకొట్టటం ఇప్పుడు భారతదేశంలో ప్రజాస్వామ్యం మనుగడకు ముందు షరతు.

> బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన లెనిన్, శ్రామిక ప్రజాబాహుళ్యం కలలను వాస్తవం చేయటానికి ప్రయత్నించారు. ఆయన మనకు బహుమతిగా ఇచ్చిన అనుభవంనుండి మనం ఇప్పటికీ పాఠాలు తీసుకుంటున్నాం. ఆయన వ్యవస్థకు భాష్యం చెప్పారు, మన ప్రపంచ దృక్పథాన్ని రూపొందించుకునే మార్గాలను మనకు చూపారు. సిద్ధాంతం, ఆచరణ రెండింటినీ నిర్దిష్టపరిచిన వ్యక్తి ఆయన. మార్క్స్ రచనలను విశ్లేషిస్తూ, గతితార్కికత మన సిద్ధాంతం, సోషలిజం మన ఆచరణ అని ఆయన చెప్పారు. ఆయన ప్రాథమికంగా ఒక శాస్త్రవేత్త, తత్త్వవేత్త, విప్లవకారుడు. ఆయన విశ్లేషణాత్మకత రీతి ఆ విధంగా రూపొందింది.

బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన లెనిన్, శ్రామిక ప్రజాబాహుళ్యం కలలను వాస్తవం చేయటానికి ప్రయత్నించారు. ఆయన మనకు బహుమతిగా ఇచ్చిన అనుభవంనుండి మనం ఇప్పటికీ పాఠాలు తీసుకుంటున్నాం. ఆయన వ్యవస్థకు భాష్యం చెప్పారు, మన ప్రపంచ దృక్పథాన్ని రూపొందించుకునే మార్గాలను మనకు చూపారు. సిద్ధాంతం, ఆచరణ రెండింటినీ నిర్దిష్టపరిచిన వ్యక్తి ఆయన. మార్క్స్ రచనలను విశ్లేషిస్తూ, గతితార్కికత మన సిద్ధాంతం, సోషలిజం మన ఆచరణ అని ఆయన చెప్పారు. ఆయన ప్రాథమికంగా ఒక శాస్త్రవేత్త, తత్త్వవేత్త, విప్లవకారుడు. ఆయన విశ్లేషణాత్మకత రీతి ఆ విధంగా రూపొందింది.

మన రాజ్యాంగం, మిశ్రమ సంస్కృతి, లౌకిక ప్రజాస్వామ్యం, ఇంకా ఆ పైన కాపాడుకునే మన పోరాటానికి ఆయన రచనలు, బోధనలు, విశ్లేషణాత్మకరీతి ప్రాసంగికత కలిగి ఉన్నాయి. భారతదేశంలో వామపక్ష ఉద్యమం నిర్మాణానికి, మతోన్మాద ఫాసిజం ముప్పును ఎదుర్కొనేందుకు కూడా అవి తోడ్పడతాయి. మరో మాటలో చెప్పాలంటే, మార్క్సిజం శాస్త్రాన్ని అవగాహన చేసుకునే దిశలో లెనిన్ చేసిన దోహదాలకు ప్రాతిపదిక మార్పుచెందుతున్న పరిస్థితుల శాస్త్రీయ విశ్లేషణ. అందువల్ల లెనినిజంలోని స్పష్టత, పుష్టి, ప్రాసంగికత దాన్ని సర్వకాలాలకూ ఉపయుక్తం చేస్తున్నది.

(న్యూఏజ్ (సంపాదకీయం)
ఏప్రిల్ 21–27, 2004

అంతుచిక్కని కణం కోసం శ్రమించిన అన్వేషి

సుమారు 1300కోట్ల ఏళ్ల క్రితం ఓ మహా విస్ఫోటంతో ఈ విశ్వం మొత్తం ఆవిర్భవించిందని శాస్త్రవేత్తలు చాలా మంది అంగీకరించే సిద్ధాంతం. అయితే ఈ మహా విస్ఫోటం కచ్చితంగా ఎలా జరగింది? అణువులు, పరమాణువులు ఎలా పుట్టుకొచ్చాయి?ఆ తరువాతి క్రమంలో నక్షత్రాలు, గ్రహాలు ఎలా ఏర్పాడ్డాయి అన్నది ఇప్పటికీ స్పష్టత లేని అంశం. 1964లో పీటర్ హిగ్స్ మరో ఐదుగురు శాస్త్రవేత్తలతో కలిసి విశ్వ ఆవిర్భావ క్రమానికి సంబంధించి ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాధించారు.

కణాలన్నింటికీ ద్రవ్యరాశిని సమకూర్చే కణం ఒకటి ఉందని ఆయన ప్రతిపాదించారు. విశ్వవ్యాప్తమైన ఒక క్షేత్రంలో (హిగ్స్ ఫీల్డ్‌లో కదులుతూ ఈ బోసాన్ ఇతర కణాలకు ద్రవ్యరాశిని అందిస్తుందన్న ప్రతిపాదనపై హిగ్స్ తోపాటు అనేక ఇతర శాస్త్రవేత్తలు కూడా పరిశోధన చేశారు.

'దైవకణం' లేదా 'హిగ్స్‌బోసన్' సిద్ధాంతంతో విస్తృత పరిశోధనలు చేసిన ఆయన ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఎలక్ట్రాన్, క్వార్క్, కణానికి, విశ్వానికి ద్రవ్యరాశి ఎలా వచ్చిందో తన పరిశోధనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారు. భౌతిక శాస్త్రంలో ఎన్నో చిక్కుముడులు విప్పిన ఆయన 1964లో బోసన్ కణం ఉనికిని తన సిద్ధాంతాల ద్వారా తెలియజేశారు. 2012లో యూరోపియన్ ఆర్గనేజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసెర్చ్‌లోని లార్జ్ హ్యాడన్ కొల్లాయిడర్‌లో దైవకణంపై ప్రయోగాలు చేశారు. ఆ ఫలితాల ఆధారంగా అర శతాబ్దానికి ముందే హిగ్స్ రూపొందించిన సిద్ధాంతాన్ని, బోసన్ కణం ఉనికిని శాస్త్రవేత్తలు నిర్ధరించారు. తన సిద్ధాంతానికి బెల్జియన్ భౌతికశాస్త్రవేత్త ఫ్రాంకోయిస్‌తో కలిసి ఆయన 2013లో నోబెల్ బహుమతి అందుకున్నారు. కాగా, ఈ ప్రయోగాల సమయంలో హిగ్స్‌కు మరికొంతమంది శాస్త్రవేత్తలు తమ సహాయసహకారాలు అందించారు.

పీటర్ వేర్ హిగ్స్ 1929 మే 29న ఇంగ్లాండ్‌లోని న్యూకాజిల్ అపాన్ ట్రైన్‌లో జన్మించారు. తండ్రి బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి)లో సౌండ్ ఇంజినీర్‌గా పనిచేశారు. పీటర్ హిగ్స్‌కు తొలుత రసాయన శాస్త్రంలో ఆసక్తి ఉండేది. అందులోనే సైంటిస్ట్ కావాలని భావించారు. కానీ, ల్యాబ్‌లో తాను నిస్సహాయంగా ఉంటున్నానని గమనించిన ఆయన తన లక్ష్యాన్ని సైద్ధాంతిక భౌతిక శాస్త్రంవైపు మళ్లించారు. అలా హిగ్స్ ఈ రంగంలో విశేష కృషి చేసి ఓ గొప్ప దిగ్గజ భౌతిక శాస్త్రవేత్తగా మారారు. లెడర్‌మాన్ మొదట కొత్త కణానికి 'గాడ్‌మ్యాన్ పార్టికల్'గా సూచించాలని భావించారు. తర్వాత దైవ కణం అని పేరు పెట్టారు.

హిగ్స్ 1983లో ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీగా, 1991లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ ఫెలోగా ఎన్నికయ్యారు . అతనికి 1984లో రూథర్‌ఫోర్డ్ మెడల్ మరియు ప్రైజ్ లభించాయి. అతను 1997లో బ్రిస్టల్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డిగ్రీని అందుకున్నారు . 2008లో అతను పార్టికల్ ఫిజిక్స్‌లో చేసిన కృషికి స్వాన్సీ విశ్వవిద్యాలయం నుండి గౌరవ ఫెలోషిప్ అందుకున్నాడు. హిగ్స్ 94 సంవత్సరాల వయస్సులో ఈ నెల 8న ఎడిన్‌బర్గ్‌లోని ఇంట్లో అనారోగ్యంతో మరణించారు.

(ఇటీవల పీటర్ హిగ్స్ మృతి చెందిన సందర్భంగా)

ఎం. రాం ప్రదీప్
9492712836

అక్రమార్జనలే పెట్టుబడులు.. ఎన్నికల్లో భారీగా ఖర్చులు

రాజకీయాలు వ్యాపారంగా మారిన నేపథ్యంలో, ఎన్నికల కోసం అభ్యర్థులు కోట్లకు కోట్లు గుమ్మరిస్తున్నారు. ఎన్నికైతే, అంతకు పది రెట్లు అధికంగా సంపాదించవచ్చన్నది చాలా మంది నాయకుల ఆలోచన. పదేళ్ల క్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రాజకీయాల్లో పెట్టుబడిదారీ విధానం వేళ్లూనుకుంటున్నది. ప్రాంతీయ... జాతీయ అనే తేడా లేకుండా దాదాపు అన్ని రాజకీయ పార్టీలదీ ఇదే తోవ. అయితే, వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకోవాలని కలలు కంటున్న బిజెపి ఈ జాబితాలో నంబర్ వన్ స్థానంలో ఉంది. ఎలక్టోరల్ బాండ్ల పథకం (ఇబిఎస్) ప్రవేశపెట్టి, కోట్లాది రూపాయలు రాబట్టుకున్న ఆ పార్టీ, మిగతా పార్టీల కంటే భారీగా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఇబిఎస్‌ను రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సుప్రీం కోర్టు రద్దు చేసినప్పటికీ, కార్పొరేట్ దిగ్గజాల అండదండలతో బిజెపి ఆర్థికంగా బలంగానే ఉంది. ఎంత ఖర్చుకైనా వెనుకాడబోదన్నది జగమెరిగిన సత్యం. అందుకే, గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికల వ్యయం చాలా ఎక్కువగా ఉంటుందని పరిశీలకుల అంచనా. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఖర్చు ఈసారి ఎన్నికల్లో రూ. 1.2 లక్షల కోట్లు (14.4 బిలియన్ డాలర్లు) కంటే ఎక్కువ ఖర్చు చేయబోతున్నారని అంటున్నారు.

2017లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల వ్యవస్థ, కార్పొరేషన్లతో సహా దాతలు రాజకీయ పార్టీల పేర్లను బహిరంగపరచకుండానే ప్రభుత్వ నియంత్రిత బ్యాంకుల నుంచి సాధనాలను కొనుగోలు చేసేందుకు అనుమతించింది.

ఈ వ్యవస్థ అవినీతిని, మనీలాండరింగ్‌ను సులభతరం చేసిందని, రాజకీయ పార్టీలకు ఎవరు నిధులు సమకూరుస్తున్నారనే విషయంలో ప్రజలకు ఎలాంటి సమాచారం లేకపోవడం దారుణమని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. సుప్రీం కోర్టు తీర్పుతో ఈ పథకం రద్దయింది. కానీ, బిజెపి ఖాతాల్లోకి అప్పటికే చేరుకున్న డబ్బు పదిలంగానే ఉంది. ఈ విషయాన్ని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ తన నివేదికలో పేర్కొంది. అభ్యర్థులు సుమారు 600 బిలియన్ రూపాయలు (7.2 బిలియన్ డాలర్లు) ఖర్చు చేసినప్పుడు, 2019 కంటే ఈసారి లోక్‌సభ ఎన్నికలకు రెట్టింపు ఖర్చు అవుతుందని ఆ నివేదిక పేర్కొంది. ఈ మొత్తాన్ని దేశంలోని 968 మిలియన్ల అర్హులైన ఓటర్లతో సగటును గణిస్తే, ప్రతి ఒక్కరికి దాదాపు 1,240 రూపాయలకు లేదా ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గానికి దాదాపు 2.2 బిలియన్ రూపాయలకు సమానమవుతుంది. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నందున ఎన్నికలకు ఎక్కువ ఖర్చు అవుతుంది. సోషల్ మీడియా, ఇతరత్రా ప్రచార ప్రచారాల ఖర్చులతోపాటు ప్రయాణ ఖర్చు లు పెరగడం వల్ల ఎన్నికల వ్యయం భారీగా పెరిగిపోతున్నది. నిజానికి ఈ గణాంకాలు భారతీయ ఎన్నికల ప్రచారాల్లో విస్తృతంగా ఉన్న అనధికార చెల్లింపులను పరిగణలోకి తీసుకోలేదు. ఓటర్లను ప్రలోభ పెట్టుందుకు చేస్తున్న ఖర్చులు కూడా జత కలవడం లేదు. భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) నిర్దేశించిన మొత్తాలంటే ప్రతి పార్టీ... ప్రతి అభ్యర్థి అధికంగా ఖర్చులు చేయడం కొత్తే కాదు. ఆయా రాష్ట్రాలను అనుసరించి, లోక్‌సభ ఎన్నికల్లో ఒక అభ్యర్థి గరిష్టంగా 75 నుంచి 95 లక్షల రూపాయలను మించి ఖర్చు చేయడానికి వీల్లేదు. కానీ, వాస్తవ ఖర్చులకు, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మొత్తాలకూ ఎక్కడా పొంతన ఉండదు. వివిధ నివేదికల ప్రకారం, చాలా మంది అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా సైకిళ్ల నుండి ఫోన్లు వరకు, మేకల వరకు నగదు వరకూ 'బహుమతులు', 'కానుకలు' ఇవ్వడం ఆనవాయితీగా మారింది.

నల్లధనం మార్కెట్‌లో విచ్చలవిడగా పారుతుంది. అభ్యర్థుల ఖర్చుపై ఇసిఐ విధించిన పరిమితి ఏమాత్రం ప్రభావవంతంగా లేదు. ఇక్కడ చట్టాలు సక్రమంగా అమలు కావు. అధికారికంగా చూపుతున్న మొత్తాల కంటే కొన్ని రెట్లు అధికంగా అభ్యర్థులు ఖర్చు చేస్తున్నారు. మితిమీరుతున్న ఈ వ్యయంపై ఇసిఐ మరింత కఠినంగా వ్యవహరిస్తే, పరిస్థితి కొంత వరకైనా మెరుగుపడుతుంది. ధన బలంతో గెలిచే పార్టీలు రాజకీయ వ్యాపారం చేయకుండా ప్రజా సేవ చేస్తాయా? దేశాన్ని ఉద్ధరిస్తాయా?

లేఖ

రాష్ట్ర భద్రతా కమిషన్, పోలీస్ కంప్లైంట్ అథారిటీ ఏర్పాటు చేయాలి

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పోలీసు బలగాల స్వతంత్రత ప్రభావాన్ని నిర్ధారించే దిశగా తెలంగాణ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థలో సంస్కరణలు అమలు పరచ వలసినదిగా పలు ప్రజా సంఘాలు ముఖ్యమంత్రిని కోరడమైనది . రాష్ట్ర భద్రతా కమిషన్ మరియు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలలో రాష్ట్ర పోలీసు ఫిర్యాదు అథారిటీల స్థాపనకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాలు పోలీసు బలగాల స్వతంత్రత ప్రభావాన్ని నిర్ధారించే దిశగా కీలకమైన దశలు. సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, తెలంగాణాలో రాష్ట్ర భద్రతా కమీషన్ కేవలం కోర్టు అవసరాలను తీర్చడానికి, ఆ తర్వాత ఎటువంటి గణనీయమైన పనితీరు లేకుండా హడావుడిగా ఏర్పాటు చేయబడిం ది. ఇది చట్టం రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా పోలీసు బలగాలు పని చేసేలా పర్యవేక్షణను అందించడానికి నిర్ధారించడానికి ఉద్దేశించిన అటువంటి కమిషన్‌ల ప్రయోజనాన్ని దెబ్బతీస్తుంది. రాష్ట్ర భద్ర తా కమిషన్ సమావేశమై న్యాయస్థానం ఆదేశానుసారం తన బాధ్యతలను నిర్వర్తించడంలో వైఫల్యం, పోలీసు వ్యవస్థలో అర్థవంతమైన సంస్కరణ లను అమలు చేయడంలో గత ప్రభుత్వానికి నిబద్ధత లేకపోవడాన్ని ప్రతిబింబిస్తుంది.

పోలీసు వ్యవస్థలోని వ్యవస్థాగత సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మరింత జవాబుదారీ యంత్రాంగాలు రాజకీయ సంకల్పం యొక్క అవసరాన్ని కూడా ఇది నొక్కి చెబుతుంది. జిల్లా రాష్ట్ర స్థాయిలలో పోలీస్ కంప్లైంట్ అథారిటీల ఏర్పాటుకు సంబంధించి సుప్రీంకోర్టు నుండి వచ్చిన ఆదేశాలు పోలీసు అధికారులపై ఫిర్యాదులను పరిష్కరించడానికి జిల్లా స్థాయిలో, పోలీస్ కంప్లైంట్ అథారిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు ఉన్న అధికారులపై ఫిర్యాదులను నిర్వహిస్తుంది. ఈ అధికారానికి రిటైర్డ్ జిల్లా జడ్జి నేతృత్వం వహించాలని ప్రతిపాదించబడింది, ఇది ఫిర్యాదుల నిర్వహణలో స్వతంత్రత నిష్పాక్షికత స్థాయిని నిర్ధారిస్తుంది. జిల్లాలో పోలీసు సిబ్బంది అవినీతి, దోపిడీ, భూమి/ఇళ్ల కబ్జా లేదా తీవ్రమైన అధికార దుర్వినియోగానికి సంబంధించిన ఏవైనా సంఘటనలపై అధికార యంత్రాంగం ప్రధానంగా దృష్టి సారిస్తోంది.

అదే విధంగా, రాష్ట్ర స్థాయిలో, పోలీసు సూపరింటెండెంట్ అంతకంటే ఎక్కువ స్థాయి అధ

పార్లమెంటు ఎన్నికల నిబంధనలపై ప్రత్యేకనిఘా

ఓటింగ్ శాతం పెంచేందుకు తగిన చర్యలు

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి: లోక్‌సభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, అందుకు కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఎన్నికల నిబంధనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కరీంనగర్ రిటర్నింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 5 జిల్లాల నుంచి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలుండగా 42 మండలాలున్నాయని తెలిపారు. అందులో జనాభా 23,76,00 ఉండగా 17,92,000 మంది ఓటర్లున్నారని తెలిపారు. మొత్తంగా 7 అసెంబ్లీ పరిధిలో 2194 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిజిస్టర్డ్, అన్ రిజిస్టర్డ్ పార్టీలకు సంబంధించి ఈ నియోజకవర్గంలోని పది మంది సంతకాలతో కూడిన నామినేషన్ దాఖలు చేసుకోవాల్సి ఉంటుందని, నేషనల్ పార్టీకి అయితే ఒకరి సంతకం సరిపోతుందన్నారు. డిపాజిట్ పరంగా జనరల్ అభ్యర్థులకు రూ.25 వేలు, ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్‌కు రూ.12500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపి అభ్యర్థి పోటీ చేసేందుకు వ్యయం రూ.95 లక్షలుగా ఎన్నికల సంఘం నిర్ణయించిందని, నామినేషన్ దాఖలు చేసే ముందు ఇండిపెండెంట్ బ్యాంకు అకౌంట్‌తో పాటు అఫిడవిట్ సమర్పించాలన్నారు. ఎటువంటి ఖర్చులైనా రూ.50వేల నగదు మాత్రమే వినియోగించాలని, ఆ పై నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా ఉల్లంఘన జరిగితే నేరుగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగితే సివిజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియోలతో ఫిర్యాదు చేయవచ్చని, కంట్రోల్ రూం ద్వారా ఫిర్యాదులు అందించచ్చని చెప్పారు. ఇప్పటి వరకు 68 ఫిర్యాదులు రాగా స్పందించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోటీ చేసే అభ్యర్థులు క్యాంపెయిన్‌లు, ర్యాలీల కోసం సువిధ పోర్టల్ ద్వారా 48 గంటల ముందే అనుమతి తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 118 ధరఖాస్తులు రాగా 105 అనుమతులిచ్చామన్నారు. వివిధ స్కూల్స్, కళాశాలలు, పోటీల ద్వారా స్వీప్ అవగాహన చేపట్టి ఇప్పటి వరకు కొత్తగా 18–19 సంవత్సరాల యువ ఓటర్లు 46,042 మంది నమోదు చేసుకుని ఓటు వేయబోతున్నారని చెప్పారు. 85 వయస్సు పైగా వృద్ధులు 13200 మంది ఉండగా వారి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించామన్నారు. అదేవిధంగా 41450 మంది వికలాంగుల సౌకర్యార్థం తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. మే 2న తుది ఓటర్ల జాబితాను అన్ని పార్టీలు, అభ్యర్థులకు అందజేస్తామన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తంగా 5500 మంది సిబ్బంది పనిచేస్తున్నారని, 8552 ఈవీఎం యూనిట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గత ఎంపి ఎన్నికల్లో 69.4 శాతం పోలింగ్ జరిగితే ఈ సారి 75 శాతం లక్ష్యంగా అంచనావేసి కృషి చేస్తామన్నారు. అత్యవసర విధులు నిర్వహించే 15 వేల మందికి, దాదాపు 12 వేల మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు 12డి ఫాం ద్వారా ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని నియమించాలి

ఎఐస్ఎఫ్ జిల్లా నాయకుడు వెంకట్ డిమాండ్

ప్రజాపక్షం / నేరేడుచర్ల: రాష్ట్రంలో పలు శాఖలతో పాటు విద్యాశాఖను కూడా సిఎం రేవంత్‌రెడ్డి వద్ద ఉంచుకోవడం వలన రాష్ట్ర వ్యాప్తంగా విద్యావ్యవస్థపై సమీక్షలు జరగకపోవడంతో రెసిడెన్షియల్ పాఠశాలల్లో, కళాశాలల్లో కలుషిత ఆహారం, ఆత్మహత్యలతో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ప్రజాపాలనకు నిదర్శనమని ఎఐస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ అన్నారు. శుక్రవారం పట్టణంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి రాబోయే విద్యాసంవత్సరం నుండి అయినా విద్యావ్యవస్థపై సమీక్షలు నిర్వహించి ఎటువంటి చిన్న పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించి కెజి టు పిజి నాణ్యమైన విద్య అందించి విద్యార్థులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు రెడ్డిపల్లి వినయ్, దాచేపల్లి నరేష్, రాకేష్ పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

రూ.16 లక్షల విలువగల 20 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

ప్రజాపక్షం / నల్లగొండ: జిల్లాలో వరుస దొంగతనాలకు అలవాటుబడిన అంతర్రాష్ట్ర నేరస్తుడిని అరెస్ట్ చేసి సుమారు 16 లక్షల 24 వేల విలువ గల 20 తులాల 3 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్ రాజు తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరస్థుల వివరాలను వెల్లడించారు. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 4న మౌర చంద్రశేఖర్ ఊరికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో 50 వేల రూపాయలు దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టి శుక్రవారం ఉదయం పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయవాడ బొంబాయి కాలనీకి చెందిన దేవరకొండ రాంబాబు అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా ఇటీవల పట్టణంలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. పై నేరస్తుడు గతములో రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో దొంగతనము చేసి, జైలు జీవితం గడపడం జరిగిందని తెలిపారు. చివరగా గుంటూరులో చేసిన దొంగతనాలకు గాను పట్టుబడగా ఒక సంవత్సరం పాటు జైలులో ఉండి గత జనవరి నెలలో బయటికి వచ్చి మరలా తన దొంగతనం అలవాటు మానుకోకుండా మిర్యాలగూడలో చేసిన దొంగతనంలో పట్టుబడటం జరిగిందన్నారు. పట్టణంలో వరుసగా 6 దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. దొంగతనం చేసిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని నేరస్థున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో సిఐజి సుధాకర్, ఎస్ఐ యం రవి కుమార్, ఫింగర్ ప్రింట్స్ ఎఎస్ఐ శివ, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఎన్. శ్రీను, పి.నాగరాజు, మధు, సిబ్బంది ఉన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాపక్షం / నార్కట్‌పల్లి : ఈ వేసవిలో కరువు ఛాయలు కనపడుతున్న నేపథ్యంలో వేసవి కాలంలో నీటి ఎద్దడికి పై తగుచర్యలు చేపట్టిన్నట్లు నార్కట్ పల్లి ఎంపిడిఒ ఉమేష్‌చారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో వేసవి కాలనీకి మంచి నీటి సరఫరా, శానిటేషన్ విషయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో నీటి సరఫరా బోర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంచామని, అంతేకాకుండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 155 బోర్లతో పాటు మరో 45 అద్దెకు బోర్లను వినియోగిస్తున్నట్లు ఆయన వివరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి

రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం

ప్రజాపక్షం / సూర్యాపేట: జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం అన్నారు. శుక్రవారం భద్రచలం పర్యటన తిరుగు ప్రయాణంలో క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌తో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై సమీక్షించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ విద్యాశాఖ ద్వారా జరిగే అమ్మ ఆదర్శ పాఠశాల పనులకు మినహాయింపు ఇచ్చిందని, జిల్లాలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరైన 536 పాఠశాలల్లో 59 పాఠశాలల పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 337 పాఠశాలల్లో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆదర్శ వివాహం అభినందనీయం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం / హుజూర్‌నగర్: తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, 24వ మున్సిపల్ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి యడ్ల విజయ్ శిరీషాలు శుక్రవారం ఆదర్శ వివాహం చేసుకున్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదర్శ వివాహ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివాహ బంధానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, ఆదర్శ వివాహాలు చేసుకోవడం సమాజంలో మార్పులు సూచిస్తుందన్నారు. ఆదర్శ వివాహ దంపతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. స్పర్శ అధ్యయన వేదిక కన్వీనర్ కాకి భాస్కర్, మేకల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి, టిజేఎస్ రాష్ట్ర కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి నర్సింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.15.81లక్షలు స్వాధీనం

ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్‌లోని పలు చోట్ల నిర్వహించిన వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని రూ.15,81,900 నగదును పట్టుకుని స్వాధీన పరుచుకున్నామని పోలీసులు వెల్లడించారు. కరీంనగర్ వన్ టౌన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద కరీంనగర్ దుర్గమ్మగడ్డకు చెందిన జనగం సుమన్ కళ్యాణ్ నుంచి రూ.7 లక్షలు, కరీంనగర్ టూటౌన్ పరిధిలో గీతాభవన్ చౌరస్తా వద్ద మానకొండూర్‌కు చెందిన నెల్లి భాస్కర్ నుంచి రూ. 1,11,900, ఐబి చౌరస్తా వద్ద కరీంనగర్ కోతిరాంపూర్‌కు చెందిన కోల ప్రదీప్ వద్ద నుంచి రూ.6,81,900, కరీంనగర్ త్రీటౌన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో కట్టరాంపూర్‌కు చెందిన గాండ్ల సురేష్ తండ్రి అంతస్వామి నుంచి రూ.2 లక్షల రూపాయలను స్వాధీన పరుచుకుని తదుపురి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు పంపించామని మూడు పోలీస్ స్టేషన్ల ఇన్స్‌పెక్టర్లు జె.సరిలాల్, విజయ్ కుమార్, జాన్ రెడ్డిలు తెలిపారు.

ఉపజ్ఞ హోమ్స్ అక్రమ నిర్మాణాలపై అధికారుల తనిఖీలు

సిపిఐ ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం

ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలోని (శృతిజ్ఞ) ఉపజ్ఞ హోమ్స్ పేరుతో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ మార్చి 11న సిపిఐ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా ఉపజ్ఞ హోమ్స్‌లో పార్కు ప్లేసులో 9 డూప్లెక్స్ నిర్మాణాలను ఎలాంటి అనుమతులు లేవని గుర్తించారు. అపార్ట్‌మెంట్ కింద సెల్లార్ పార్కింగ్ స్థలంలో డబుల్ బెడ్‌రూం, మూడు ఇండ్లు నిబంధనలకు విరుద్ధంగా కట్టిన విషయమై తనిఖీ చేశారు. అదే విధంగా 690 ఎస్ఆర్ఎస్‌పి స్థలంలో ఏడు డూప్లెక్స్ నిర్మాణాలు చేపట్టారు. ఆబ్రెడ్డి కుంట మత్తడి మీదనే ఎదురుగా మెయిన్ గేటు నిర్మాణం చేపట్టగా దాని ప్రహారీని కుంటశిఖం ఆనుకుని నిర్మించినట్లు గుర్తించారు. వాటికి సంబంధించిన డాక్యుమెంట్లు చూడగా ఎక్కడా అప్రూవ్డ్ లే అవుట్ అని లేదు. ఈ విషయమై గతంలో సమాచార హక్కు చట్టం ద్వారా అడిగితే ఎలాంటి అనుమతి ఇవ్వలేదని గ్రామ పంచాయతీ నుంచి సమాధానం ఇచ్చారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పర్మిషన్ స్టాంపు సంతకాలు ఎవరిచ్చారు? ఎలా వచ్చాయని కార్యదర్శిని వివరణ కోరితే సమాధానం చెప్పలేకపోయాడు. దీనిపై పూర్తి సమాచారం కావాలని అధికారులు కార్యదర్శిని ఆదేశించారు. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు తెలియపరుస్తామని డిఎల్‌పిఒ తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సిపిఐ నాయకులు, గ్రామస్తులు మాచర్ల అంజయ్య, కిన్నెర సారయ్య, సంగుపట్ల మల్లేశం, హోమ్స్‌లో ఉన్నటువంటి బాధితులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సర్వీస్‌రోడ్లు పూర్తి చేయాలి

జాతీయ రహదారి వెంట ఉన్న ఇంజనీరింగ్ లోపాలు సవరించాలి: సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే

ప్రజాపక్షం / సూర్యాపేట: జాతీయ రహదారి వెంట ఉన్న ఇంజనీరింగ్ లోపాలను జిఎంఆర్ అధికారులు వెంటనే సవరించాలని, గ్రామాల్లో మిగిలిఉన్న సర్వీస్‌రోడ్లను వెంటనే పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి 65 అధికారులతో రోడ్డు భద్రత సంస్థ, జిఎంఆర్ సంస్థ, జాతీయ రహదారి 65 కలిగిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్స్, ఎస్ఐలతో నిర్వహించిన రోడ్డు భద్రత సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 80 కిలో మీటర్లు విస్తరించి ఉన్నదని, ఈ మార్గం వాణిజ్య, రవాణ పరంగా, ఇతర రాష్ట్రాలను కలుపుతూ పండుగల సమయంలో హైదరాబాద్ – విజయవాడ ప్రయాణాలు, దురాజ్‌పల్లి జాతర, గ్రామాల్లో వ్యవసాయ పనులు ఇలా నిత్యం రద్దీగా ఉంటుందని, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి చాల మంది మృత్యువాత పడుతున్నారని, అనేక మంది వికలాంగులుగా మారారని, జాతీయ రహదారి వెంటఉన్న లోపాలను గుర్తించామని అన్నారు. ఇంజనీరింగ్ లోపాలు ఉన్నాయి, ఎక్కడ పడితే అక్కడ రోడ్డు మధ్య మార్గంలో రోడ్డు మార్గం తెరిచారు. గ్రామాలనుండి వచ్చే లింకు రోడ్లు చాల ప్రమాదకరంగా ఉన్నాయి. సర్వీస్‌రోడ్లు పూర్తి కాలేదని, గ్రామాల వద్ద సూచిక బోర్డులపై అవగాహన లోపం ఉన్నదని, చాల గ్రామాల జంక్షన్ వద్ద, ఫ్లైఓవర్ అవసరం ఉన్నదని, ప్యాసెజ్ హైట్ కూడా తక్కువగా ఉండటం వల్ల పెద్ద వాహనాలు వెళ్లడం లేదని, జాతీయ రహదారి వెంట సరైన లెవల్ లేవని, అవసరమైన చోట సన్‌బోర్డు ఏర్పాటు, సెంట్రల్ లైటింగ్ తక్కువగా ఉన్నదని అన్నారు. వీటిని జాతీయ రహదారి అధికారులు, జిఎంఆర్ అధికారులు సమన్వయంతో పని చేసి లోపాలను త్వరగా సవరించడానికి కృషి చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో అందరు సమన్వయంతో పనిచేసి లోపాలను సవరించి రోడ్డు నియమ, నిబంధనలపై ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించాలని కోరారు. సరికొత్త ప్రణాళికతో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని సూచించారు. మరణాలు సంభవించకుండా చూడాలని, ప్రజలు, వాహనదారులు ప్యాసెజ్‌లను, అండర్ పాస్ లను క్రమంగా వినియోగించుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ వాహనాలు రోడ్లు దాటించ వద్దని సూచించారు. రాంగ్ రూట్‌లో వాహనాలు నడపకుం డా చూసుకోవాలని కోరారు. జాతీయ రహదారి అధికారుల, జిఎంఆర్ అధికారులు మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఇప్పటికే చాల జంక్షన్ బ్లాక్ పాట్స్ వద్ద ఇంజనీరింగ్ లోపాలను సవరిస్తున్నామని, ప్యాసెజ్‌లు, సర్వీస్‌రోడ్లు, ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని అన్నారు. త్వరలో అన్ని లోపాలను సవరిస్తామని, సెంట్రల్ లైటింగ్ పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ట్రైనింగ్ ఐపిఎస్ రాజేష్‌మీనా, ఎన్‌హెచ్ 65 మేనేజర్ రాజేష్ శ్యామ్ సైనీ, జనరల్ మేనేజర్ శ్రీకాంత్, జిఎంఆర్ అధికారులు మాల్యాద్రినాయుడు, నాగకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ వీరరాఘవులు, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు రాజశేఖర్, రామకృష్ణారెడ్డి, రంజిత్‌రెడ్డి, రాము, చివ్వెంల, మునగాల, కోదాడ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌కు ఇక మూడు రోజులే గడువు

శిక్షణకురాని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు

నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

ప్రజాపక్షం / నల్లగొండ: ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులందరికీ ఫారం 12 అందినట్లు సంబంధిత శాఖల అధికారులు ధ్రువీకరణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో పోస్టల్ బ్యాలెట్ విషయమై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా శాఖల ద్వారా ఎంత మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 జారీ చేసింది ఎంతమంది తిరిగి ఇచ్చింది డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఉద్యోగి తనకు పోస్టల్ బ్యాలెట్ రాలేదని ఫిర్యాదు చేయకూడదని, ఒకవేళ అలాంటి ఫిర్యాదులు వస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అత్యవసర సేవలు అందించే శాఖల ఉద్యోగులు, డ్రైవర్లు, ఆఫీసు సబార్డినేట్లు సైతం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఇంకా ఎవరైనా శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 తీసుకోనట్లయితే తక్షణమే తీసుకొని పూర్తి వివరాలతో నింపి సంబంధిత ధ్రువపత్రాలు జతచేసి సోమవారం నాటికి సమర్పించాలని అన్నారు. సోమవారం చివరి రోజని, 23 తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోస్టల్ బ్యాలెట్ ఫారాలను స్వీకరించడం జరగదని, ఇదే చివరి అవకాశమని ఆమె పునరుద్ఘాటించారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సద్వినియోగం చేసుకునే ఉద్యోగులు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసే ఫసిలిటేషన్ కేంద్రాలకు ప్రత్యక్షంగా వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పంపడం కుదరదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల విధులకు నియమించబడి శిక్షణ తరగతులకు హాజరుకాని ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని, ఎన్నికల విధుల నుండి మినహాయింపు పొందని వారందరూ ఈనెల 23 న సంబంధిత ఏఆర్ఓ స్థాయిలో నిర్వహించే రెమిడీయల్ శిక్షణా తరగతులకు హాజరుకావాలని, లేనట్లయితే అలాంటి వారిని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నోడల్ అధికారులతో సమీక్షిస్తూ ఆయా అంశాల వారీగా తగు సూచనలను జారి చేశారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఫసిలిటేషన్ కేంద్రాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, హోం ఓటింగ్ పై మరోసారి సమావేశాన్ని నిర్వహించాలని, సివిజిల్, సువిధ వంటి అప్‌లు చురుకుగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవిన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ వివరాలు పారదర్శకంగా నమోదు చేయండి

ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని కుమార్ పాండే

ప్రజాపక్షం / కరీంనగర్ ప్రతినిధి: ఎన్నికల వ్యయ వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఎంసిఎంసి కమిటీ సభ్యులకు కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండే సూచించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్, కంట్రోల్ రూంను ఆయన పరిశీలించా రు. మీడియా సెంటర్ పనితీరుతోపాటు పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రకటనలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అదేవిధంగా పెయిడ్ ఆర్టికల్స్‌ను పర్యవేక్షిస్తూ వ్యయ వివరాలు నమోదు చేయాలని పేర్కొన్నారు. కంట్రోల్ రూం పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. సి–విజిల్ యాప్ ద్వారా వచ్చిన కేసులు ఎన్ని? వాటికి తీసుకున్న చర్యలు 1950కి ఎన్ని కాల్స్ వచ్చాయి. ఎన్ని పరిష్కరించారు. సువిధ పర్మిషన్లకు ఎన్ని ధరఖాస్తులు వచ్చాయి? ఎన్ని అనుమతులు ఇచ్చారు? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని కుమార్ పాండే మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వాటిపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమాచార, పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కొండయ్య, ఎపిఆర్ఒ వీరాంజనేయులు, కంట్రోల్ రూం నోడల్ ఆఫీసర్ ఎస్.నాగార్జున, పోలీస్ అధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.

నామా గెలుపు చరిత్రాత్మకం అవుతుంది

కుటుంబ పాలన అన్నవారు ఇప్పుడు టికెట్ల కోసం ప్రయత్నం

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ప్రజాపక్షం / ఖమ్మం అర్బన్ : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు చారిత్రాత్మకం అవుతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. గతంలో కుటుంబ పాలన అంటూ బిఆర్ఎస్‌పై ఆరోపణలు చేసిన వారు ఇప్పుడు వారి కుటుంబంలోని సభ్యులకు టికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఖమ్మం బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం నియోజక వర్గ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ నామా నాగేశ్వరరావును బిఆర్ఎస్ అభ్యర్థిగా కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని వారి విజయం కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్న

పకడ్బందీగా ఇవిఎం, వివిప్యాట్‌ల తరలింపు

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈవిఎంలు, వివి ప్యాట్లను పకడ్బందీగా తరలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని కలెక్టరేట్‌లో ఈవిఎంలు, వివి ప్యాట్లను గోదాముల నుండి ఆయా నియోజకవర్గాలకు రాజకీయ పార్టీల సమయంలో తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం సూచనల మేరకు బ్యాలెట్ యూనిట్స్ 1085, కంట్రోల్ యూనిట్స్ 1085, వివి ప్యాట్స్ 1216లను మూడు నియోజకవర్గాలకు తరలించడం జరిగిందన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లలను వివరాలను స్కానింగ్‌ను పకడ్బందిగా నిర్వయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, సహాయ ఎన్నికల అధికారి, పాలకుర్తి రిటర్నింగ్ అధికారి రోహిత్‌సింగ్, జనగామ ఆర్‌డిఓ డి కొమురయ్య, స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ డివిస్ వెంకన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, రావెల రవి, విజయభాస్కర్, జోగు ప్రకాష్ పాల్గొన్నారు.

ఓటు హక్కు ఎంతో విలువైంది : నోడల్ అధికారి వినోద్‌కుమార్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని పెంబర్తి గ్రామంలో ఉపాధి హామీ కూలీలలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ స్వీప్ కార్యక్రమం నిర్వయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవడంతో పాటు ఓటు వేయాలన్నారు. ఓటర్ లీస్టులో పేరు ఉందా..లేదా అన్నది చెక్ చేసుకోవాలని, మే 13న జరిగే పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ప్రజాపక్షం/ఖానాపూర్ : పార్లమెంట్ ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో రాగంపేట గ్రామ నేతలు, నాయకులు, కార్యకర్తలు, ఖానాపూర్ మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, రాగంపేట్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కవాటి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ చేరడం జరిగింది. కురుమ కుల పెద్దలు రాసురి పరమేశ్, బెల్లం ఎల్లస్వామి, నాయకుడు వరంగాంటి పెద్ద కుమారస్వామి, కార్యకర్తలు కప్పల యాకయ్య, చిగుళ్ల రాజు, వడ్డే మల్లయ్య, నాంపెల్లి కుమార స్వామి, గొడ్డేటి బీరయ్య, కిట్టయ్య, యువకులు రాజ్‌కుమార్, వెంకటేష్ పార్టీలో చేరగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు పాల్గొన్నారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, మాజీ జడ్పిటిసి ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మారేడు గోండా చెరువును పరిశీలించిన డిఆర్‌డిఓ

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపేట, బూర్గు అన్నేట గ్రామాల మధ్యలో ఉన్న మారేడు గోండా చెరువును శుక్రవారం డిఆర్‌డిఓ, ఇన్‌చార్జి జడ్పి సిఇఓ, డిపిఓ ఆకవరపు శ్రీనివాస్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు వారితో మాట్లాడారు. 2023 జులై 27లో కురిసిన భారీ వర్షాలకు చెరువు ఆరు దిక్కులు తెగిపోవడంతో రైతులు అధిక సంఖ్యలో నష్టపోయారు. ఆరోజు రాత్రి ఒక ఇళ్లు కొట్టుకపోయి ముగ్గురు చనిపోయారు. చెరువు మరమ్మత్తు కోసం ప్రకటించిన ఇప్పటి వరకు పనులు చేయకపోవడంతో మరల వచ్చే వర్షాకాలం పంటలు వేసుకోవడం కష్టంగా ఉంటుందని రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం చెరువు మరమ్మత్తులపై పరిశీలించినట్లు వారు పేర్కొన్నారు. ఆయన వెంట ఏపిడి వెంకట్ నారాయణ, ప్లాంటేషన్ మేనేజర్ కిషోర్, ఏపిఓ నారగాని సునీత, ఈసి జనగాం సురేష్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ కె కుమారస్వామి, పి సురేష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు కె రాధిక, భాస్కర్, సారంగపాణి, రైతులు రంగిశెట్టి రవి, సంతోష్, రాజు, గ్రామస్తులు ఉన్నారు.

వడదెబ్బతో తాపీమేస్త్రీ మృతి

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి : వడదెబ్బతో తాపీమేస్త్రీ మృతిచెందిన సంఘటన మండలంలోని మదనపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన చీలపాక సాల్ మోహన్ వయస్సు(50) తాపీ మేస్త్రీ గురువారం ఎప్పటిలాగే తాపీ మేస్త్రీ పనికి వెళ్ళాడు. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి ఎండలు తీవ్రంగా ఉండడంతో అలసిపోయి నిద్రపోయాడు. ఎండదెబ్బ తగలడంతో సాల్‌మోహన్ నిద్రలోనే కన్నుమూశాడు. అతని భార్య రాత్రి సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో అన్నం తినడానికి లేపే సరికి అప్పటిఏ మృతి చెందినట్లు కుటుంబీకులు గుర్తించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మాకు ఎలాంటి ఆధారం లేకుండా ఉన్నందున ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన మాకు అతని భార్య వినోద, పిల్లలు ప్రభుత్వం తరుపున మమ్మల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

వంద శాతం పోలింగ్ లక్ష్యం

ఓటరు చైతన్య ర్యాలీలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి : జిల్లాలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో శత శాతం పోలింగ్ జరిగేలా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అదికారి క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం రైతు అవగాహన ర్యాలీలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా వ్యవసాయ అధికారి నరసింహతో కలిసి రైతులు ఎడ్ల బండ్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు జిల్లాలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సంగారెడ్డి పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని మిగిలిన మూడు నియోజకవర్గాలు అందోల్ ,నారాయణ ఖేడ్, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లో శత శాతం పోలింగ్ జరిగేలా వివిధ రకాల ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ వచ్చే నెల 13 ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొని పోలింగ్ శాతం లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ఇందు కోసం బిఎల్‌ఓలు స్థానిక సంస్థల అధికారులు ప్రజాప్రతినిదులు రాజకీయ పార్టీల నాయకుల సహాయంతో గ్రామాలలో ఓటరు చైతన్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అదికారి అఖిలేష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు యువతీ యువకులు స్వచ్ఛంద సంస్థలు వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా తాగునీటి సమస్య నివారణ

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : పక్కా ప్రణాళికతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో త్రాగునీటి సమస్యల నివారణ, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పురోగతిపై మండలాల ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ, ఎపిఓ, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళికలతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎండల తీవ్రత వల్ల నీటి నిల్వలు అడుగంటి పోయే అవకాశం ఉందని వెంటనే గుర్తించి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ బోర్ల నుండి త్రాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా నీరు సరఫరా చేసే క్రమంలో ఎక్కడైనా సాంకేతిక లోపం తలెత్తినా, పైపులు పగిలిపోవడం, గేట్ వాల్వ్ లీకేజీలు జరగడం లాంటివి జరిగినా గుర్తించి తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా ఎంపిడిఓలు గ్రిడ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు కృషిచేయాలని తెలిపారు. ఈ 3 నెలల పాటు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితి జఠిలం కాకముందే జాగ్రత్తలు చేపట్టాలనీ అధికారులు అనునిత్యం గ్రామ పంచాయతీలలో క్రమం తప్పక పరిశీలిస్తూ ఉండాలని, ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులను గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అన్నారు. సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలనని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మిషన్ భగీరథ, గ్రిడ్ ఇంజనీర్ లు పంచాయతీ కార్యదర్శులు సమన్వయ పరుచుకుంటూ త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల గురించి మాట్లాడుతూ, ద్వారా పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను జాప్యం చేయకుండా పాఠశాలలు పున ప్రారంభం వరకు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ నిర్మల, డి.ఆర్.డి.ఓ నరేష్, డి.పి.ఓనారాయణ రావు, గ్రిడ్ ఈ.ఈ మాణిక్యారావు, విద్యాశాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడివోలు, ఎంపీవోలు పిఆర్ ఇంజనీరింగ్, ఆర్ డబ్ల్యూ యస్, గ్రిడ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నీటి సమస్య తీర్చాలని కలెక్టర్‌కు వినతి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వేషాలపల్లి లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మిషన్ భగీరథ ద్వారా నీటిని అందజేయాలని కోరుతూ వేషాలపల్లి డబుల్ బెడ్ రూమ్ కమిటీ అధ్యక్షుడు మేర సురేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను కలిసి కాలనీవాసులు, లబ్ధిదారులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తీవ్ర నీటి కొరత ఉందని మిషన్ భగీరథ పైప్ లైన్ వేశారని, సుమారు సంవత్సరం కాలం గడిచిన మున్సిపల్ అధికారులు నీటిని అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను కలిసి మా సమస్యను వివరించడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా మా సమస్యను వెంటనే గుర్తించి నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కీర్తి శ్రీనివాస్, జి.రామకృష్ణ, శ్రావణ్, స్వాతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓటు నమోదు శాతం పెంచాలి

హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటు నమోదు శాతాన్ని పెంచాలని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శుక్రవారం ఎన్నికల కమిషన్ సూచన మేరకు వచ్చే నెల మే 13న జరుగబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలలో వివిధ రూపాల ద్వారా అవగహనా కార్యక్రమాలను నిర్వహించడంలో భాగంగా హన్మకొండ అధాలత్ జంక్షన్‌లో మానవ హారం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తాము కోరుకునే సుస్థిరమైన ప్రజాస్వామ్యం కోసం బాధ్యతా యుతంగా జవాబుదారీతనం కలిగిన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఓటర్లు నాయకులు ఇచ్చే కానుకలు, డబ్బులకు లొంగి తల్లి లాంటి ఓటును అమ్ముకోవద్దని కోరారు.తాత్కాలిక అవసరాలకు లొంగిపోయి ఓటు వేస్తే ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయే అవకాశం ఉందని అన్నారు.ప్రజాస్వామ్య ప్రభుత్వం సక్రమంగా నడవాలంటే ఓటర్లే కీలకమని, ప్రతి ఒక్కరూ ఆత్మ శధన చేసుకుని ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికలలో దివ్యాంగులకు, బధిరులకు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీల్ చైర్, ర్యాంపు, సంకేత భాషా, బ్రెయిలీ లిపి లాంటి సౌకర్యాలు, వయో వృద్ధులకు వాలంటీర్ల సహకారం అందించడం జరగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాంస్కృతిక సారధి కళాకారులు పాడిన ఓటమ్మ..ఓటమ్మ,ఓటమ్మ ఓటు చందామామయ్యలో.. ప్రజాసామ్య మనుగడకు ఓటు ఆయుధం వంటి పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఆర్‌డిఒ నాగపద్మిని జిల్లా సంక్షేమ అధికారిణి కె.మధురిమ,అడిషనల్ డిఆర్‌డిఒ శ్రీనివాసరావు, బిసి సంక్షేమ ఉప సంచాలకులు రామ్ రెడ్డి, ప;రసంబంధాల అదనపు సంచాలకులు భానుప్రసాద్, ఐఅండ్ పిఆర్ డీఈ భూపాల్ రెడ్డి, జిల్లా స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ పసునూరి సంపత్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

కెసిఆర్ ప్రభుత్వ తప్పిదాలతో భ్రష్టు పట్టిన విద్యావ్యవస్థ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

ప్రజాపక్షం/గజ్వేల్ : కెసిఆర్ ప్రభుత్వ తప్పిదాలు, అనాలోచిత విధానాలతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ మండలం శాకారంలో జిల్లా అధ్యక్షులు శశిధర శర్మ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఉపాధ్యాయుల వివిధ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తుండగా, కొంత సమయం కావాలని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు స్పష్టం చేశారు. ప్రతినెల మొదటి తేదీన వేతనాలు సాధించిన ఘనత పిఆర్టియూకే దక్కుతుండగా, త్వరలోనే పెండింగ్ బిల్లులు, బదిలీలు, ప్రమోషన్లు తదితర సమస్యలు పరిష్కారం కానున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో మిత్రుత్వం కొనసాగిస్తూనే సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని, అయితే పిఆర్టియు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి సమస్య పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తుండడం శుభ పరిణామమని అన్నారు. ముఖ్యంగా పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి సంఘ నిర్మాణంలో , సమస్యల పరిష్కారంలో ఎనలేని సేవదించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా సంఘానికి రక్షణ కవచంలా, సమర్థవంతమైన నాయకత్వం అందించిన ఆయన సేవలు ఎప్పుడు గుర్తుండి పోతాయని స్పష్టం చేశారు. విద్యార్థి నాయకునిగా వికసించి సంఘ నాయకులుగా ఎదిగిన ఆయన నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా మాట్లాడుతూ ఉపాధ్యాయ వర్గాల అభిమానం చూరగొన్నట్లు చెప్పారు. అంతేకాకుండా తన సర్వీసును దీర్ఘకాలంగా ఓకే మండలంలో కొనసాగించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దినట్లు కొనయాడారు. పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటూనే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వానికి సూచించారు. కింగ్ లా కాకుండా కింగ్ మేకర్ గా వ్యవహరించడంలో ఎంతో తృప్తి ఉంటుందని స్పష్టం చేశారు. తోటి ఉపాధ్యాయుల సహకారం, సమిష్టి కృషి ఫలితంగానే జిల్లాలో సంఘాన్ని మరింత పటిష్టం చేయగలిగామని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర, జిల్లాల బాధ్యులు జయపాల్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కరీముద్దీన్, విజయ, ఇంద్రసేనారెడ్డి, సబ్బని శ్రీనివాస్, వెంకట్రాంజ, మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తగా వ్యయాల లెక్కింపు

మెదక్ నియోజకవర్గ వ్యయపరిశీలకుడు సునిల్ కుమార్ రాజ్వన్సీ

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : లోకసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల వ్యయాలను పకడ్బందీగా లెక్కించాలని మెదక్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సునిల్ కుమార్ రాజ్వన్సీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లోకసభ ఎన్నికల వ్యయ పరిశీలకులు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి ఎక్సైజ్, ఇన్‌కంటాక్స్ అధికారులు ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలో ఏర్పాటుచేసిన స్టాటిక్ సర్వేలేన్స్, ఎస్ఎస్‌టి తదితర నిఘా బృందాల ద్వారా సీజ్ చేసిన అక్రమ నగదు, లిక్కర్,రవాణ వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఎన్నికల బృందాలన్ని ఎన్నికల నిబంధనల ప్రకారం పకడ్బందీగా పని చేసి లోకసభ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేలా కృషిచేయాలన్నారు. అలాగే ఎన్నికల్లో మద్యం, లిక్కర్ ప్రభావం చూపకుండ పర్యవేక్షించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల అసిస్టెంట్ ఎక్స్‌పెండెన్స్ అబ్జర్వర్లు పీల్డు విజిట్ చేసి ఎస్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాల పనితీరు పర్యావేక్షించాలని, వారి వద్ద గల రికార్డులను పరిశీలించి అక్రమంగా తరలించే మద్యం, మని గుర్తించి సీజ్ చేసేలా చూడాలన్నారు. అదే విధంగా వీడియో సర్వేలను టీంలో ద్వార సేకరించి ఎన్నికల ర్యాలీ, సభలు, సమావేశాలు సందర్భంగా ఉపయోగించిన వస్తువులను వీడియో యు వింగ్‌టీం ద్వారా గుర్తించి ఎలక్షన్ కమిషన్ రేట్ చార్డ్ ప్రకారం అభ్యర్థుల ఖాతాలో వ్యయాన్ని నమోదు చేయాలన్నారు. ఎక్స్‌పెండిచర్ షాడో రిజిస్టర్ మెంటైన్ చేయాలని ఆదేశించారు. మీడియా సెంటర్, ఇంటిగ్రేటేడ్ ఎలక్షన్ మానిటరింగ్ సెల్‌ను పరిశీలించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలను పెయిడ్ న్యూస్‌లను గుర్తించాలన్నారు. ఈసందర్భంగా సివిజిల్, 1950 కాల్ సెంటర్, ఎఫ్ఎస్‌టి వెహికల్ జిపిఎస్ మానిటరింగ్ సిస్టంలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మనుచౌదరి, జిల్లా అదనపుకలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస మూర్తి, డిపిఆర్‌ఓ రవికుమార్, సమాచార శాఖ డిఈ తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్, బిజెపిలకు ఎదురు దెబ్బ

భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు

ప్రజాపక్షం/గజ్వేల్ : గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ఎదురు దెబ్బ తగిలింది. గజ్వేల్ పట్టణంతోపాటు ములుగు మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రాష్ట్ర నేత మైనంపల్లి హన్మంతరావు, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ములుగు మండల కేంద్రానికి చెందిన జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తమ అనుచరగణంతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ , మాజీ కౌన్సిలర్లు, సుభాష్ చంద్రబోస్ రామచంద్ర చారి, గజ్వేల్ నర్సింలు , నీరుడి ఇస్తారి, బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు ఎండీ ఇక్బాల్, సబ్బని నరేష్, రాజేశం, మాజీ ఎంపీటీసీ మల్లేశం, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గాడిపల్లి శ్రీనివాస్, బిసి సంఘం నాయకులు గుంటకు బిక్షపతి, యాదవ సంఘం అధ్యక్షులు కన్నా యాదవ్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు అజిజ్ , నేతలు రాజమల్లయ్య, రాములు, రాజయ్య తదితరులకు వారు కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా గజ్వేల్ జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉంటాయని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పరిషత్ ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, ఆయా మండలాల బాధ్యులు మద్దూరి మల్లారెడ్డి, తమ్మలి శ్రీనివాస్, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, కిష్టా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు

జిల్లా ఎస్‌పి రూపేష్

ప్రజాపక్షం / సంగారెడ్డి ప్రతినిధి : పరిశ్రమల్లో ప్రమాదాలలో ఎందరో కార్మికుల ప్రాణాలు బలవుతున్న ప్పటికి ప్రమాదాల నివారణకు ఎప్పటిక ప్పుడు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ అన్నారు. గురువారం గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో హెటోరో యూనిట్ 1 పరిశ్రమలో బొంతపల్లి, బొల్లారం కాజీపల్లి పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సిహెచ్ రూపేష్ మాట్లాడుతూ పరిశ్రమలలో తయారు చేస్తున్నటువంటి ఉత్పత్తుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు చోటు చేసుకుంటే వాటిని నివారించుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలసిన వివరాలను కూడా బోర్డుల్లో వివరించాలని పారిశ్రామికవేత్తలకు వివరించారు. పరిశ్రమలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటి పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సంజీవరావు త్రిబుల్ ఎస్ సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ హెటీరీ యూనిట్ 1 వెంకటేశ్వరరావు, సీఐలు ఎస్సైలు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

త్వరలో కెసిఆర్, కెటిఆర్ జైలుకు వెళ్లడం ఖాయం

రఘునందన్‌రావు

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి : మాజీ మంత్రి హరీష్‌రావును సిద్దిపేట ప్రజలు నమ్మే స్థితిలో లేరని..35 ఏండ్లుగా ఒకే కుటుంబ పాలన నడుస్తుందని, ఇంకెన్నాళ్లు సిద్దిపేట గడ్డపై కుటుంబపాలన అని మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఇక్కడ అభివృద్ధి జరిగిందని గొప్పలు చెప్పుకోవటమే తప్పా చేసింది ఏమిలేదని విమర్శించారు. సిద్దిపే జిల్లా నంగునూర్ మండలం కోనాయిపల్లి వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం మండల పరిధిలోని కోనాయిపల్లి, భాషాగూడేం, తిమ్మాయ

తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు

జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి ఆయన మామడ మండలం బూరుగుపల్లి, సోన్ మండలం గంజాల్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఎండా కాలం నేపథ్యంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామస్థులతో మాట్లాడుతూ గ్రామంలో తాగు నీటి సరఫరాకు సంబందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో తాగు నీటి ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు వెంటనే అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా అన్ని గ్రామాల్లో జరగాలని, తాగునీటి సరఫరాకి ఇబ్బందులు ఏర్పడితే తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి వెంటనే తాగు నీటి సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈ ఈ సందీప్, మండల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నగదు పట్టివేత

ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ పట్టణంలో 5 లక్షల 67 వేల రూపాయల నగదును ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. పట్టణంలో సాధారణంగా తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి వద్ద ఎలాంటి పత్రాలు లేని నగదు ను పట్టుకొని సీజ్ చేసినట్లు అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఎన్నికలు అయ్యేంత వరకు 50 వేలా కంటే ఎక్కువగా నగదును తీసుకెళ్లరాదని, ఒక వేళ వెళితే తప్పని సరిగా రసీదులు ఉండాలనీ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పి సిఈవో రఘువరన్ శుక్రవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు త్రాగునీరు, వసతి షెడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వరి ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈవో నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌పై అవగాహన

మంథని ఆర్‌డిఒ హనుమాన్ నాయక్

ప్రజాపక్షం/మంథని: హోం ఓటింగ్ విధానంపై పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ హనుమాన్ నాయక్ అన్నారు. శుక్రవారం మంథని ఆర్‌డిఒ కార్యాలయంలో అధికారులకు హోం ఓటింగ్‌పై శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన 85సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్, పీడబ్ల్యూడీగా ఆన్‌లైన్‌లోమార్క్ చేయబడిన ఓటర్లు ఈ నెల 23వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మే 3 నుంచి మే 06 వరకు మొదటి విడత హోం ఓటింగ్ కార్యక్రమం జరుగుతుందని, హోం ఓటింగ్ కార్యక్రమ నిర్వహణలో భాగంగా పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు,మార్గదర్శకాలపై అవగాహనకల్గి ఉండాలని సూచించారు. దరఖాస్తులు వచ్చిన ప్రకారం హోం ఓటింగ్ టీంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టీంలో పోలింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్, వీడియో గ్రాఫర్ ఉంటారని ఆయన తెలిపారు. రూట్ మ్యాప్ అనుసరించి హోం ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఓటర్ల జాబితా ప్రకారం ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజయ్య, హోం ఓటింగ్ నోడల్ అదికారి రవికుమార్‌తో పాటు ఆయా మండలాల తహశీల్దార్‌లు, పోలింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఎమ్మెల్యే

ప్రజాపక్షం/లోకేశ్వరం : మండలంలోని కనకాపూర్ గ్రామంలోని హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో,గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతన నవగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ చేతుల మీదుగా నవగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి హిందువు పూజా కార్యక్రమాలతో పాటు మన సంస్కృతిని కాపాడాలని తమ పిల్లలని చక్కగా తీర్చిదిద్దాలని సంస్కృతితో సంప్రదాయాలు క్రమశిక్షణలు అలవాట్లు నేర్పాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని తెలియజేశారు.అలాగే హనుమాన్ దీక్ష సేవా సమితి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదా పండితులు ఉజ్జయిని మహారాజ్ శ్రీశ్రీ బాలయోగి శ్రీనివాస్ గ్రామస్తులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు కొట్టుకుపోయిన ఇంటి పైకప్పు

ప్రజాపక్షం/కోనరావుపేట : నిత్యం రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పిల్లలను పోషించుకునే ఆ నిరుపేద కుటుంబంపై ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఉన్న కాస్త గూడు చెదిరిపోయింది. దీంతో ఆ నిరుపేద కుటుంబం చేసేదేం లేక మౌనంగా రోధిస్తూ ఆపన్న హస్తం కోసం వేచి చూస్తుంది. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గౌరు లక్ష్మి తన ఇద్దరు పిల్లలతో కూలినాలీ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. భర్త నర్సయ్య అప్పులను తీర్చే మార్గం లేక పొట్ట చేత పట్టుకుని ఉపాధి నిమిత్తం దుబాయ్‌కు వలస వెళ్లాడు. అట్టి నిరుపేద కుటుంబంపై ప్రకృతి కన్నెర్ర చేసింది. గురువారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులతో వారి ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపోవడంతో వారు గూడు లేక నిరాశ్రయులయ్యారు. దీంతో చేసేదేం లేక మౌనంగా రోధిస్తూ, దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

రూ.7 లక్షల కోట్ల అప్పు పాపం బిఆర్ఎస్‌దే

మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు గట్టిగా కృషి చేస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఖాయమని రాష్ట్ర రహదారులు, భవనాలు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశానికి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో 275 పోలింగ్ బూత్‌లకు గాను వందకు పైగా బూత్‌లలో మెజారిటీ ఓట్లు సాధించామని, ఈసారి గట్టిగా కృషి చేస్తే సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం ఖాయం అన్నారు. ఔర్ ఏక్ దక్క ఇస్ బార్ పక్క అంటూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కూలిపోతుందని బిఆర్ఎస్ అధ్యక్షులు కెసిఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి, ప్రజా సమస్యలపై పోరాడి తిరిగి అధికారంలోకి వచ్చామన్న ఆయన, అధికారం పోయిన మూడు నెలల్లోనే బిఆర్ఎస్ పార్టీ కుప్పకూలిపోతోందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అవినీతి, అరాచకాల నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీ అభ్యర్థులు విముఖత చూపిస్తున్నారని, పోటీ నుంచి తప్పుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోరే పార్టీ అన్న పొన్నం ప్రభాకర్, గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను కోరారు. తెలంగాణ రాష్ట్ర అప్పును 60 వేల కోట్ల నుండి 7 లక్షల కోట్లకు పెంచిన పాపం గత బిఆర్ఎస్ సర్కార్‌దేనని, అప్పులు కాకుండా రాష్ట్రంలో జరిగిన పనులకు చెల్లించాల్సిన బిల్లులు 40 వేల కోట్లకుపైగా బిఆర్ఎస్ ప్రభుత్వం బకాయి పెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం ఎంపిగా ఉన్న బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కరీంనగర్‌కు చేసింది ఏమీ లేదన్ని బండి సంజయ్ కేవలం అబద్ధాలు మాట్లాడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ తన ఐదేళ్ల పదవి కాలంలో నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఆయన కనీసం తన నియోజకవర్గంలోని నాయకులను, కార్యకర్తలను కూడా గుర్తుపట్టలేదని ఎద్దేవా చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చేసే బాధ్యత తమదేనని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అవసరం అవుతాయని, అందుకోసం కాంగ్రెస్ పార్టీ ఎంపిలను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలు, ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎంఎల్ఎ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మానకొండూరు ఎంఎల్ఎ కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎంఎల్ఎ మేడిపల్లి సత్యం, మాజీ ఎంఎల్ఎలు ఆరేపల్లి మోహన్‌లతోపాటు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలపరచండి

మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

ప్రజాపక్షం/ముధోల్ : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలపర్చి అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ముధోల్ మాజీ ఎమ్మెల్యే కోరారు. శుక్రవారం నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటిన చేరారు. పార్టీలో చేరిన వారికీ కండువా కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన నాటి నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తూ పథకాలను అందిస్తోందన్నారు. ఉచితంగా బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్, వృద్ధులకు, వితంతువులకు పెన్షన్‌లతో పాటు మహిళా సంఘ సభ్యులకు వడ్డీలేని రుణాలను అందిస్తోందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తుందన్నారు. రాష్ట్రం, దేశం మరింత అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఇంచార్జి శంకర్ చంద్రే,అట్టల్ దేవిదాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇటుక బట్టీలు : అధికారుల నిర్లక్ష్యం

ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : అనుమతులు లేని ఇటిక బట్టీలు పట్టించుకోని మైనింగ్ శాఖ అధికారులు, అక్రమంగా మట్టి తరలింపు కళ్ళు మూసుకున్న రెవెన్యూ శాఖ వలస కార్మికులను పట్టించుకోని కార్మిక శాఖ అధికారులు రామగుండం మండలం గోదావరిఖని పరిధిలోని గోదావరి నది ప్రక్కనే ఇటుక బట్టీలు ఉనుక మట్టి కట్టెలు కాల్చడంతో కలుషితమైన నీళ్లు ఇష్టానుసారంగా ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో మట్టి తరలించి పెద్ద పెద్ద ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కపురి సూర్య ఆరోపించారు. కోట్లల్లో బిజినెస్ చేస్తున్నారు కానీ ప్రభుత్వా ఆదాయానికి మాత్రం గండికొడుతున్నారు. అనుమతులు పత్రాలు లేకుండా, అట్టి భూమిని నాల కన్వర్షన్ చేయించకుండా యదేచ్ఛగా వ్యాపారం నిర్వహిస్తూ ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులను తీసుకొచ్చి చిన్నపిల్లలతో పాటు పనిచేయిస్తున్న యజమాన్యం పట్టించుకోని కార్మిక శాఖ అధికారులు వారికి సరైన సదుపాయాలు విద్య వైద్యం పిఎఫ్ ఇఎస్ఐ జీత పట్టిక రేకుల షెడ్ల నిర్మాణం ఇలా ఎలాంటి సదుపాయాలు లేకుండా వారిని నాన కష్టాలు పెడుతూ వారిపై పని భారం మోపుతూ వారి కష్టాన్ని రక్తంలా దోచుకుంటున్న బట్టి యజమాన్యాలు లారీలల్లో ట్రాక్టర్లలో దూర ప్రాంతాలకు ఇటిక తరలిస్తున్న, ఎలాంటి ట్యాక్సీలు లేకుండా తరలిస్తున్న కళ్ళు మూసుకొని చూస్తున్న అధికారులు. ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయాన్ని గండి కొడుతున్న యజమానియాలపై సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు . ఇకనైనా అధికారులలో చలనం కలిగి సంబంధిత బట్టీలపై యజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు పెట్టి వలస కార్మికులకు న్యాయం చేసి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కాపాడలని మార్కపురి సూర్య డిమాండ్ చేశారు.

మే డే పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ పట్టనంలోని లేబర్ అడ్డా వద్ద 138వ మే డే కార్యక్రమం జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. అంతర్జాతీయంగా కార్మిక, కర్షక శ్రమ దోపిడిని అడుగుడానికి కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, ఎఐటియుసి నాయకులు ఎల్ల దేవరాజ్, నరసయ్య, అంజన్న, దేవరాజ్, మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాల పునరుద్ధరణకు బిజెపిని ఓడిద్దాం

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఎఐటియుసి జిల్లా కార్యాలయం ఇంద్రనగర్‌లో 138వ మే డే పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి యస్ విలాస్ హాజరైనారు. ఈ సందర్భంగా విలాస్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల పునరుద్ధరణకై బిజెపిని ఓడిద్దామని అన్నారు. దేశాన్ని రాజంగాన్ని రక్షించుకుందాం అని అన్నారు. హమాలీ, ఆటో, ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ 5 వెలు ఇవ్వాలని, కార్మికుల మరణానికి 10 లక్షలు చెల్లించాలని, అంగన్‌వాడీ మధ్యహన భోజనం, ఐకేపి గురుకుల, మాడల్ స్కూల్ కార్మికులకు 26000 వేతనం చెల్లించాలని, ఆర్టీసీ కార్నుకుల సిసియస్ డబ్బులు 1100 వెల కోట్లు వెంటనే చెల్లించాలని అన్నారు. 138వ మేడేలను ఎఐటియుసి అనుబంధ యూనియన్లు మండల, జిల్లా కేంద్రాలలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ కెఎస్ మాట్లాడుతూ కార్నిక, కర్షక రాజ్యము రావాలంటే బిజెపిని ఓడించాలని అన్నారు. కేంద్రంలోని బిజేపి ఆదాని, అంబానీలకు దారదత్తం చేస్తుందని, ఎలక్టోరల్ బాండ్ల పేరిట బిజెపి దోపిడి చేస్తుందని అన్నారు. మేడేను కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ బూక్య రమేష్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు, కామ్రేడ్ పి.పద్మ కుమారి, ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గే అనంతరావ్, డి.యచ్ పియస్ కన్వీనర్,దయాసాగరి,గోపమ్మలు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన గడ్డం వంశీకృష్ణ

ప్రజాపక్షం/ పెద్దపల్లి ప్రతినిధి: పేద వర్గాలకు సేవ చేయాలన్న ఆకాంక్షతో వచ్చిన తన జీవితం పెద్దపల్లి ప్రజలకే అంకితమని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం రెండు జతల నామినేషన్ పత్రాలను వేర్వేరుగా జిల్లా ఎన్నికల అధికారి ముజామిల్ ఖాన్‌కు అందజేశారు. ముందుగా ఒక సెట్ తన కుటుంబ సభ్యులతో దాఖలు చేయగా మరో సెట్ స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఎన్నికల అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తాత స్వర్గీయ గడ్డం వెంకటస్వామి ఆశయాలు, ఆకాంక్షలనుతీర్చాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానని, తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద ప్రాంతమైన పెద్దపల్లి అభివృద్ధికి తనతో డ్పాటు నందిస్తానని అన్నారు. పదేళ్ల కాలంలో గత ప్రభుత్వం పెద్దపల్లికి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. తాను ఎంపిగా గెలిచిన తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాహుల్ గాంధీ సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకువస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ ప్రాంతానికి అవసరమైన పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

వారసత్వాన్ని ప్రోత్సహిస్తే బాగుపడం

నామినేషన్ దాఖలు చేసిన కొప్పుల ఈశ్వర్

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి: వారసత్వ రాజకీయాలను ప్రోత్సహిస్తే అభివృద్ధికి దూరమవుతామని, బాగుపడమని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం రెండు జతల నామినేషన్ పత్రాలను రామగుండం, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డిలతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి ముజాముల్ ఖాన్‌కు అందజేశారు. ముందుగా పెద్దపల్లిలో భారీ ర్యాలీ నిర్వహించిన ఆయన స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్‌గా ఏర్పడిన నాటి నుంచి కాకా కుటుంబం ఎంపిలుగా పరిపాలన అందిస్తున్నారని, నాడు తాత, మొన్నటి వరకు తండ్రి, ఈనాడు తనయుడు వచ్చాడని అన్నారు. తాత తండ్రి చేయలేని అభివృద్ధి తనయుడు చేస్తాడా అని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. వారసత్వాన్ని ప్రోత్సహిస్తే మరో తరం కూడా రాజకీయాల్లోకి వస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను ఎంపిగా గెలిచిన తర్వాత పెద్దపల్లి అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుతానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని ఆయా నియోజకవర్గాల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నియోజకవర్గాలకు ఇవిఎంల కేటాయింపు

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : లోకసభ ఎన్నికల నేపథ్యంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు సంబంధించిన ఓటింగ్ యంత్రాలను ఆయా కేంద్రాలకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రంలోని వేర్‌హౌస్‌లో భద్రపరిచిన ఓటింగ్ యంత్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు ఆసిఫాబాద్, కాగజ్నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వరరావు, కాశబోయిన సురేష్‌లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఓటింగ్ పరికరాల కేటాయింపు జరిగిందని శుక్రవారం కలెక్టర్ తెలిపారు. ముందుగా ర్యాండమైజేషన్ నిర్వహించి అనంతరం కేటాయించిన ఇవిఎంలకు స్కానింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఆయా నియోజకవర్గాల కేటాయింపుల ప్రకారం ఆసిఫాబాద్ నియోజక వర్గానికి 391 బ్యాలటింగ్ యూనిట్లు, 391 కంట్రోల్ యూనిట్లు, 448 వివి ప్యాడ్లను, సిర్పూర్ నియోజక వర్గానికి 352 బ్యాలెటింగ్ యూనిట్లు, 352 కంట్రోల్ యూనిట్లు, 403 వివి ప్యాడ్లను కంటైనర్ల ద్వారా పోలీస్ బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని అన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గానికి సంబంధించినవి జిల్లా కేంద్రంలోని పిటిజి పాఠశాలలో, సిర్పూరు నియోజక వర్గానికి సంబంధించినవి కాగజ్ నగర్ పట్టణములోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు దగ్గరవుతుండటంతో పాటించాల్సిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులకు వివరించారు. పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మిషన్ లైఫ్‌స్టైల్‌పై సమీక్ష

ప్రజాపక్షం/ రామగిరి : జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించు కార్యక్రమాలపై రామగుండం ఆర్.జీ 3 & ఏపిఏ ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర రావు వివిధ గనుల, విభాగాల అధికారులతో శుక్రవారం జిఎం కార్యాలయం నందు సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2024 పర్యావరణం కోసం మిషన్ లైఫ్‌స్టైల్ (లైఫ్) గురించి ఈవెంట్‌లు, కార్యకలాపాలను నిర్వహించడం కోసం సంబంధించి బొగ్గు మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో మిషన్ లైఫ్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్‌పై నెల రోజుల పాటు అవగాహన, ప్రచారాలను నిర్వహిస్తు ఉద్యోగులకు అవగాహన కల్పించడం, ఎంఒసి (మినిస్ట్రీ ఆఫ్ కోల్) సలహా ప్రకారం, ఏరియా స్థాయిలో అమలు చేయడానికి లైఫ్ కార్యకలాపాల షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం, జీవితంపై అవగాహన తీసుకురావడం కోసం గనులు, విభాగాలు, కాలనీలలో సమావేశాలను నిర్వహించడం, నీటిని అదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, సుస్థిరమైన ఆహార వ్యవస్థను స్వీకరించడం, ఆరోగ్య కరమైన జీవన శైలిని స్వీకరించడం, ఈవ్యర్థాల సేకరణ, అధీకృత రీసైక్లర్లు, క్విజ్/సెమినార్/వర్కషాప్‌లు నిర్వహించడం పై ఆర్‌జి3 & ఎపిఎ ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే మిషన్ లైఫ్‌స్టైల్ కార్యక్రమని విజయవంతం అయ్యే విధంగా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం శ్రీనివాసులు, ఏరియా భద్రత అధికారి వెంకట రమణ, ఎన్విరాన్మెంట్ డిజిఎం రాజారెడ్డి, డిజిఎం ఐ ఈ డి చంద్ర శేఖర్, ఫారెస్ట్ డిజిఎం కర్ణ, సి హెచ్ పి డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు పి. జనార్దన రెడ్డి, కే.ఐలయ్య ,ఉదయ్ భాస్కర్, దుప్ సింగ్,ఆర్. శ్రీనివాస్, పి. శరవణన్, కిషన్, టీ.నాగేశ్వర రావు తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో దాదాపు ఐదున్నర దశాబ్దాలు తన సేవలందించిన డి.ఎస్. రామచంద్ర రావును ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ. రాయచంద్రరావు ఆరోగ్య పరిస్థితిని నారాయణ అడిగి తెలుసుకున్నారు.

మొసలికన్నీరు

రైతాంగంపై బిఆర్ఎస్, బిజెపి

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ అంటేనే...రైతులు...రైతులు అంటేనే కాంగ్రెస్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : రాష్ట్రంలోని రైతాంగం పట్ల బిఆర్ఎస్, బిజెపి మొసలి కన్నీరు కారుస్తోందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటేనే రైతులు.. రైతులు అంటే కాంగ్రెస్ అనేలా వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటున్నామన్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్‌రావుతో కలిసి వ్యాయామం చేస్తూనే వాకర్స్‌తో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ నరేంద్ర మోదీ నియంతృత్వ పాలన పోవాలన్నారు. నల్లధనాన్ని తీసుకోవడానికి ఎలక్టోరల్ బాండ్లను రూపొందించామని ప్రధాని మోదీ చెప్పడం నేరుగా అవినీతిని ప్రోత్సహించినట్లేనన్నారు. ఉత్తరభారత దేశంలో బిజెపి కోటలు బద్దలవుతుంటే దక్షిణాన అమిత్ షా నిఘా పెట్టి ఏర్పాట్లు చేయిస్తున్నాడన్నారు. అన్ని రాష్ట్రాలకు వచ్చిన మాదిరిగానే తెలంగాణకు వచ్చి నిధులు తప్ప బిజెపి ఆధ్వర్యంలో కిషన్ రెడ్డి రాష్ట్రానికి తీసుకువచ్చిన ప్రత్యేక నిధులేమీ లేవన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మాజీ సీఎం కెసిఆర్ ప్రభుత్వం కూలిపోతుందని శాపనార్థాలు పెడుతూ ఈర్ష పడుతుండన్నారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే బిజెపి నల్ల చట్టాలను తెస్తామంటే వ్యతిరేకించి తిరిగి ఎందుకు మద్దతు ప్రకటించావని కెసిఆర్‌ను ప్రశ్నించారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు వచ్చే వర్షాకాలంలో రూ.500 బోనస్ ఇస్తామన్నారు. బిజెపి ఇచ్చిన రెండు కోట్ల ఉద్యోగాలేవీ? నల్లధనం ఎటుపోయిందని ప్రశ్నించారు. బిఆర్ఎస్, బిజెపి పదేళ్లలో చేసిన అభివృద్ధి చెప్పి ఓట్లు అడగాలన్నారు. రాముడిని రాజకీయాల్లోకి లాగి ఓట్లు అడుగుతున్నారంటే ఎంత అసమర్థులో అర్థమవుతోందన్నారు. ఎంపిగా ప్రసాద్ స్కీంతో ప్రముఖ దేవాలయాలకు నిధులు తేలేదని ప్రశ్నించారు. రాజకీయాలకు సంబంధం లేని తల్లుల ప్రస్తావన తెచ్చిన మూర్ఖుడు బండి సంజయ్ అన్నారు. ఆయన జ్ఞానం లేదని ప్రతి తల్లి ఆలోచన చేయాల్సిన అవసరముందన్నారు. స్మార్ట్ సిటీ, అభివృద్ధి విషయంలో ఎప్పుడూ పరస్పర ఆరోపణలు చేసుకోని బండి సంజయ్, గంగుల కమలాకర్‌కు ఉన్న స్నేహం అందరికీ తెలిసిందేనని, ఈసారి బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్‌ను ఓడించడానికి గంగుల కమలాకర్ బండి సంజయ్‌తో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఏది అడిగితే అది ఇవ్వడానికి వందల సంఖ్యలో జీవోలు తెచ్చి బిఆర్ఎస్ ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఒక కోటి 75 లక్షల వరకు ఉన్నాయని, పనులు పూర్తి చేయబడి టోకెన్ బిల్లులు ఇవ్వాల్సిన బకాయిలు సుమారు రూ. 40 కోట్ల నుంచి రూ. 50 కోట్లు వరకు ఉన్నాయన్నారు. వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం మూడు సంవత్సరాలలో పూర్తి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడుతామని, ల్యాండ్ ఇప్పించి ఉడతా భక్తిగా నా వంతు కోటి రూపాయల విరాళం ఇస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, నాయకులు వైద్యుల అంజన్ కుమార్లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పనిచేయాలనే

అంగీకారానికి వచ్చాం

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/హైదరాబాద్: పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పని చేయాలనే అంగీకారానికి వచ్చామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సిపిఐ నాయకులు ప్రస్తావించిన అంశాలు, వారి అభిప్రాయాలను కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 'రేపు'(శనివారం) సమాధానం చెబుతామని వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతునిచ్చే అంశంపై హైదరాబాద్,ఆర్‌టిసి క్రాస్‌రోడ్‌లోని సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు ఎస్. వీరయ్య, చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డితో భట్టి విక్రమార్క శుక్రవారం సమావేశమయ్యారు. సమావేశనంతరం భట్టి విక్రమార్క మీడియాతోమాట్లాడుతూ దేశంలో లౌకికవాద పార్టీలు ఇండియా కూటమితో కలిసి పనిచేస్తూ, లౌకికవాద ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకే తాను సిపిఐ(ఎం) నేతలతో మాట్లాడానని, కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుఇవ్వాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీగా తాను చెప్పాల్సిన విషయాలు సిపిఐ(ఎం) నాయకులకు వివరించానని, వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలను తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని భట్టి చెప్పారు.

మున్నేరును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

కేబుల్ బ్రిడ్జి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో మంత్రి తుమ్మల

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మున్నేరును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేబుల్ బ్రిడ్జి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా వారికి పలు సలహాలు, సూచనలు అందించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వర్షాకాలం రాక ముందే మున్నేరులో కాంక్రీట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కేబుల్ బ్రిడ్జి వద్ద నీటి నిల్వ కొరకు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకుంటూ చెక్‌డ్యాంల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ డ్యాంలు నిర్మిస్తే భూ గర్భ జలాలు పెరగడంతో పాటు పర్యావరణ పరంగా ఉపయోగపడు తుందన్నారు. పాత బ్రిడ్జిని కూడా సుందరంగా తీర్చిదిద్ది ఆ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని మంత్రి తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి వారి సలహాలు, సూచనల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలన్నారు. మున్నేరుకు ఇరువైపులా కొత్తగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నందున ఆ నిర్మాణ సంస్థతో సమన్వయం చేసుకుంటూ కేబుల్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

తుమ్మలపై దాడికి కుట్ర జరిగిందనే వార్త ఆందోళనకరం : కూనంనేని

ప్రజాపక్షం/హైదరాబాద్: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై శాసనసభ ఎన్నికల సమయంలో దాడికి కుట్ర జరగడాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. భౌతిక దాడులకు కుట్ర చేయడం సమాజంలో మంచిది కాదని, దీని వెనుక ఉన్న వ్యక్తులు, శక్తులను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చేధించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయాలలో సిద్ధాంతాల ఆధారంగా చర్చలు, ప్రతి చర్చలు జరగాలే, తప్ప ప్రత్యర్థులపై భౌతిక దాడులు, వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననం చేయడం సరైన చర్యలు కావని కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే సీనియర్ రాజకీయ నాయకుడు, సమర్థ మంత్రిగా పేరొందిన తుమ్మలపై దాడికి కుట్ర జరిగిందనే వార్త ఆందోళనకరమన్నారు. గత ప్రభుత్వంలో పోలీసుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఈ అంశంతో సంబంధాలపై కూడా లోతుగా దర్యాప్తు జరగాలని, ఫోన్ ట్యాపింగ్‌లో పోలీసులతో పాటు అందుకు పురికొల్పిన ప్రధాన కారకులు ఎవరో కూడా నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు.

ఏప్రిల్ మూడవ వారంలో ఖమ్మంలో టియుడబ్ల్యుజె రాష్ట్ర మహాసభలు

ప్రజాపక్షం/ హైదరాబాద్ : ఖమ్మం నగరంలో జూన్ మూడో వారంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యుజె) రాష్ట్ర మూడవ మహాసభలను నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగనూరి శేఖర్, కె.విరాహత్ అలీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయం దేశోద్ధారక భవన్‌లో ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ జూన్ 13వ తేదీన పూర్తవుతున్నందున, జూన్ 18, 19 తేదీలలో మహాసభలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నదన్నారు. మహాసభ నిర్వహణకు సంబంధించి త్వరలో ఆహ్వాన సంఘం ఏర్పాటు కానుందని వారు పేర్కొన్నారు. ఈ మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని మే మాసంలో ఖమ్మం జిల్లాలో సెమినార్లు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నట్లు శేఖర్, విరాహత్ అలీ వెల్లడించారు.

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్‌కు చెందిన రాజేంద్రనగర్ ఎంఎల్ఏ ప్రకాష్ గౌడ్ ఒకటి, రెండ్రోజుల్లో కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ప్రకాష్‌గౌడ్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. అలాగే టిపిసిసి అధ్యక్షుడు, సిఎం ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపి రవీంద్రనాయక్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు రేవంత్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్‌లోనికి ఆహ్వానించారు.

కెసిఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు బయటకి తీస్తాం

ప్రజాపక్షం/హైదరాబాద్ : కెసిఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు బయటకి తీస్తామని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు.గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నుండి మొదలుకొని, మంత్రులు, ఎంపి, ఎంఎల్ఎలందరూ కాంగ్రెస్‌లో తోపులేనని చెప్పారు. కెసిఆర్ ఏం చేసినా తమకు ఏం కాదన్నారు. బిఆర్ఎస్‌లో ముగ్గురు, బిజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్‌లు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో లీడర్లకు కొదవ లేదన్నారు. తాము పొందవులమని, విజయం తమవైపే ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై ఎఐసిసికి పూర్తి నమ్మకం ఉందన్నారు. కెసిఆర్ ఏం మాట్లాడినా తమ వ్యూహం తమకు ఉందన్నారు. తాము చాలా అలెర్ట్‌గా ఉన్నామన్నారు. కెసిఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నాడని, ఆయన మాటలని ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. తమకు ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. కెసిఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెబుతామన్నారు. తమ ఎంఎల్ఎలు కెసిఆర్‌కు టచ్‌లో ఉన్నారా?, బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారా అనేది ఎంపి ఎన్నికలు అయ్యాక తెలుస్తుందన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని కెసిఆర్ ఏ ఆలోచనతో అన్నారో ఆయనకే తెలియాలన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు నిద్ర పట్టడం లేదని జగ్గా రెడ్డి అన్నారు. బిజెపి నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని అన్నారు.

పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ ఒక్కసీటు కూడా గెలవదు

15 స్థానాలలో డిపాజిట్ గల్లంతు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం / సూర్యాపేట ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ ఎస్ ఒక్క స్థానంలో కూడ గెలవదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 15 స్థానాలలో బిఆర్ ఎస్ కు డిపాజిట్ గల్లంతు అవుతుందని చెప్పారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో రవి కన్వెన్షన్ హాల్ లో నల్గొండ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి తమ పార్టీ లో చేరేందుకు సిద్ధంగా వున్నారని చెప్పడం హాస్యాస్పదంగా వుందని అన్నారు. పార్లమెంటు ఎన్నికల తరువాత తెలంగాణ లో బిఆర్ ఎస్ కు ఉనికి వుండదని చెప్పారు. త్వరలో 25 నంది బిఆర్ ఎస్ ఎమ్మెల్యే లు కాంగ్రెస్లో చేరడానికి సిద్ధంగా వున్నారని తెలిపారు. పదేళ్ల బిఆర్ ఎస్ పాలన అరాచకాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడ్డారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి తో పాటు 11మంది మంత్రులు రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి పనిచేస్తున్నామని చెప్పారు. దేశంలో బిజెపి మత పరంగా విభజించి పాలిస్తుందని అన్నారు. పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్, బిజెపి మధ్యలో జరుగుతాయని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బిజెపి తీవ్ర వైఫల్యం చెందిందని ఆరోపించారు. మోడి ప్రభుత్వంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. రైతుల పంటకు మద్దతు ధర కల్పించడం లో వైఫల్యం చెందిందని అన్నారు. ఓట్లను అడిగే హక్కు బిజెపి కి లేదని చెప్పారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ 14 స్థానాలు గెలుస్తుందని, నల్గొండ లో అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని చెప్పారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గం లో ఎంపి అభ్యర్థి రఘువీర రెడ్డి కి 40 వేల మెజారిటీ తీసుకుని వస్తామని అన్నారు. అనంతరం బిఆర్ ఎస్, బిజెపి పార్టీ ల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి రఘువీర రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, తెలంగాణ పర్యాటక చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

నాసిరకం పనిముట్లతో ఇబ్బందులు

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)

రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సింగరేణిలో నాసిరకం పనిముట్లు, షూ లను యాజమాన్యం కార్మికులకు సరఫరా చేస్తూ ఉత్పత్తి సాధించాలని ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శుక్రవారం ఎస్ ఆర్‌పి1 గనిలో ఫిట్ కార్యదర్శి దాడి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎఐటియుసి యూనియన్ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన ప్రసంగించారు. సర్వే ఆఫ్ అయిన ఎస్‌డిఎల్ యంత్రాలను నడిపిస్తూ కార్మికులపై పని భారం మోపుతూ ఒత్తిడి పెంచుతున్నారని విమర్శించారు. ఎస్‌డిఎల్ యంత్రాలలో నాణ్యతలేని ఆయిల్ వాడడం వలన ఆపరేటర్లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా ప్రతి ఏటా కార్మికులకు ఇవ్వవలసిన క్యాటగిరి ప్రమోషన్లను ఇక్కడి యాజమాన్యం ఎన్నికల కోడ్ పేరుతో నిలిపి వేసిందని అన్నారు. సింగరేణిలో ఏ డివిజన్ లో లేని ఎన్నికల కోడ్ ఇక్కడే ఉందా అని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘంగా కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల హక్కుల సాధనకై ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం తీసుకునే పోరాటాలలో కార్మికులందరూ భాగస్వామ్యమై హక్కుల సాధనకై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, మైనింగ్ స్టాఫ్ నాయకులు మారుపెల్లి బాబు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఫిట్ సహాయ కార్యదర్శి కామెర వేణు, వైస్ ప్రెసిడెంట్ అనంతరెడ్డి, కాదం శంకర్, శ్రీనివాస్, అక్బర్, వెంకటేష్, వంశీ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి

ప్రజాపక్షం/శంకరపట్నం : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హయాంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పిట్టల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజల మన్ననలను పొందాలన్నారు. గడిచిన తొమ్మిదిన్న సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుశ పోకడతో దొరలపాలన కొనసాగించాలని, పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించారని అన్నారు. అందుకు బిఆర్ఎస్ ఓటమి లక్ష్యంగా 2023లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలపరుస్తూ టిఆర్ఎస్ చేస్తున్న ఆగడాలను ఎండగడుతూ సిపిఐ ప్రజలను ఉత్తేజపరిస్తే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. అధికారం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలను విస్మరిస్తే టిఆర్ఎస్‌కు చెప్పిన విధంగానే రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి ఎండి బాదుల్లా , గ్రామ కార్యదర్శి తాడివేని రవి, నాయకులు కనకం మొగిలి, శ్రీనివాస్, ఎండి నాగుల తదితరులున్నారు.

నన్ను ముట్టుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఏనాడు గొంతెత్తి మాట్లాడని వ్యక్తి మళ్లీ ఓటు వేయాలని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్లలో ఓనమాలు కూడా నేర్చుకోలేని వ్యక్తిని పార్లమెంట్ బరిలో కెసిఆర్ తమ అభ్యర్థిగా నిలపడం దారుణమన్నారు. బిఆర్ఎస్ కారు షెడ్డులో ఉందని, ఇక షెడ్డు నుంచి కారు బయటకు రాదని, రానున్న ఎన్నికల్లో కారును తూకానికి అమ్ముకోవాల్సిందేనని రేవంత్‌రెడ్డి ఏద్దేవా చేశారు. గతంలో పాలమూరు ప్రజలు కెసిఆర్‌ను ఎంపిగా గెలిపిస్తే పాలమూరుకు కెసిఆర్ వరగబెట్టిందేమీ లేదన్నారు. పదేళ్లలో కెసిఆర్ రాష్ట్రాన్ని దివాళా తీయించారని, ఏ లక్ష్యం కోసం అయితే ఆనాడు తెలంగాణ ఉద్యమం నడిచిందో ఆ లక్ష్యాలను నెరవేర్చడంలో కెసిఆర్ పూర్తిగా విఫలం చెందారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. అందుకు ప్రజలు ఆలోచించి మార్పు కోరుకున్నారని, ఆ మార్పు కాంగ్రెస్ ద్వారానే నిజమవుతుందని భావించారని ఆయన అన్నారు. పాలమూరు బిడ్డగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలబడగలిగానంటే అది అందరి ఆదరాభిమానాలేనని ఆయన అన్నారు. పాలమూరు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే శక్తి నాకున్నప్పటికీ మీ ప్రోత్సాహం కూడా కావాలని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి తనకు మరింత శక్తిని ఇవ్వాలని సిఎం కోరారు. తెలంగాణలో ప్రజల ఆశీర్వాదంతో మోడీని కూడా ఓడిస్తామని రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పాలమూరు గౌరవాన్ని ఇనుమడింపచేసే విధంగా పాలమూరు జిల్లాలోని రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో లక్ష మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థులు డాక్టర్ అభ్యర్థులు చల్లా వంశీచందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లు రవితో పాటు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపి ఎ.పి.జితేందర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఎంఎల్ఎలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి ముదిరాజ్, డాక్టర్ పర్ణికరెడ్డి, అనిరుధ్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.ఎ.సంపత్‌కుమార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి, మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

మోదీ తెలంగాణను అవమానించారు

మహబూబాబాద్‌లో జరిగిన సభలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటును తప్పుబట్టిన ప్రధాని మోదీ, బిజెపి నేతలు ఇక్కడ ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ''తల్లిని చంపి బిడ్డను బతికించారంటూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను మోదీ తప్పుబట్టారు. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించారు. అంతటితో ఆగలేదు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రజాస్వామ్యాన్ని పాతరేసి పార్లమెంట్ బంద్ చేసి తెలంగాణ బిల్లును ఆమోదించారని, ఆ తెలంగాణ బిల్లు చెల్లదని, తెలంగాణ రాష్ట్రం వద్దే వద్దని మోదీ పార్లమెంట్ సాక్షిగా మాట్లాడింది నిజం కాదా... అందుకు తానే పార్లమెంట్‌లో సాక్షిని. నేడు సిగ్గులేని కిషన్‌రెడ్డిని అడుగుతున్నాను. బిజెపి నాయకులను తెలంగాణ ఏర్పాటును ప్రశ్నించిన మీరు తెలంగాణ ఏర్పాటు చేసిన సోనియాగాంధీని, కాంగ్రెస్‌ను తప్పుబట్టిన మీరు... ఏ ముఖం పెట్టుకుని తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడుగుతారు?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంట్ ఎన్నికల్లో విజయం చాలా అవసరమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో మనం సిపిఐ,

సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేస్తా : హనుమంతరావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తనపై ఎవరో తప్పుడు వార్తలు రాస్తున్నారని, తాను మాట్లాడని విషయాలు మాట్లాడినట్లు రాశారని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎం.పి. వి.హనుమంత్ రావు అన్నారు. గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై తప్పుడు వార్తలు రాసిన వారిపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేస్తా అని తెలిపారు. తాను ఎవరి భూములు తీసుకోలేదన్నారు. డబ్బులు సంపాదించలేదని తెలిపారు. తనపై తప్పుడు వార్తల వెనక బిజెపి, ఆర్ఎస్ఎస్ ఉన్నాయని ఆరోపించారు. మతతత్వ పార్టీకి తాను ఎప్పుడూ మద్దతు తెలపలేదన్నారు.

సివిల్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు టి-సాట్ ముఖాముఖి

ప్రజాపక్షం/హైదరాబాద్: సివిల్స్ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు మెంటరుగా పేరొందిన సీనియర్ ఐపిఎస్ అధికారి మహేశ్ ఎస్. భగవత్ తో శనివారం ''టిసాట్ ముఖాముఖి'' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు సిఈఒ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సివిల్స్ సాధించడంలో ఉన్న అనుభవాలను, కొత్తగా ప్రిపేరయ్యే అభ్యర్థులకు పంచాలన్న తపనతో గత కొన్ని సంవత్సరాలుగా వందలాది మంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారులకు చేయూతనిచ్చిన మహేశ్ భగవత్ 'టిసాట్ స్టూడియో' వేదికగా తన అనుభవాలను వివరించనున్నారని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహేశ్ భగవత్ తో పాటు ఇటీవల వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 50వ ర్యాంకు సాధించిన జాహ్నవి కూడా స్టూడియోలో అందుబాటులో ఉంటారన్నారు. సివిల్స్‌కు ప్రిపేరయ్యే అభ్యర్థులు తమ తమ సందేహాలను టిసాట్ నిపుణ ఛానల్ లో మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభమయ్యే లైవ్ చర్చలో పాల్గొని , 040 23540326,726 టోల్ ఫ్రీ నెం.1800 425 4039 ఫోన్ ద్వారా నివృత్తి చేసుకోవాలని వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

ఉద్దేశ పూర్వకంగానే దుష్ప్రచారం

చేవెళ్ల సిట్టింగ్ ఎంపి, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ రంజిత్‌రెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: బషీరాబాద్,నావల్గిలోట్రైన్ ఆపేందుకు తాను గతంలో తీవ్ర కృషి చేసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని చేవెళ్ల సిట్టింగ్ ఎంపి,కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. నావలిలో రైలు ఆపేందుకు పోరు చేయలేదని, బురద జల్లే ప్రయత్నం చేస్తున్న కొన్ని శక్తులు, ఆ సమస్యపై పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ కుమార్ వైష్ణవ్,రాష్ట్రం నుంచి కేంద్ర కేబినెట్లో ఉన్న కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన చేవెళ్ళ ఎంపి రంజిత్ రెడ్డి ఫిర్యాదు చేసిన ప్పటికీ కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి ప్రభుత్వం ద్వారా ప్రస్తుత బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అడ్డుకున్నారని రంజిత్ రెడ్డి ఆరోపించారు. పలుమార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ కుమార్ వైష్ణవ్ ఫిర్యాదు చేసిన ఫోటోలను కాంగ్రెస్ పార్టీ ఎంపిఅభ్యర్థి రంజిత్ రెడ్డి మీడియాకు విడుదల చేశారు.

బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని మొదటి సెట్ నామినేషన్

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున శుక్రవారం ఆయన కుమారులు కాసాని వీరేష్, కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జి.నాగేందర్ గౌడ్,చినంగి వెంకటేశం ముదిరాజ్, మేకల భిక్షపతి రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ శశాంక కి ఒక సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.

రెండు దఫాల్లో కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్

చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేరా మొదటి దఫా ఆయన తరపున కుమారులు మొదటి సెట్ నామినేషన్‌ను వేయగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో దఫాలో 22న రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఈ నెల 25న పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అభిమానులు ర్యాలీతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షంలో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేసేందుకు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

ప్రజాపక్షం/షాద్‌నగర్: పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులతోపాటు గ్రామ, వార్డు కమిటీల అధ్వర్యంలో ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ అదేశాల మేరకు భారీగా వాహనాల్లో తరలివెళ్ళారు. జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, ఫరూఖ్‌నగర్ జడ్పిటిసి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహ్మా వీరేశం, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు పాల్గొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రోడ్ షోలో కేశంపేట జడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు భారీగా తరలివెళ్ళారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు

షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని షాద్‌నగర్ ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య కేర్ ఆసుపత్రిని ఎంఎల్ఎ వీర్లపల్లి శంకర్ తోపాటు మాజీ శాసన సభ్యులు చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఫీజులు తీసుకోవాలని సూచించారు. కొందుర్గు మండల కేంద్రంలో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం ఈ చుట్టు పక్కల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అదే విధంగా కొందుర్గు ఎంపిపి జంగయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తూరు మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎంఎల్ఏ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/కేశంపేట: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని షాద్‌నగర్ ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ సూచించారు. కేశంపేట పరిధిలోని దేవునిగుడితండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎంఎల్ఏ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ చేరిన వారిలో జయరాంనాయక్, ధశరథ్‌నాయక్, శంకర్‌నాయక్, సునీల్‌నాయక్, చంద్రు, శంకర్, అతిరాం, లక్ష్మణ్, వెంకటేష్, శ్రీకాంత్, నరేష్, కిషన్, లక్ష్మణ్, రాకేష్, రాజేందర్, శివ, రమేష్, జగన్, శ్రీకాంత్, రాజు, తరుణ్ ఉన్నారు.

ఓటుహక్కు సద్వినియోగంపై ప్రతిజ్ఞ

ప్రజాపక్షం/రాజేంద్రనగర్ : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థుల చేత సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిషిఫేషన్(ఎవిఈఈపి) కార్యక్రమ నోడల్ ఆఫీసర్ బి.శరత్ చంద్ర ప్రతిజ్ఞ చేయించారు. ఓట్ ఫర్ సూర్ తీమ్‌తో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని శుక్రవారం జిహెచ్ఎంసి రాజేంద్ర నగర్ సర్కిల్ 11 పరిధిలోని ప్రేమావతి పేట్,భవాని కాలనీల్లోని గాయత్రి కళశాల విద్యార్థిని,విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానిక ముఖ్యఅతిథులుగా హాజరైన బి.శరత్ చంద్ర మాట్లాడుతూ 18 సంవత్సరా లు నిండి ఓటరు కార్డు పొందని వారు ఐడి కార్డు తీసుకునేందుకుగాను ఫామ్6 ఆప్లికేషన్ అందజేసి ఓటరు ఐడి కార్డు పొందాలన్నారు. డిపిఒ రాధారాణి,గాయత్రి కళశాల ప్రిన్సిపల్ అబ్దుల్ సుబూర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ అనుమతులలో..

బల్దియాకు తగ్గిన ఫీజులు

జిహెచ్ఎంసికి సమకూరిన రూ. 1107.29 కోట్లు

గత సంవత్సరం రూ.1454.76 కోట్ల ఆదాయం

ఈసారి గతంలో కంటే తగ్గిన రూ.347.47 కోట్లు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహానగర పాలక సంస్థ(జిహెచ్ఎంసి)కి 2023–24 సంవత్సరంలో భవన నిర్మాణ అనుమతులు మంజూరు ద్వారా రూ. 1107.29 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే రెండు సంవత్సరాల కంటే ఈ సంవత్సరం భవన నిర్మాణ అనుమతుల ద్వారా వచ్చే ఆదాయం జిహెచ్ఎంసికి గణనీయంగా తగ్గింది. ఆదాయం తగ్గిన నగరంలో బహుళ అంతస్తుల నివాసాల రంగం గణనీయంగా పెరిగిందనే విషయం భవన నిర్మాణ అనుమతుల వార్షిక నివేదికలో స్పష్టమైంది. ఇందులో 140 వాణిజ్య భవనాలకు అనుమతులు మంజూరు చేయడమే ఇందుకు నిదర్శనం. ఇందులో బహుళ అంతస్తులు 44 ఉండటం విశేషం. అలాగే ఇనిస్ట్యూషన్స్, ఆస్పత్రుల వాటిలలో 34 సాధారణ భవనాలకు, 12 బహుళ అంతస్తుల భవనాలకు అనుమతులు ఇచ్చారు. 2282 సాధారణ అపార్ట్‌మెంట్ భవనాలు కాగా, 130 బహుళ అంతస్తుల భవనాలు ఉన్నాయి. 2022–23లో 1454.76 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే గత సంవత్సరం కంటే ఈసారి రూ.347.47 కోట్ల ఆదాయం తగ్గింది. 2021–22 సంవత్సరంలో రూ.1144.08 కోట్ల ఆదాయం వచ్చింది. గత అక్టోబర్ నుంచి అసెంబ్లీ ఎన్నికల హడావుడి మొదలు కావడంతో పాటు, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడటం, తిరిగి లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతోనే రియల్ ఎస్టేట్ మందగించిందని అధికారుల అభిప్రాయంగా ఉంది. ఎన్నికల నేపథ్యంలో గడచిన ఎనిమిది నెలల నుండి రియల్ రంగంలో స్థబ్దత నెలకొందని రియల్ వ్యాపారులు అంటున్నారు. అంతేకాకుండా 2020 నుంచి రెండేళ్ల పాటు 2022 వరకు కోవిడ్ కాలంలో నిర్మాణ రంగం స్తంభించడంతో పాటు 2023–24 సంవత్సరంలో పోస్ట్ కోవిడ్ తర్వాత ఆ సంవత్సరంలో ఒకేసారి నిర్మాణ రంగం పుంజుకోవడంతో గత సంవత్సరం అధిక సంఖ్యలో నిర్మాణ అనుమతులు వచ్చాయని భవన నిర్మాణ రంగంలో సీనియర్ అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా జిహెచ్ఎంసిలో భవన నిర్మాణ అనుమతుల ద్వారా రూ. వెయ్యి కోట్లకు అటు ఇటుగా ఆదాయం ఉంటుందని చెప్పుతున్నారు. 2023–24 సంవత్సరంలో మొత్తం 13641 భవన నిర్మాణాలకు జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం అనుమతులు మంజూరు చేసింది. ఇందులో 11074 భవన నిర్మాణ అనుమతులుగా కగా, 2567 ఆక్యూపెన్సీ సర్టిఫీకేట్లు మంజూరు చేశారు. రియల్ ఎస్టేట్ రంగం ద్వారా కేవలం రాష్ట్రాభివృద్ధి మాత్రమే కాక, రాష్ట్ర జిడిపి కూడా పెరుగుతుందని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం వచ్చిన ఆదాయం తక్కువేమి కాదంటున్నారు.

మంజూరు చేసిన అనుమతుల వివరాలు..

కేటగిరి	అనుమతులు	హైరైజ్ భవనాలు
వాణిజ్య భవనాలు	140	44
ఆస్పత్రులు, ఇనిస్టిట్యూట్స్, సంబంధిత	34	12
నివాస భవనాలు	2282	74
మొత్తం	2456	130

ఇన్‌స్టెట్ రిజిస్ట్రేషన్‌తో మంజూరు చేసిన అనుమతుల వివరాలు

కేటగిరి	మంజూరు చేసిన అనుమతులు
ఇన్‌స్టేట్ రిజిస్టేషన్	496
ఇన్‌స్టేట్ అప్రూవల్	8122
సింగ్‌విండో	2456
ఆక్యూపెన్సీ సర్టిఫికెట్	2567

పూర్తి అవగాహనతో నామినేషన్ దాఖలు చేయాలి

రాజకీయ సమావేశాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి పొందాలి

జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

ప్రజాపక్షం/హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు పూర్తి అవగాహనతో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్‌లు దాఖలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి క్షుణ్ణంగా వివరించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్‌ల దాఖలు మొదలైనందున ఇప్పటికే 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. నామినేషన్ సందర్భంగా ఎన్నికల నియమావళి అమలు ప్రకారంగా ఉండాలన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ప్రచారం చేయకూడదని అన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ సికింద్రాబాద్ ఆర్ఓ హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్(ఎన్నికలు) కమిషనర్ అలివేలు మంగతాయారు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల నేపథ్యంలో దీర్ఘకాలిక సెలవుల రద్దు

వచ్చే నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వర్తించేందుకు సిబ్బంది కొరత ఏర్పడటంతో దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్న వారిని వెంటనే ఎన్నికల విధులకు రిపోర్ట్ చేయాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్ ఆదేశాలు జారీ చేశారు. దీర్ఘకాలిక సెలవులతో పాటు విదేశీ ప్రయాణాల కోసం శాఖల అనుమతులు తీసుకున్న వారు కూడా ఎన్నికల విధుల్లోకి రావాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో భాగంగా పిఓ, ఏపిఓ, ఇతర పోలింగ్ సిబ్బంది నియామక ఉత్తర్వులు జారీ చేసి నప్పటికీ సంభందిత శాఖల అధికారుల నుండి అనుమతి తీసుకున్ననేపథ్యంలో ఎన్నికల సిబ్బంది కొరత ఏర్పడం వీరంతా వెంటనే రిపోర్ట్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు దీర్ఘకాలిక సెలవులతో పాటు విదేశాలకు వెళ్లిన అధికారులు, సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు తెలిపారు.

ఎంసిఎంసి కమిటీ అనుమతులు తీసుకోవాలి

ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ కేబుల్, సోషల్ మీడియా, ఇతర ఆన్ లైన్ మాధ్యమాలలో ప్రకటనలు, ఆడియో, ఎఫ్ఎం రేడియోలో ప్రకటనలు, బల్క్ ఎస్.ఎం.ఎస్‌లు, వీడియో మెసేజ్‌లు, సినిమా థియేటర్‌లలో ప్రకటనలు, కరపత్రాల ప్రింటింగ్ అనుమతులను ఎం.సి.ఎం.సి కమిటీ ద్వారా తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సిపిఆర్ఓ కార్యాలయంలో ఎంసిఎంసి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 48 గంటల ముందు నిర్ణీత దరఖాస్తు చేసుకోవాలన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థి కానీ తన ఏజెంట్ కానీ దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు.

అవినీతిమచ్చ లేని నాయకుడు కొండా

ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : అవినీతి మచ్చ లేని నాయకుడు చేవెళ్ల బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని ఆ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ కోరారు. శుక్రవారం మీర్పేట్ కార్పొరేషన్ లో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ధర్మం కోసం,దేశం కోసం ప్రధాని నరేంద్రమోడీ పోరాటం చేస్తుంటే..అవినీతి స్కామ్ ల కాంగ్రెస్,బిఆర్ఎస్ మాత్రం దేశాన్ని విభజించి పాలించేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర, దక్షిణ భారత దేశం అంటూ కాంగ్రెస్ విభజన సిద్ధాంతంతో తెలంగాణ సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఉనికి కోల్పోతున్నందున్న హస్తం పార్టీకి ఓట్లు మళ్లేలా ఓ వర్గాన్ని మాజీ సిఎం కెసిఆర్ రెచ్చగొడుతున్నారని అందెల శ్రీరాములు యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోడీజీని ఇక్కడ కొండాను గెలిపించేందుకు సిద్ధం అయ్యారని,భారీ మేజార్టీ తో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ,కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, మద్ది సబితా రాజశేఖరరెడ్డి,భిక్షపతి చారి,జిఎస్ గాజుల మధు,సోమేశ్వర్ బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ వరకు మెట్రో విస్తరణతో మారనున్న ఎల్‌బినగర్ రూపురేఖలు

ప్రజాపక్షం/వనస్థలిపురం: హయత్‌నగర్ వరకు మెట్రో విస్తరణతో ఎల్‌బి నగర్ నియోజకవర్గ అభివృద్ధి ముఖచిత్రం మారనుందని టిపిసిసి కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వనస్థలిపురం, బిఎన్ రెడ్డి నగర్, హస్తినాపురం డివిజన్ల కాలనీ సంక్షేమ సంఘాలు, కాంగ్రెస్ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం జిఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు, నగర శివారు ప్రాంతాలలో పెట్టుబడులను ఆకర్షించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో పని చేస్తుందన్నారు. మూసీ ప్రక్షాళనకు ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి లండన్‌లోని థెమ్ నదిని సందర్శించారని, అందుకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతుందన్నారు. జీవో నెంబర్ 118 ద్వారా బిఎన్‌రెడ్డి నగర్, నాగోల్, హస్తినాపురం డివిజన్లలోని పలు కాలనీలలో చేపట్టిన రెగ్యులరైజేషన్ పేరిట ఇచ్చిన కన్వీనియన్స్ డీడ్‌లు చెల్లుబాటు గాక యజమానులు అవస్థలు పడాల్సివస్తుందన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డి గెలుపు ద్వారా నియోజకవర్గంలోని రిజిస్ట్రేషన్ల సమస్యలను పూర్తిగా పరిష్కారిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న, భాస్కర్ యాదవ్, రామ్మోహన్ గౌడ్ పాల్గొన్నారు.

ల్యాండ్ డీలింగ్ రాజకీయం కాదు

నేను పుట్టి పెరిగిన ప్రాంతం అభివృద్ధి కోసం మాత్రమే రాజకీయాల్లోకి వచ్చా

చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి,మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చేసేది ల్యాండ్ డీలింగ్ రాజకీయం. తాను పుట్టి పెరిగిన ప్రాంతం అభివృద్ధి కోసం మాత్రమే రాజకీయాల్లోకి వచ్చానని చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి,మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన 'ప్రజాపక్షం'తో మాట్లాడుతూ సిట్టింగ్ ఎంపిగా రంజిత్ రెడ్డి ఎన్ని గ్రామాలు తిరిగాడో...తాను ఎన్ని గ్రామాలతో సత్సంబంధాలు కలిగి ఉన్నానో ప్రజలకు తెలుసు అని విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా తాను ఇటీవల ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో 370 గ్రామాలలో పర్యటించిన సందర్భంగా ఆయా గ్రామాల్లోయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ మోడీ ప్రభుత్వ పాలనతో బిజెపి బలం పెరిగిందన్నారు. దీంతో మోదీ విధానాలు నచ్చి ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు సుమారు 3 వేల మందికి పైగా బిజెపి లో చేరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో ముస్లిం,క్రిస్టియన్ ఓటర్లు ఆరు లక్షల వరకు ఉంటారు.బిజెపి ఆయా వర్గాలకు ఏమాత్రం వ్యతిరేకం కాదు. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల్లో మోదీ పై గౌరవం పెరిగింది.ఈశాన్య రాష్ట్రాల్లోని మెజార్టీ క్రిస్టియన్ లు బిజెపి తోనే ఉన్నారు.సిఎఎ విషయంలో కాంగ్రెస్ పార్టీ కన్నా బిజెపి క్లారిటీగా ఉందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. పైరవీల కోసమో, ఆస్తులు కూడబెట్టుకునేందుకో.. నేను రాజకీయాల్లోకి రాలేదు. తాను పుట్టి పెరిగిన చేవెళ్ల ప్రజలకుమంచి సేవా చేయాలనే ఏకైక లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చాను. మొదట్లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రాంతా అభివృద్ధిని కాంక్షించి బిఆర్ఎస్ విధానాలు నచ్చి ఆ పార్టీలో చేరాను. ఏ నినాదం పేరుతో నైతే టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందో.. ఆ తర్వాత వాటిని ఆ పార్టీ మర్చిపోయింది. పార్టీ అధినేత వైఖరిలోనూ మార్పు వచ్చింది.తెలంగాణప్రజలకు మంచి కన్నా చెడే ఎక్కువ జరుగుతుంటం,ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు కాకపోవడంతో ఆ పార్టీని వీడాల్సి వచ్చిందనన్నారు.ఆ తర్వాత బిఆర్ఎస్ పార్టీ కన్నా బలమైన పార్టీ కాంగ్రెస్ అని భావించి,ఆ పార్టీలో చేరాను.కాంగ్రెస్ సైతం బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడు పోయిందని తెలిసి దీంతో నేను మరో ప్రత్యా మ్నాయాన్ని వెతుక్కోవాల్సి వచ్చింది.మోదీ విదనాలు..దేశ అంతర్గత భద్రత,అభివృద్ధి కోసం ఆయన పడుతున్న తపనకు ఫిదా అయ్యాను. బిజెపిలో చేరానని, చివరి శ్వాస ఉన్నంత వరకు బిజెపిలో కొనసాగుతానని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు.తాను ఎంపి గా ఉన్నప్పుడే రూ.930 కోట్లతో బీజాపూర్ రోడ్డును మంజూరు చేయించడం,నాపరాతి పరిశ్రమకు జిఎస్.టి కుదింపు చేయించడంతోపాటు చేవెళ్ల నియోజకవర్గం ప్రాంతాల్లోని అనేక గ్రామాలకు గుదిబండగా మారిన 111 జిఒ

నామినేషన్ పత్రాలు సమర్పించిన చల్లా వంశీచంద్‌రెడ్డి

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి : మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ కు రెండ వ రోజు రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. చల్లా వంశీచంద్ రెడ్డితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు సంపత్‌కుమార్ ఉన్నారు.

రెండవరోజు నామినేషన్‌లు

లోక్‌సభ ఎన్నికల నామినేషన్లలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గానికి 5 నామినేషన్లను దాఖలయ్యాయి . స్వతంత్ర అభ్యర్థిగా హరిందర్‌రెడ్డి ఒకసెట్ నామినేషన్ దాఖలు చేయగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి తరపున ప్రతి పాదకులు టి.శ్రీధర్‌రెడ్డి ఒకసెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థి గా ఎస్.సరోజనమ్మ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున చల్లా వంశీచంద్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు ను దాఖలు చేయగా, ఉమా శంకర్ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి జి.రవినాయక్ వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

ఉపాధి పనులు పరిశీలించిన డిఆర్‌డిఓ

ప్రజాపక్షం / శ్రీరంగాపురం : మండల పరిధిలోని శేరుపల్లి, జానంపేట గ్రామాలలో ఉపాధి హామీ పనుల్లో భాగంగా చెరువుపూడి తీత పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగేంద్ర పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డీఓ ఉపాధి కూలీలకు ప్రభుత్వం పెంచిన రోజువారి కూలీ రూ. 300 వచ్చే విధంగా కూలీలు పని చేయాలని సూచించడం జరిగింది. ఉపాధి హామీ పనుల కోసం కూలీలు ఉదయం ఏడు గంటల పనికి వచ్చి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిని ముగించుకోవాలని తెలపడం జరిఇగింది. ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు షడ్ నెట్ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర , ఏపిఓ ఘట్టయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సురేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వధువరూలను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం / చిన్నంబావి : లక్ష్మీ పల్లి గ్రామంలో ఈటిక్యాల సురేష్ యాదవ్, సుప్రజల వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను కాంగ్రెస్ నాయకులు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, కొత్త కళ్యాణ్‌రావు, ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్, జంగ బీచుపల్లి యాదవ్ , పసుపుల రంజిత్ కుమార్ , చంద్రశేఖర్ యాదవ్, వడ్డెమాన్ బిచ్చన్న, రవీందర్ గౌడ్ , శేఖర్ యాదవ్ , పరశురాం, భాస్కర్ , బాలపిర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపుపై దాడి

ప్రజాపక్షం/శ్రీరంగాపురం : మండల పరిధిలోని తాటి పాముల గ్రామంలో బెల్ట్ షాప్‌పై దాడి నిర్వహించి నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో తెలుగు ఈశ్వరయ్య ఇంటిలో మద్యం అమ్ముతున్న నమ్మదగిన సమాచారం మేరకు ఇంటిపై రైడ్ చేసి కింగ్ఫిషర్ బీర్లు 10, ఒక ఆఫీసర్ ఛాయిస్ ఫుల్ బాటిల్ , ఐబి హఫ్ఫ్యూ రెండు, 10 డెక్కన్ బ్లూ కంపెనీకి చెందిన క్వార్టర్ సిసాలు పట్టుకోవడం జరిగింది. పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశామ్మనారు. ఈ కార్యక్రమంలో మండల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం / చిన్నంబావి : చిన్నంబావి మండల పరిధిలోని పెద్దామార్ గ్రామానికి చెందిన కొప్పునూర్ సింగిల్‌విండో చైర్మన్ భగ్గారి నర్సింహ రెడ్డి ఆహ్వానం మేరకు పెద్దామార్ గ్రామంలో నూతన గృహ ప్రవేశ పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు పెబ్బేటి రామచంద్రారెడ్డి, ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్ , జంగ బీచుపల్లి యాదవ్ , వడ్డెమాన్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయండి

వేసవికాలం ముగిసేనాటికి వంతెనల నిర్మాణాలు పూర్తవ్వాలి

ప్రజాపక్షం / వనపర్తి టౌన్ : వనపర్తి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల రహదారుల మధ్యన నిర్మిస్తున్న వంతెనల నిర్మాణాలను వేసవి కాలం పూర్తయ్య లోపు పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖిల్లా ఘనపురం మామిడిమాడ , సల్కలాపురం మధ్యలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం రహదారులను అన్నింటిని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయిచరణ్‌రెడ్డి, వెంకట్రావు, శ్యామ వెంకటయ్య, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పక్కాగా లెక్కించాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని భారత ఎన్నికల కమిషన్ నియమించిన వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు వరుణ్ రంగ స్వామి జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు, నియోజకవర్గాల సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీంల సభ్యులతో ఆయన సమీక్షించారు. ఎన్నికలలో వ్యయ లెక్కింపునకు ఏర్పాటు చేసిన , కమిటీలు, బృందాలు ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న, అప్పగించిన నగదు, మద్యం తదితర వివరాలను ఎఫ్ఎస్‌టి బృందాలు వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీం, వీడియో సర్వేయలెన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీమ్, ఎంసీఎంసి బృందాలు జిల్లాలో సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించేలా నోడల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటి చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని, ప్రతి ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు అకౌంటింగ్ టీమ్, విఎస్‌టి, వివిటిలు నమోదు చేయాలన్నారు. జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి, సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్యయ పరిశీలన అధికారులు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. అనుమానాస్పద బ్యాంకు లావాదేవీలు, 10 లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, ఆన్‌లైన్ ద్వారా మల్టి పుల్ లావాదేవీలపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఐన్‌కం టాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదులో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎంసి ఎంసి కమిటీ ద్వారా రోజువారి దినపత్రికల్లో వచ్చే పేయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలన్నారు. సోషల్ మీడియాపై పర్యవేక్షణపటిష్టంగా ఉంచాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎస్‌టి , వివిటి బృందాలు తనిఖీలు ముమ్మరం చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓటర్లకు ప్రలోభాలకు గురి చేసే అంశాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారిణి, జిల్లా సహకార అధికారి పద్మ, మహబూబ్‌నగర్ జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, సహకార ఆడిట్ అధికారి ట్టైటస్‌పాల్, నారాయణపేట జిల్లా వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి కె.కోదండరాములు, 7 అసెంబ్లీ సెగ్మెంట్ల సహాయ వ్యయ పర్యవేక్షణా అధికారులు, అకౌంట్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, వివిటి, ఎస్ఎస్‌టి బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం / వనపర్తి టౌన్ : ఓటుహక్కును కలిగి ఉన్న ప్రతి ఓటరు మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. స్వీప్ యాక్టివిటిలో భాగంగా జిల్లా కలెక్టర్ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం ఐడిఓసి ఆవరణలో ముగ్గుల పోటీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల మహిళలు ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యత ఆవశ్యకతను తెలిపే విధంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు అత్యంత ప్రాముఖ్యం ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు కోరుకున్న నాయకుడిని ఎంచుకోవడానికి ఓటు ఒక ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఓటు ప్రాముఖ్యతను చాటి చెప్పి ప్రజల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేయాలని స్వీప్ యాక్టివిటి ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం. నగేష్ , స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర్ , జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ బాయి, అదనపు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బైకు అదుపు తప్పి కింద పడి వ్యక్తి మృతి

ప్రజాపక్షం / చిన్నంబావి : మండలంలోని వెలగండ గ్రామానికి చెందిన బైక్ అదుపు తప్పి కింద పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం మండలంలోని వెలుగొండ గ్రామానికి చెందిన సాయిలు (48) తన వ్యక్తి గత పనుల నిమిత్తం వీపనగండ్ల మండల కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తూ మార్గ మధ్యలో అమ్మాయిపల్లి గ్రామ సమీపంలో రోడ్డుపై దుపు తప్పి కింద పడిపోవడంతో గమనించిన స్థానికులు పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితున్ని కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితుడు మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. దీనిపై కేసును నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యం

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలోకాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపే లక్ష్యమని మాలమహానాడు రాష్ట్రప్రధాన కార్యదర్శి ముచిపోతు శంకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశం, రాష్ట్రంలో ఎస్సి ఎస్టిబిసి మైనార్టీలు అర్థికంగా అభివృద్ధిచెందాలంటే కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగంమార్పుతోపాటు కుల,మతాలను ప్రోత్సహిస్తూ బడుగుబలహీన వర్గాల ప్రజలను అణచివేస్తుందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే కార్పొరేట్ వ్యవస్థ, కులవ్యవస్థను అణచివేస్తూ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తుందని, వచ్చేపార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలన్నారు.

మహిళా స్వయం సహాయక సంఘాలతో.. ఓటర్ అవగాహన కార్యక్రమాలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : మహిళా స్వయం సహాయక సంఘాలతో ఓటర్ అవగాహన కార్యక్రమాలు నగరంలో పలు కాలనీలో చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని, అంతేకాకుండా లా కాలేజ్, కూరగాయల మార్కెట్ బ్యాంక్‌లలో స్వీప్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. మెట్టుగూడ, సీతాఫల్ మండి, రాంనగర్ కూరగాయల మార్కెట్, పడాల రామ్ రెడ్డి లా కాలేజ్, యూసఫ్ గూడ, తార్నాక, అమీర్ పేట్, బేగంపేట్ సర్కిల్ పాటిగడ్డ, పిడబ్ల్యూడి కోసం సాక్ష్యం యాప్‌పై అవగాహన కల్పించారు. చార్మినార్ జోన్ కార్యాలయంలో సెక్టార్ ఆఫీసర్ బిఎల్ఓ, సూపర్‌వైజర్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల వారీగా పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, అందు కోసం రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, మురికివాడలు, మార్కెట్‌లకు వెళ్లి ఓటరు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా చేయాలని జోనల్ కమిషనర్ కోరారు.

ఇసి నిబంధనల మేరకు పనిచేయాలి

ఎన్నికల వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమారన్, అమిత్ శుక్లా

ప్రజాపక్షం/హైదరాబాద్ : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఆయా నోడల్ అధికారులు ఎన్నికలకు సంబంధించిన విధులను నిర్వర్తించాలని వ్యయ పరిశీలకులు సెంథిల్ కుమారన్, అమిత్ శుక్లా సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నియమించిన, జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు జిల్లా ఎన్నికల అధికారి, సిపి, రిటర్నింగ్ అధికారులు, ఆయా నోడల్ అధికారులు, ఆయా శాఖల ఎన్‌ఫోర్స్‌మెంట్ నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అధికారులందరూ నడుచుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరించారు. అదనపు పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్ పోలీస్ శాఖ ద్వారా చేస్తున్న ఆయా పనులు, ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు శుభాకాంక్షలు..

ప్రజాపక్షం/హైదరాబాద్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలో తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడుకు పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయుడు, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోలంపల్లి అశోక్‌లు శుక్రవారం కలిశారు. శనివారం చంద్రబాబు 74వ పుట్టినరోజును పురస్కరించుకొని పూలబోకే, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

55 వేల ఉద్యోగాలు సృష్టించిన 'అప్‌గ్రాడ్'

ఆరు లక్షల మంది నిపుణులకు శిక్షణ

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆసియాలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ స్కిలింగ్, వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్ మేజర్‌లలో ఒకటైన 'అప్‌గ్రాడ్' ఒకే సంవత్సరం 55 వేల ఉద్యోగాలు సృష్టించిందని అప్‌గ్రాడ్ సహ వ్యవస్థాపకుడు, ఎం.డి. మయాంక్ కుమార్ తెలిపారు. వార్షిక ప్లేస్‌మెంట్‌లలో స్థిరమైన వృద్ధి, ఈ ఉద్యోగాల కల్పనతో ఎఫ్వై 24 ముగించామన్నారు. కొత్త ఉద్యోగాలు, కెరీర్ స్విచ్‌లు, ప్రమోషన్ల ద్వారా దాదాపు మూడు వేల మంది జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వార్షిక సిటిసి రూ. 4.5 ఎల్పీఏ నుంచి గరిష్టంగా రూ. 1.80 కోట్ల వరకు ఉంటుందన్నారు. మార్కెటింగ్, డేటా, టెక్ డొమైన్‌లలో నియామకాలు బలంగా ఉన్నాయన్నారు. దాదాపు 50 శాతం మంది అభ్యాసకులు ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో ఉన్నారన్నారు. మిగిలిన వారు పూణే, కోల్‌కతా, హైదరాబాద్, నోయిడా, గుర్గావ్, అహ్మదాబాద్‌లలో ఉన్నారని తెలిపారు. కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు ప్రాంతాలు కూడా ప్రతిభను ప్రరోత్సాహించే మార్కెట్లుగా ఉన్నాయన్నారు. కోవిడ్ అనంతరం మహిళా నిపుణులు నైపుణ్యాన్ని పెంచుకోవడానికి లేదా 'రిటర్నిషిప్' ప్రోగ్రామ్‌ల ద్వారా వర్క్‌ఫోర్స్‌లో తిరిగి ప్రవేశించడానికి ప్రోత్సాహం ఉందన్నారు. దాదాపు మూడింట రెండు వంతుల మహిళా నిపుణులు చేరారన్నారు. అప్‌గ్రాడ్ జెన్ఏఐ, డేటా, బేఐ/ఎంఎల్, టెక్నాలజీలో ఉచిత కోర్సుల కోసం 1.4 లక్షలకు పైగా నమోదు చేసుకున్నారని వివరించారు. తక్షణ నైపుణ్యం యాప్‌ల కోసం ఇండియా ఇంక్ నుంచి నిరంతర డిమాండ్‌కు భరోసా ఇస్తుందన్నారు. తమ అభ్యాసకులకు కెరీర్ ఫలితాలు అందించడానికి బూట్‌క్యాంప్‌లు, ధృవీకరణలతో బలమైన సమీకృత లెర్నింగ్ సూట్‌ను రూపొందించామని తెలిపారు. ఫ్రెషర్లు, ఉద్యోగార్థులు, మిడ్ కెరీర్, సీనియర్ నిపుణులు ఉద్యోగాల కోసం నైపుణ్యం పొందేందుకు విస్తృతమైన శిక్షణ అవసరమన్నారు. వ్యూహాత్మక వ్యాపార విలీనాల ద్వారా ఒక మాస్టర్ బోధనా విధానాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎఫ్వై 24లో అప్‌గ్రాడ్ ఎంటర్‌ప్రైజ్ ఆర్మ్ దాదాపు ఆరు లక్షల మంది కార్పొరేట్ నిపుణులకు శిక్షణ ఇచ్చామన్నారు. పోర్ట్‌ఫోలియో ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా ఒక సంవత్సరంలో వెయ్యి మధ్య, పెద్ద క్లయింట్‌లకు సేవలు అందించిందన్నారు. భారతదేశం అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్, స్కిలింగ్ మేజర్‌గా స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుందన్నారు.

రెండోరోజూ ఒక నామినేషన్

జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ప్రతినిధి : పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి రెండోరోజైన శుక్రవారం ఒక్కరు నామినేషన్లు దాఖలుచేశారని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి భారతరాష్ట్రసమితిపార్టీ అభ్యర్థిగా రేపల్లెశివ(ఆర్ఎస్)ప్రవీణ్‌కుమార్ ఒకసెట్ నామినేషన్‌పత్రాలను దాఖలుచేశారని తెలిపారు. మొదటి, రెండోరోజున కలుపుకొని ఇప్పటివరకు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలుచేశారని తెలిపారు.

మానవత్వంచాటిన రత్నగిరి ఫౌండేషన్

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : కొల్లాపూర్ ఎన్‌టిఆర్ చౌరస్తా పోస్టాఆఫీస్ దగ్గర చంటిపిల్లతో ఉన్న అభాగ్యురాలి దంపతులకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ టూరిజంశాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరవర్గం డబ్బాపాలు, మంచినీరు, అంబలిఅందించి మానవత్వం చాటుకున్నారు. వేసవికాలంలో రత్నగిరిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ నిర్వాహకులు కేతూరిధర్మతేజ బృందం చలికేంద్రాలతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

వివాహ వేడుకలలో పాల్గొన్న ఎంపిపి

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : మండలకేంద్రంలోని పోలకరుణాకర్‌రెడ్డి అనురాధ ఆహ్వానంమేరకు పిఎంఆర్‌ఫంక్షన్‌హాల్లో సంగీతారెడ్డి కార్తీక్‌రెడ్డి వివాహ వేడుకలో ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా వాసవిగార్డెన్‌లో కొత్తపేటరాకేష్(చత్రినాథ్) సోదరుడు రవీంద్రసాగర్ రాధిక వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జడ్పిటిసి మేకలగౌరమ్మచంద్రయ్య, పెద్దకొత్తపల్లి సింగిల్‌విండోచైర్మన్ శ్రీనివాసులు, పెద్దకొత్తపల్లి సింగిల్‌విండోమాజీచైర్మన్ బాలస్వామి,పెద్దకొత్తపల్లిమాజీరైతు సమన్వయసమితి అధ్యక్షులు లోకినేని లక్ష్మణరావు, గంట్రావుపల్లి సర్పంచ్ పగడాల చిన్నయ్య, వెన్నచర్లగ్రామ ఎంపిటిసి రవికుమార్, మాజీ ఎంపిటిసి దండునర్సింహ్మ పాల్గొన్నారు.



తెలంగాణరాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్

పలు వివాహవేడుకలలో తెలంగాణరాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో గ్రామమాజీసర్పంచ్ బత్తులకుర్మయ్య ఆహ్వానంమేరకు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వాసవి ఫంక్షన్‌హాల్, పిఎంఆర్ ఫంక్షన్‌హాలులో పాల్గొని వివాహవేడుకల్లో సిజేఆర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి సింగిల్‌విండోచైర్మన్ బుదుగు శ్రీనివాసయాదవ్, కొత్తపేటరాకేష్, మేకలచంద్రయ్యయాదవ్, బత్తుల కుర్మయ్య, ఎంపిటిసి ఖాజ, మాజీఎంపిటిసి దండునర్సింహ్మ, మాజీసర్పంచులు వెంకటేశ్వర్‌రెడ్డి, రాంలాల్‌నాయక్ పాల్గొన్నారు.

వెల్దండ పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

ప్రజాపక్షం/వెల్దండ : కల్వకుర్తి డిఎస్‌పి వెంకటేశ్వర్లు వెల్దండ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా స్టేషన్‌లోగల రికార్డులను, దొంగలపట్ల అప్రమత్తంగా ఉండాలని, కొత్తవ్యక్తులు కనిపిస్తే సమాచారం అందజేయాలని సూచించారు. వచ్చేపార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు చర్యలుచేపట్టాలని ఆయన ఆదేశించారు. సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ రవి ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/వెల్దండ : మండలపరిధిలోని చెరుకూరు గ్రామానికిచెందిన మాజీ ఉపసర్పంచ్ తండ్రి పురుగులలింగయ్య అనారోగ్యానికిగురై శుక్రవారం మృతిచెందాడు. ఈవిషయం తెలుసుకున్న రాష్ట్రఫుడ్ కమీషన్‌చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డివారి పార్థివదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు భీమయ్య, మైసయ్య, శ్రీను,కొండల్, లాలయ్య, యాదయ్య, జంగయ్య, సైదులు, సతీష్, సుమన్‌నాయక్ ఉన్నారు.

డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో ఇద్దరికి రిమాండ్

ప్రజాపక్షం/కల్వకుర్తి : డ్రంక్‌అండ్‌డ్రైవ

మరో ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ల దాఖలు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానానికి రెండో రోజు మరో ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి గౌతం తెలిపారు. శుక్రవారం నాడు ఓరుగంటి వెంకటేశ్వర్లు, రాజేష్ మిశ్రా శివ్, పెండ్యాల సాయి వరప్రసాద్, చలిక చంద్రశేఖర్, కుడుపూడి వివి ఎస్ నారాయణలు దాఖలు చేసారన్నారు. వీరిలో నారాయణ రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేసారు. తొలి రోజు దాఖలైన 8 నామినేషన్లతో కలిపి రెండో రోజుకు 15కు చేరుకొంది.

బిషప్ ఆశీర్వాదం తీసుకున్న బిఆర్ఎస్ నేతలు

ప్రజాపక్షం/మల్కాజ్‌గిరి: సికింద్రాబాద్‌లోని క్రైస్తవ మతపెద్దలు ఆర్క్ బిషప్ కార్డినల్ పూల ఆంటోనినీ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత, ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డిలు శుక్రవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. అభ్యర్థుల తరపున పూల ఆంటోని ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు లియోనార్డ్, మహేష్, లియో, తిమోతి, ఆనంద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులు రానున్న ఎన్నికల్లో అధిక మెజార్టీతో గెలివాలని వారు దీవెనలు అందజేశారు.

రూ. 1.05 కోట్ల నగదు స్వాధీనం

ప్రజాపక్షం/నవాబుపేట్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భారీగా నగదును పట్టుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మోమిన్‌పేట్ సిఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం నవాబుపేట ఎస్ఐ భరత్ భూషణ్ వాహనాల తనిఖీలు చేపడుతుండగా మోకిలా నుండి నవాబుపేట్ వస్తున్న మరుగు రవీందర్ రావుకు చెందిన టిఎస్ 09ఇక్యు 0004 నెంబర్ గల ఈనోవా కారులో రూ. కోటి 5 లక్షల నగదును పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేనందున భారీ మొత్తంలో నగదు పట్టుబడడంతో వాటిని ఐటి అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు 50వేలకు నుంచి డబ్బులను తీసుకు వెళ్ళవద్దని అన్నారు. ఒకవేళ నగదు తీసుకెళితే తగిన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని లేనియెడల ఆ నగదును సీజ్ చేసి సంబంధిత శాఖ అధికారులకు అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

వ్యయపరిశీలన బృందాలు అప్రమత్తం

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేసిన నాటి నుండి ఎన్నికలు ముగిసే వరకు అభ్యర్థులు చేసే ఖర్చు వివరాలను వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళాలు సూచించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్స్, వీడియో సర్వేలెన్స్, వీడియో వ్యూయింగ్, అకౌంటింగ్, షాడో బృందాలతో కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని బృందాలు సమన్వయంతో పని చేస్తూ నిబంధనలను ఖచ్చితంగా అమలు జరిగేలా చూడాలని, సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. అనుమానస్పద ఖాతాలను చెక్ చేయాలని ఇన్‌కం టాక్స్, బ్యాంకు అధికారులను ఆదేశించారు. అకౌంటింగ్ టీం సభ్యులు షాడో అబ్జర్వేషన్ రిజర్వేషన్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ర్యాలీలు, సమావేశాలు నిర్వహించిన పార్టీ ఖర్చులను నిర్ణయించిన ధరల ప్రకారం నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి ద్వారా ఎన్నికల్లో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయంలో నమోదు చేయాలన్నారు. ఎంసిఎంసి కమిటీ ద్వారా రోజు వారీ దినపత్రికల్లో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలని, సోషల్ మీడియాపై పటిష్ట నిఘా ఉండాలన్నారు. లావాదేవీలపై పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం సివిజిల్ యాప్, టోల్ ఫ్రీ నంబర్ కాల్ సెంటర్, గ్రీవెన్స్ కమిటీ సెంటర్‌లను వ్యయ పరిశీలకులు తనిఖీ చేసి అక్కడి పని విధానాన్ని పరిశీలించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి కృష్ణారెడ్డి,వ్యయ సంబంధింత మానిటరింగ్ నోడల్ అధికారి రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని గెలిపించే బాధ్యత మనది

ప్రజాపక్షం/చర్లపల్లి: బిఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించే బాధ్యత అందరిదని ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ కన్వేన్షన్‌లో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ లక్ష్మారెడ్డి విచ్చేసి మాట్లాడుతూ మనమందరం కష్టపడి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులకు మల్కాజ్‌గిరిలో ఓటు హక్కు కూడా లేదని ఆయన అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేమూరి మహేష్‌గౌడ్, కనకరాజ్‌గౌడ్,జావుండ్ల ప్రభాకర్‌రెడ్డి,నారెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,దప్పు గిరి బాబు,సారా అనిల్,కొలా నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

ప్రజాపక్షం/నాగారం : నాగారంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ పంగ హరిబాబులు మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గూడురు చక్రపాణి గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి,మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మాకాలేజీ వార్షికోత్సవం

ప్రజాపక్షం/దుండిగల్ : మర్రి లక్ష్మారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఫార్మా కళాశాలలో ఎలిసియం 2కే 24 పేరిట ఘనంగా అన్యువల్ డే ఈవెంట్‌ను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఫౌండర్ సెక్రటరీ మల్కాజ్‌గిరి ఎంఎల్ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో అన్యువల్ డే ఘనంగా నిర్వహిస్తామని కళాశాల అన్ని రంగాల్లో ప్రతిభను కనుపరిచి విద్యార్థులు బహుమతులు అందజేస్తామని, పోటీ ప్రపంచంలో నూతన సాంకేతిక అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కుమారి అను శ్రీయా రెడ్డి, ట్రెజరర్ మమత రాజశేఖర్ రెడ్డి, డైరెక్టర్ పి.శ్రీధర్, ప్రిన్సిపల్ డా॥ మురళీ ప్రసాద్, ఫార్మా ప్రిన్సిపల్ డాక్టర్ అర్జుబ్ మాలిక కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

తాండూరులో బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్

బిజెపిలో చేరిన గౌతాపూర్ ఎంపిటిసి నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/తాండూరుః తాండూరులో బిఆర్ఎస్‌కు దెబ్బమీది దెబ్బ పడుతుంది. పార్లమెంట్ ఎన్నికలు సమీపస్తున్న సమయంలో బిఆర్ఎస్ మరో బిగ్ షాక్ తగిలింది. ఈ పాటికే ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. స్థానిక తాజ మాజీ ఎంఎల్ఎ పైలెట్ రోహిత్‌రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరు గాంచిన ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం రాత్రి చేవెళ్ళ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీ కుండువ కప్పుకున్నారు. తాండూరు మండల పరిధి గౌతాపూర్ ఎంపిటిగా కొనసాగుతున్న నరేందర్‌రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణముదిరాజ్‌లతో కలసి అజీజ్‌నగర్‌లో చేవెళ్ళ పార్లమెంట్ కార్యాలయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజాపక్షం/ నిజాంపేట్ : ప్రతి ఇంటికి సక్రమంగా నీటి సరఫరా చేయాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని జలమండలి కార్యాలయాన్ని కూన సందర్శించారు. జలమండలి కార్యాలయానికి సంబంధించిన నీటి సరఫరా వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జీడిమెట్ల పారిశ్రామిక వాడ జలమండలి కార్యాలయానికి వచ్చే బస్తీలు, కాలనీలలోని ఇళ్ల సముదాయాలకు నీటి సరఫరాను సక్రమంగా అందించాలని సూచించారు. నీటి సరఫరా విషయంలో అధికారులు అలసత్వం వహించినా, నీటిని అందించకపోయినా సహించేది లేదని హెచ్చరించారు. జలమండలి కార్యాలయంలో నీటి దందాలను మానుకోవాలని, వేసవి కాలంలో నీటి కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ అండ

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రంజీత్‌రెడ్డి

ప్రజాపక్షం/తాండూరు: కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాలకు అండగా నిస్తుందని చేవెళ్ళ ఎంపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజీత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బషీరాబాద్ మండల పరిధి ఏకాంభరి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్థానిక ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డితో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మైల్వార్ నుండి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. బషీరాబాద్ మండలంలో మైల్వార్, దామర్‌చెడ్, బషీరాబాద్, నవల్గ, గొటిగా కుర్దు తదిత గ్రామాలలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి గడ్డం రంజీత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రంలో సుభీక్షంగా ఉంటారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కూడు కల్పించిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓటు వేయాలని కోరారు. చేవెళ్ళ పార్లమెంట్ స్థానాన్ని భారీ మేజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 14ఎంపి స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమన్నారు. స్థానిక ఎంఎల్ఎ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. కావున వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటు వేసి చేవెళ్ళ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజీత్‌రెడ్డిని అత్యాధిక మేజార్టీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్, జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, బుయ్యని సత్యనారాయణరెడ్డి, కరణం పురుషోత్తమరావు తదితరులు ఉన్నారు.

రంజిత్‌రెడ్డికి ఇతరపార్టీలనుండి పోటీలేదు

రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన సీతరంజిత్ రెడ్డి

ప్రజాపక్షం/నవాబుపేట్ : చేవెళ్ల ఎంపిగా రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఎంపి రంజిత్‌రెడ్డి సతీమణి సీత రంజిత్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పమే రంజిత్‌రెడ్డి లక్ష్యమన్నారు. రంజిత్‌రెడ్డి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి నినాదంగా ఐదు సంవత్సరాలు ఎంపిగా నిర్వహించారన్నారు. గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తుంటే ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రంజిత్ రెడ్డి గెలిపించాలని మద్దతు తెలుపుతున్నారని, ఈ ప్రభంజనం చూస్తుంటే ఎంపి ఎన్నికల్లో భారీ మెజార్టీతో రంజిత్ రెడ్డి మరోసారి గెలవబోతున్నారన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంతో బలంగా ఉందని ఎంపి రంజిత్ రెడ్డికి ఇతర పార్టీల నుంచి పోటీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, మహిళా మండల అధ్యక్షురాలు ప్రభావతిఆనందం, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, కొండల్ యాదవ్, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, శివ ప్రసాద్,కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

మహావీర్ బ్యాంక్ ప్రజలకు విస్తృత సేవలందించాలి

మేయర్ జక్క వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/బోడుప్పల్ : మహావీర్ బ్యాంకు సేవలు ఫిర్జాదిగూడ నగర ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో అభినందనీయమని మేయర్ జక్క వెంకట్‌గౌడ్ అన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ బ్యాంక్‌ను మేయర్ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు నిర్వాహకులు మాట్లాడుతూ మహావీర్ బ్యాంకు సేవలు గత 25 సంవత్సరాల కిందట 1999లో ప్రారంభమైందని తెలిపారు. ఇప్పుడు ఈ బ్యాంకు 8 శాఖలకు విస్తరించిందని తెలిపారు. ఫిర్జాదిగూడలో ఏడవ శాఖను ప్రారంభించామని, వచ్చే నెలలో మేడ్చల్‌లో తమ 8వ శాఖను ప్రారంభించనున్నట్లు తెలిపారు. బ్యాంకులు నిర్వహించే అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, కార్పొరేటర్లు మద్ది యుగేందర్‌రెడ్డి, కౌడే పోచయ్య, మధుసూధన్‌రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారి, సీనియర్ వైస్ చైర్మన్ హరినారాయణ్ వ్యాస్, వైస్ చైర్మన్ మహావీర్ చంద్ కొఠారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బిజెపి మోసపూరిత వాగ్దానాలు

ఎమ్మెల్యే కెపి వివేకానంద

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట : మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా శుక్రవారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జయరాం నగర్, గణేష్ హౌసింగ్ సొసైటీ, శ్రీ కృష్ణా నగర్, మహా నగర్ కాలనీ, రుక్మిణి ఎస్టేట్స్, ప్రశాంత్ నగర్ కాలనీలలో ఎమ్మెల్యే కెపి వివేకానందా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ మతం పేరుతో బిజెపి రాజకీయాలు చేస్తుంటే, మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ నీచమైన రాజకీయాలు చేస్తున్నాయి. ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు హెలికాప్టర్లలో వచ్చి హాయ్, భాయ్ చెప్పే నాయకులే తప్ప స్థానిక సమస్యలపై వారికి కనీస అవగాహన లేదన్నారు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తే ప్రజా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి రేట్టింపు వేగంతో జరుగుతుందన్నారు. కావున రానున్న ఎన్నికల్లో ప్రజలంతా బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, వేణు, జయరాం నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కుంటి మల్లేష్, రుక్మిణి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎంపి రంజిత్‌రెడ్డికి నిరసన సెగ

రంజిత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటు నినాదాలు

ప్రజాపక్షం/తాండూరు : మండల కేంద్రమైన బషీరాబాద్‌లో చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డిని అడ్డుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ నుండి స్థానిక ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారానానికి శ్రీకారం చుట్టారు. మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపి రంజీత్‌రెడ్డికి స్థానిక ప్రజల నుండి నిరసన సెగ ఎదురైంది. మండల కేంద్రమైన బషీరాబాద్‌లో రైలు ఆపాలని కోరుతూ అన్ని పార్టీలు కలపి జైరాం చారి ఆధ్వర్యాన ధర్నా చేసిన విషయం తెలిసిందే. 25రోజులు ధర్నాకు దిగిన సమస్యను పరిష్కారం కాలేదని తెలిపారు. మా సమస్యలను వివరిద్దామని చూస్తే తమతో ఎంపి రంజీత్‌రెడ్డి మాట్లాడకుండా అవమాన పర్చారని వారు మండిపడ్డారు. తమతో మాట్లాడకుండా బషీరాబాద్ మండల నాయకులు దీనిని అడ్డుకుంటున్నారని, వచ్చే ఎన్నికలలో ఎంపి రంజీత్‌రెడ్డి ఎట్లా గెలుస్తాడో తాము చూస్తామని మండిపడ్డారు. తాము ఎవ్వరికి ఓటు వేయాలో తమకు తెలుసునంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యలను పట్టించుకోని ఎంపి రంజీత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో చేసేది లేక ఎంపి రంజీత్ రెడ్డి ప్రచార రథం దిగి వెళ్ళిపోయారు.

పాఠశాలలో పనులు పూర్తి

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టవల్సిన నిర్మాణ పనులు ఒక లక్ష్య ఆదర్శ పాఠశాలలో చేపట్టవల్సిన నిర్మాణ పనులు ఒక లక్ష వరకు ఉన్న నిర్మాణ పనులు రెండు రోజుల్లో గ్రౌండ్ చేసి ప్రారంభించాలని ఆదేశించారు. మంజురైన నిధులతో పాఠశాలలో చేపట్టిన మేజర్, మైనర్ నిర్మాణ పనులు, ఇజిఎస్, పంచాయతీ రాజ్ ఎ స్ఇడిలు, ఎఇలు ఇప్పటివరకు గుర్తించిన పనులను త్వరిత గతిన పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. పాఠశాలలో అవసరమైన పనులకోసం స్థానికంగా ఉండే ప్ర జాప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకుంటూ నాణ్యతతో కూడిన పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ రేణు కాదేవి, డిఆర్‌డిఓ శ్రీనివస్ ,డిపిఒ జయసుద అన్ని మండలాల డిఇలు ,ఎఇలు పాల్లొన్నారు.

గ్రామ సమస్యలపై రిపోర్టు ఇవ్వాలి

వికారాబాద్‌లోని స్పెషల్ అధికారులు పంచాయితీ కార్యదర్శిలు ప్రతి గ్రామలోని సమస్యలపై సమావేశలు ఏర్పాటు చేసి రిపోర్టు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను అదేశించారు. టెలి కాన్ఫరేన్స్ ద్వారా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిలు ప్రతి రోజు మీ పరధిలో ఉన్న గ్రామాలను పర్యవేక్షించాలని, గ్రామ పరిశుభ్రత తాగునీరు విద్యుత్, వీది లైట్లు నర్సరీ, హరితాహరం మొదలైన గ్రామ సమస్యలపై సమావేశలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరంచే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ డిపిఓ జయసుద , ఏంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

కుల, మత, వర్గాలకు అతీతంగా అభివృద్ధి

బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

ప్రజాపక్షం/నిజాంపేట్ : పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కుల మత వర్గాలకు అతీతంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చామని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్‌నగర్‌లోని ఎంజెఎస్ గార్డెన్‌లో పాస్టర్‌ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కెపి వివేకానంద విచ్చేసి మాట్లాడుతూ సర్వమత సారం, బిఆర్ఎస్ పార్టీ మతమని అన్నారు. నిరుపేద క్రైస్తవ సోదరులకు బట్టల పంపిణీ చేసి అందరిని సమదృష్టితో బిఆర్ఎస్ చూసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నిరుపేదలకు ప్రభుత్వ పథకాలను అందడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరిగిందంటే కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపి భారీ మెజారిటీతో బిఆర్ఎస్‌ని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో నాయకులు సురేశ్ రెడ్డి, భాస్కర్, అశోక్, శ్రీకాంత్, సత్యనారాయణ, శౌరి, అబ్రహం, రాజు, ప్రకాష్, అమృత్ కుమార్ పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డిని గెలిపించుకుందాం

కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట : మల్కాజ్‌గిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటావని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశం కార్పొరేటర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గ

క్రీడ

బాదేసిన కెఎల్ రాహుల్, డికాక్..

చెన్నైపై 8 వికెట్ల తేడాతో లక్నో విజయం

లఖ్‌నవూ: ఐపిఎల్ 2024లో లక్నో నాలుగో విజయాన్ని నమోదు చేసింది. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 176 పరుగులు చేసింది. జడేజా (57*) అర్ధశతకం చేయగా, రహానే (36), మొయిన్ అలీ (30), ధోనీ (28) రాణించారు. లక్నో బౌలర్లలో కృనాల్ 2, మోసిన్, యశ్ ఠాకూర్, బిష్ణోయ్, స్టోయినిస్ తలో వికెట్ తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన లక్నో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెఎల్ రాహుల్ (82; 53 బంతుల్లో), డికాక్ (54; 43 బంతుల్లో) అర్ధశతకాలతో చెలరేగిపోయారు. చెన్నై బౌలర్లలో ముస్తాఫిజుర్ 1, పతిరన 1 వికెట్ తీశారు.

అమెరికాలో క్రికెట్ చూసేవాళ్లే తక్కువ!

మరి అక్కడెందుకు టి20 వరల్డ్ కప్?

న్యూఢిల్లీ : ఐసిసి వరల్డ్ కప్ 2024కు అమెరికా, కరేబియన్ ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెలిసిందే. ఈ మెగా టోర్నీ జూన్ ప్రారంభంలో మొదలు కానుంది. ఇప్పటికే ఆయా దేశాలు సన్నాహాలు ప్రారంభించాయి. ఏప్రిల్ చివరి వారంలో బిసిసిఐ ఇండియన్ క్రికెట్ టీమ్‌ను ప్రకటించే అవకాశం ఉంది. ఏ ఆటగాళ్లకు అమెరికా ఫ్లైట్ ఎక్కే అవకాశం వస్తుందా? అని ఆసక్తికర చర్చలు సాగుతున్నాయి. అలానే క్రికెట్‌కు పెద్దగా ప్రాధాన్యం లేని అమెరికాలో టి20 వరల్డ్ కప్ ఎందుకు జరుగుతోంది? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రశ్నకు సమాధానం తెలియాలంటే అమెరికా క్రీడల చరిత్ర గురించి తెలుసుకోవాల్సిందే. ఒకప్పుడు, క్రికెట్ అమెరికా నేషనల్ గేమ్ అని మీకు తెలుసా? మీరు విన్నది నిజమే ఒకప్పుడు అమెరికాలో క్రికెట్ చాలా పాపులర్. కానీ సమయం గడిచేకొద్దీ, అది మరుగున పడిపోయింది, బేస్ బాల్, ఫుట్‌బాల్‌కు క్రేజ్ పెరిగింది. అమెరికాలో క్రికెట్ ప్రయాణం 1751లో ప్రారంభమైంది. దేశాభివృద్ధితోపాటు క్రీడా ప్రాధాన్యతలు కూడా పెరిగాయి. ఐదు రోజుల క్రికెట్ మ్యాచ్‌లు, వేగవంతమైన జీవనశైలికి బోరింగ్‌గా తోచాయి. మరో వైపు బేస్‌బాల్ తక్కువ సమయంలో పూర్తవుతుండటం, రూల్స్ ఈజీగా ఉండటంతో క్రమంగా పాపులర్ అయింది. వీటికితోడు అమెరికన్ సివిల్ వార్, రెండు ప్రపంచ యుద్ధాల వైరుధ్యాలతో క్రికెట్ మరుగునపడింది. బేస్‌బాల్ అమెరికా ఎంటర్‌టైన్‌మెంట్‌గా మారింది. నేషనల్ లీగ్ వంటి ప్రొఫెషనల్ లీగ్‌ల ఆవిర్భావంతో అమెరికాలో బేస్ బాల్ స్థానం బలపడింది. క్రికెట్ క్రమంగా వెనకబడింది.

సాకర్, టెన్నిస్ ముందు తేలిపోయిన క్రికెట్

సాకర్, టెన్నిస్ వంటి ఇతర క్రీడలు అమెరికన్ స్పోర్ట్స్‌లో తమకంటూ స్థానం సంపాదించుకున్నాయి. కానీ క్రికెట్ ప్రభావం తక్కువైపోయింది. పాఠశాలలు, కళాశాలల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ, బేస్‌బాల్, ఫుట్‌బాల్‌కు ఉన్న క్రేజ్ ముందు క్రికెట్ ఆకర్షించలేకపోయింది.

టి20 ఎంటర్‌టైన్‌మెంట్‌పై నమ్మకం

యుఎస్‌లో జరగనున్న టి20 ప్రపంచ కప్ కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గణనీయమైన సంఖ్యలో ఉన్న సౌత్ ఆసియన్ల సహా మిలియన్ల మంది క్రికెట్ ప్రేమికుల ఉనికి, అమెరికన్ ప్రేక్షకులను ఆకర్షించగలదని భావిస్తున్నారు. బాస్కెట్‌బాల్, టెన్నిస్, గోల్ఫ్ వంటి క్రీడల నుంచి క్రికెట్ కఠిన సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ, చిన్న ఆశతో ప్రయత్నాలు చేపడుతున్నారు. పొట్టి క్రికెట్ ఫార్మాట్ సంపాదించిన క్రేజ్ అమెరికన్లను ఆకర్షించగలదని భావిస్తున్నారు. క్రికెట్ ఔత్సాహికులు ఆశను కలిగి ఉన్నారు. పట్టుదల, ప్యాషన్‌తో క్రికెట్ మరోసారి అమెరికన్ల హృదయాల్లో సముచిత స్థానాన్ని తిరిగి పొందుతుందని విశ్వసిస్తున్నారు.

విరాట్‌కు అరుదైన గౌరవం

మైనపు విగ్రహ ఆవిష్కరణ

ముంబయి : టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి అరుదైన గౌరవం దక్కింది. ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా గురువారం (ఏప్రిల్ 18) జైపుర్ నహర్‌ఘర్ వాక్స్ మ్యూజియంలో విరాట్ మైనపు విగ్రహాన్ని ఆవిష్కరణ జరిగింది. మ్యూజియం ఫౌండర్, డైరెక్టర్ అనూప్ ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ విగ్రహం బరువు 35 కేజీలు ఉంటుందని అనూప్ పేర్కొన్నారు. ఇక శుక్రవారం నుంచి టూరిస్ట్‌లు చూడడానికి అనుమతి ఇచ్చారు. టీమ్‌ఇండియా జెర్సీతో రెండు చేతుల్లో బ్యాట్ పట్టుకున్న విరాట్ విగ్రహం టూరిస్ట్‌లను ఆకట్టుకుంటోంది. ఇక ఇప్పటికే డిల్లీ మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో విరాట్ మైనపు విగ్రహం ఉంది. ఈ మ్యూజియంలో క్రికెట్ గాడ్ సచిన్ తెందుల్కర్, టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ఎమ్ ఎస్ ధోనీ విగ్రహాలు ఉన్నాయి. ఇక మ్యూజియం నిర్వాహకులు గత వారం ఈ మైనపు విగ్రహ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. 'గత కొంతకాలం నుంచి పర్యాటకులు, ముఖ్యంగా పిల్లలు, యువత నుంచి విరాట్ కోహ్లీ విగ్రహాన్ని తయారు చేయాలనే డిమాండ్ ఉంది. అందుకే ఈ విగ్రహం ఏర్పాటు చేశాం' అని మ్యూజియం ఫౌండర్ అనూప్ తెలిపారు.

టీజర్ కి డేట్ అండ్ టైమ్ ఫిక్స్!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కార్తికేయ చివరిసారిగా బెదురులంక 2012 లో కనిపించారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఇటీవల తన తదుపరి ప్రాజెక్ట్ భజే వాయు వేగంను అనౌన్స్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. రిలీజ్ చేసిన పోస్టర్ సైతం అందరినీ ఆకట్టుకుంది. మేకర్స్ ఇప్పుడు ఈ చిత్రం నుండి టీజర్ విడుదలపై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను అందించారు. రేపు మధ్యాహ్నం 2.25 గంటలకు టీజర్ ను రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు. ఇదే విషయాన్ని వెల్లడించడానికి సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసారు. కార్తికేయ చేతిలో బ్యాట్ తో ఉండి, పరిగెడుతున్న పోస్టర్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుంది. డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి డైరక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. రధన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

స్త్రీ థ్రిల్లర్ పై లేటెస్ట్ అప్డేట్!

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల విడుదలైన ది ఫ్యామిలీ స్టార్ బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరితో తన తదుపరి స్త్రీ థ్రిల్లర్ (విడి 12) కోసం హార్డ్ వర్క్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవల హైదరాబాద్లో ప్రారంభమైంది మరియు ఈ షెడ్యూల్ లో విజయ్ దేవరకొండపై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. లేటెస్ట్ అప్డేట్ ఏంటంటే, ఏప్రిల్ 28, 2024న ప్రారంభమయ్యే తదుపరి షెడ్యూల్ కోసం చిత్ర బృందం వైజాగ్కు వెళ్లనుంది. దీని గురించి త్వరలో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. భారీ బడ్జెట్తో తెరకెక్కుతున్న ఈ స్త్రీ థ్రిల్లర్ ను సితార ఎంటర్టైన్మెంట్స్, ఫోర్చర్ ఫోర్ సినిమాస్ లు సంయుక్తం గా నిర్మిస్తున్నాయి. కథానాయిక పాత్ర కోసం భాగ్యశ్రీ బోర్సే మరియు మమితా బైజు పరిశీలనలో ఉన్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న శర్వానంద్ 'మనమే' టీజర్!

టాలీవుడ్ హీరో శర్వానంద్ వరుస చిత్రాలు చేస్తూ, కెరీర్‌లో దూసుకు పోతున్నారు. డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ ''మనమే''. ఈ చిత్రం అనౌన్స్ మెంట్ తోనే అందరిలో ఆసక్తి నెలకొంది. కృతి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రం నుండి టీజర్ ను తాజాగా విడుదల చేసారు మేకర్స్. టీజర్‌లో శర్వానంద్ చెప్పిన డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. కృతి శెట్టి చాలా గ్లామరస్ గా కనిపించింది. టీజర్‌ను చూస్తుంటే డిఫెరెంట్ లవ్‌స్టోరీను శ్రీరామ్ ఆదిత్య చూపించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సమ్మర్‌ను టార్గెట్ చేసుకున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వ ప్రసాద్, వివేక్ కూచిభోట్ల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాటం ప్రారంభం : ఖర్గే



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఓటర్లు జాగ్రత్తగా ఓటు వేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సాధికారత, సమానావకాశాల కొత్త శకం ఆవిష్కారం కానుందన్నారు. తొలి విడత పోలింగ్‌తో మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పోరాటం ప్రారంభమైందని 'ఎక్స్' వేదికగా ఖర్గే పేర్కొన్నారు. ఓటు జాగ్రత్తగా వేయాలని 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను అభ్యర్థిస్తున్నానన్నారు. 'గత 10 ఏళ్ల కొనసాగతున్న నిరుద్యోగం కంటే యువ న్యాయ్ ద్వారా 'ఉద్యోగ విప్లవం'కు ఓటు వేస్తారని తాను కచ్చితంగా భావిస్తున్నానన్నారు. మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం కోసం, వారి గృహ పొదుపులను 50 సంవత్సరాల కనిష్టానికి తగ్గించిన ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కఠినమైన చర్యలు తీసుకునే 'నారి న్యాయం' హామీలకు ప్రజలు ఓటు వేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 'రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే జుమ్లాలతో మోసపోకుండా, ఎంఎస్‌పికి చట్టపరమైన హామీ కోసం మన రైతులు 'కిసాన్ న్యాయ్'కి ఓటు వేస్తారని భావిస్తున్నానన్నారు. దేశ నిర్మాణానికి కోట్లాది మంది చేతులు పనిచేస్తున్నాయని, మహమ్మారి సమయంలో వారి వేతనాలను తగ్గించి, హైవేలపై కిలోమీటర్ల కొద్దీ నడవాల్సిన శకానికి కొనసాగింపుగా కాకుండా 'శ్రామిక్ న్యాయ్' ఓటు వేస్తాయని తాను నమ్ముతున్నానని ఖర్గే పేర్కొన్నారు. 'దళిత, ఆదివాసీ, ఒబిసి, ఇడబ్ల్యుస్, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజలు విభజన రాజకీయాల ద్వారా వారిపై నిరంతరం పెరుగుతున్న హింస, వివక్షకు గురైన యుగంలో హిస్సేదారి న్యాయ్‌ను ఎన్నుకుంటారని తాను ఖచ్చితంగా అనుకుంటున్నానన్నారు.

మీ ఓటు సురక్షితం : సిఇసి

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల (ఇవిఎం)పై తలెత్తుతున్న భయాందోళనలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఓటు సురక్షితంగా, భద్రంగా ఉందని ప్రజలకు హామీ ఇచ్చారు. సాంకేతిక, పాలన, ప్రాసెస్‌ఓరియెంటెడ్ వంటి భారీ రక్షణ వలయాలు ఉన్నందున ఇవిఎంలు 100 శాతం సురక్షితంగా ఉన్నాయని కుమార్ ఉద్ఘాటించారు. ఇవిఎంల భద్రతపై నెలకొన్న సమస్య పరిష్కారమైందన్నారు. ఈ సమస్యను కోర్టులో కూడా లేవనెత్తారని, కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. మేషిన్లను ఏమీ కాదని, ప్రతి దశలోను రాజకీయ పార్టీలు, పోటీ చేసే ఇవిఎంలపై పనితీరుపై ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారని, మాక్ పోల్స్ కూడా నిర్వహించామని, ఇవిఎంలపై తలెత్తిన సందేహాలపై ప్రశ్నలకు రాజీవ్ కుమార్ సమాధానమిచ్చారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, ప్రతీ ఓటూ సురక్షితంగా ఉంటుందని, రికార్డు కూడా అవుతుందని ఇసిసి చెప్పారు. శుక్రవారం నాడు 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ జరిగింది. అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నప్పటికీ, ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చినట్లు నివేదికలు అందాయన్నారు. మహిళలు, యువకులు, వృద్ధులు.. అందరూ పోలింగ్ స్టేషన్‌ల వైపు పరుగులు హర్షణీయమన్నారు. తక్కువ ఓటింగ్ ఉన్న పార్లమెంటరీ నియోజకవర్గాలను మ్యాపింగ్ చేయడం ద్వారా యువత, మహిళా ఓటర్లను చేరుకోవడంతో మెరుగైన ఓటింగ్ శాతం ఉండేలా ఎన్నికల సంఘం సాంకేతికతను విస్తృతంగా ఉపయోగించిందని ఆయన అన్నారు. అన్ని వర్గాల వారు ఓటింగ్‌లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజీవ్ కుమార్ ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి ఎన్నికల ప్రక్రియ పురోగతిని సహచర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, ఎస్ ఎస్ సంధుతో కలిసి పర్యవేక్షించారు.

ఓటేసిన 102 ఏళ్ళ వృద్ధురాలు... అత్యంత పొట్టి మహిళ

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల్లో మొదటి విడత పోలింగ్ ప్రశాంతంగా సాగింది. తొలి దశ కింద 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 లోక్‌సభ స్థానాల్లో పోలింగ్ జరిగింది. 62.37 శాతం ఓటింగ్ జరిగినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. కాగా, తమిళనాడులోని దిండిగల్ జిల్లాలో 102 ఏళ్ల వృద్ధురాలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళగా గుర్తింపు తెచ్చుకున్న జ్యోతి ఆమ్గే మహారాష్ట్ర నాగపుర్‌లో ఓటు వేశారు. కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన జ్యోతి, అందరితోపాటు క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. అనంతరం ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, దేశ పౌరులుగా ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యతని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల్లో నవదంపతుల సందడి! మొదటి దశ పోలింగ్‌లో పలు ప్రాంతాల్లో నవ దంపతులు తమ ఓటు హక్కును వినియెగించుకున్నారు. జమ్ముకశ్మీర్ ఉధంపుర్‌లో నవ వధూవరులు ఓ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. పెళ్లి వస్త్రాల్లోనే ఓటు వేసేందుకు వారు పోలింగ్ కేంద్రానికి వచ్చారు. గురువారం తమకు వివాహం జరిగిందన్న పెళ్లికూతురు, తమ ఓట్లను వృథా చేయకూడదన్న ఉద్దేశంతో భర్తతో కలిసి ఓటు వేసినట్లు చెప్పారు. రాజస్థాన్ జయపురలో గురువారం రాత్రి వివాహం జరిగిన నవ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివాహ క్రతువులో భాగమైన వీడ్కోలు కార్యక్రమం ముందుమోహన్‌పురాలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసినట్లు పెళ్లికూతురు తెలిపింది.

ఓటేసిన ప్రముఖులు: మరోవైపు, తొలివిడత పోలింగ్‌లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తన సతీమణితో కలిసి వెళ్లి చెన్నైలో ఓటు వేశారు. సిఎం, డిఎంకె అధినేత స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. మాజీ సిఎం, అన్నాడిఎంకె నేత పళనిస్వామి సేలంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం శివగంగలో ఓటు వేశారు. తెలంగాణ మాజీ గవర్నర్, బిజెపి దక్షిణ చెన్నై అభ్యర్థి తమిళిసై సౌందరరాజన్... చెన్నైలోని సాలిగ్రామం కేంద్రంలో ఓటు వేశారు. వీరితోపాటు పలువురు ప్రముఖులు కూడా ఓటేశారు.

సినీ ప్రముఖులు కూడా!: ప్రముఖ సినీ నటుడు, సూపర్ స్టార్ రజినీకాంత్ చెన్నైలో ఓటు వేశారు. మరో ప్రముఖ నటుడు కమల్ హాసన్ చెన్నై కోయంబేడులోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. దళపతి విజయ్ నీలంకరైలో ఓటేశారు. అజిత్ తిరువాన్మియూర్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. విజయ్ సేతుపతి చెన్నైలో ఓటు హక్కు వినియోగించుకోగా ధనుష్ అల్వార్ పేటలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ప్రముఖ నటులు సూర్య, ఆయన సోదరుడు కార్తి, నటి త్రిషా కృష్ణన్, హాస్యనటుడు యోగి బాబు చెన్నైలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ఓటిటిలపై ఆంక్షలు పెట్టాలంటే ప్రభుత్వాన్ని అడగండి : సుప్రీం సూచన

న్యూఢిల్లీ : ఓటిటి ప్లాట్‌ఫారాలపై చాలా అసంబద్ధమైన రీతిలో చూపిస్తున్న నగ్న దృశ్యాలపై ఆంక్షలు విధించాలని కోరుకుంటే ఆ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాని, ప్రభుత్వాన్ని అడగాలనీ సదరు పిటిషనర్లకు సుప్రీంకోర్టు సలహా ఇచ్చింది. ఓటిటి ప్లాట్ ఫారాలపై ఆంక్షలు విధించాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారణ సందర్భంగా శుక్రవారంనాడు ఈ మేరకు సలహా ఇచ్చింది. ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్ని వయసులవారికీ ఇబ్బంది కలిగే విధంగా ఓటిటి వేదికలపై నగ్న దృశ్యాతో చూపిస్తున్న షోలు ఇబ్బందిగా ఉన్నాయనీ, ఏ మాత్రం సమంజసంగా లేని దృశ్యాలు చూపిస్తున్నారనీ పిటిషనర్ తరపు న్యాయవాది ధర్మాసనం ఎదుట ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందిస్తూ ఈ విషయంపై సెన్సార్ బోర్డును సంప్రదించాలని ధర్మాసనం సూచించింది. ''వీక్షకులకు ఇబ్బంది లేకుండా దృశ్యాలు చూపించేవారిని అదుపు చేయడానికి మీకు కొన్ని మార్గదర్శకాలు కావాలా?'' అని పిటిషనర్‌ను ధర్మాసనం ప్రశ్నించి ''మీరు ప్రభుత్వానికి ఒక విజ్ఞపిత చేయండి, లిఖితపూర్వకంగా ప్రాతినిధ్యం ఇవ్వండి'' అని ధర్మాసనం సలహా ఇచ్చింది. దాంతో పిటిషనర్ తరపు న్యాయవాది తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా ధర్మాసనాన్ని కోరారు. అందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. పిటిషన్‌ను ఉపసంహరించుకునే స్వేచ్ఛ మీకు ఉందని పేర్కొంది. మీరు గనుక ఆ విధంగా ఒక ప్రాతినిధ్యంగా వెళ్ళి ప్రభుత్వానికి చెబితే తగిన చట్టాలతో ప్రభుత్వం ఒక నిర్ణయం చేసే అవకాశం ఉంటుందని ధర్మాసనం పేర్కొంది.

స్టే కావాలంటే థర్డ్‌పార్టీని చేర్చండి

అల్లోపతి కేసులో రామ్‌దేశ్‌కు కోర్టు సూచన



న్యూఢిల్లీ : అల్లోపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నేరపూరిత దర్యాప్తు నుండి స్టే కావాలంటే తదుపరి సమస్యల ఒత్తిడి తొలగించుకోవాలంటే ఈ కేసుతో సంబంధంగల పూర్తి బాధ్యత వహించగల జబాబుదారీ థర్డ్‌పార్టీని చేర్చాలని సుప్రీంకోర్టు రామ్‌దేవ్ బాబాకు సూచించింది. కొవిడ్ కాలంలో అల్లోపతి వైద్యంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రామ్‌దేవ్ బాబాపై పాట్నా, రాయ్‌పూర్ ఐఎంఎ ఛాప్టర్లు 2021లో కోర్టుకు ఫిర్యాదు చేశాయి. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ పిబి వరాలేలతోకూడిన ధర్మాసనం రామ్‌దేవ్ స్టే ఫిటిషన్‌పై విచారణ జరుపుతున్నది. థర్ పార్టీని చేర్చడానికి రామ్‌దేవ్ బాబాకు కోర్టు పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఈ కేసు విచారణను తదుపరి మే 20వ తేదీకి వాయిద వేసింది. బీహార్ ప్రభుత్వం తరపున ఈ కేసుకు హాజరైన న్యాయవాది ఈ విషయంలో సమాధానం దాఖలుచేసేందుకు తమకు గడువు కావాలని కోరారు. ఇదిలా ఉండగా, ఈ కేసులో ఢిల్లీ మెడికల్ అసోసియేషన్ కూడా ఒక కక్షిదారుగా చేరేందుకు కోర్టును అనుమతి కోరింది. రామ్‌దేవ్ బాబా కొవిడ్ కాలంలో ఏ మాత్రం సంబంధిత వ్యవస్థ నిరర్థారణ అనుమతులు లేకుండా రూ.1,000 కోట్లు విలువైన కరోనిల్ కిట్లను విక్రయించారని డిఎంఎ ఆరోపించింది.

ఒకే ఒక్క ఓటరు కోసం అడవిలో 18 కి.మీ. ప్రయాణం

ఇడుక్కి : క్రూరమృగాలు సంచరించే దట్టమైన అడవి.. ముగ్గురు మహిళలు సహా అధికారులు కాలినడకన ప్రయాణం.. సెలయేరు వద్ద సేద తీరుతూ.. ఎత్తయిన కొండలు ఎక్కుతూ.. అడ్డంకులన్నీ దాటుతూ సాహసం.. ఎన్నికల అధికారులు ఇవన్నీ చేసింది కేవలం ఒక్క ఓటు కోసం మాత్రమే. కేరళ ఇడుక్కి జిల్లాలోని ఎడమలక్కుడి అనే మారుమూల గ్రామంలో నివసించే శివలింగం అనే 92 ఏళ్ల వృద్ధుడు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ అధికారులు ఈ సాహసం చేశారు. వయసు మీదపడి మంచానికి పరిమితమైన శివలింగానికి ఓటు వేయాలనే సంకల్పం బలంగానే ఉంది. దీంతో ఆయన 'ఇంటి నుంచి ఓటు' కోసం దరఖాస్తు చేసుకున్నారు. శివలింగం అభ్యర్థనకు ఎన్నికల యంత్రాంగం ఆమోదం తెలిపింది. మారుమూల గ్రామంలో ఉన్న ఆ ఓటరు కోసం ముగ్గురు మహిళలు సహా తొమ్మిది మంది అధికారులతో కూడిన పోలింగ్ సిబ్బందిని ఎన్నికల యంత్రాంగం నియమించింది. ఎన్నికల సామగ్రితో బుధవారం ఉదయం ఆరు గంటలకు బయలుదేరిన సిబ్బంది, 18 కిలోమీటర్లు దట్టమైన కొండ ప్రాంతంలో ప్రయాణించారు. మార్గమధ్యలో సెలయేళ్లు, రాళ్లు వంటి అడ్డంకులను దాటారు. చివరకు మధ్యాహ్నానికి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని శివలింగం ఇంటికి వెళ్లి మంచం పక్కనే పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. దీంతో తన మనవడి సాయంతో ఓటు వేసిన శివలింగం, భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం పోలింగ్ సిబ్బందికి కన్నీటితో వీడ్కోలు పలికారు. గ్రామానికి చేరుకునేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ వృద్ధుడు ఓటు హక్కు వినియోగించుకోవడం వల్ల ఆనందంగా ఉందని పోలింగ్ సిబ్బందితెలిపారు. సవాలుతో కూడిన మిషన్‌ను పూర్తి చేసినందుకు ఎడమలక్కుడి గ్రామానికి వెళ్లిన పోలింగ్ సిబ్బందిని సత్కరించనున్నట్లు జిల్లా సబ్ కలెక్టర్ వివిఎం జయకృష్ణన్ వెల్లడించారు. పలువురు అధికారులు కూడా ముగ్గురు మహిళలు సహా తొమ్మిది మంది అధికారులపై ప్రశంసలు కురిపించారు.

400 సీట్లు వస్తే.. పోటీ ఎందుకు

ఎన్‌డిఎను ప్రశ్నించిన రైతు నేత టికాయత్

ముజఫర్‌నగర్ : ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి 400 స్థానాల్లో విజయం సాధిస్తుందని బిజెపి పదే పదే చెబుతుండడంపై రైతు నేత నరేష్ టికాయత్ సందేహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో ప్రజల్లో ఎలాంటి ఉత్సాహం లేదన్నారు. 400 సీట్ల వస్తాయంటున్నారంటే... ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇలా జరుగుతుందని జోస్యం చెప్పిన జ్యోతిష్యుడు ఎవరైనా ఉన్నారా? అని పిటిఐ వీడియోలో టికాయత్ నిలదీశారు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌తో సహా ఎనిమిది లోక్‌సభ నియోజకవర్గాలకు శుక్రవారం తొలి దశలో పోలింగ్ జరిగింది. ''ప్రజలు తమ భావాలను ఓట్ల ద్వారా తెలియజేస్తారు.. అయినా ఓటింగ్ నెమ్మదిగా సాగిందన్నారు. ప్రజల్లో ఎలాంటి ఉత్కంఠ లేదు, పైగా నిరుత్సాహానికి గురవుతున్నారని చెప్పారు. అనేక దశల్లో కాకుండా ఒకే దశలో ఎన్నికలు నిర్వహించి మూడు రోజుల్లో ఫలితాలను ప్రకటించాలని, ఐదారు రోజుల్లో ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఉండాలన్నారు. దేశంలో ఎమర్జెన్సీ లాంటి పరిస్థితి ఉందని ప్రజలు గుసగుసలాడుకుంటున్నట్లు టికాట్ చెప్పారు.